ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

16-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 316, పేజీలు : 10+4 వెల : 6.50



ప్రధాని మోడీకి 14 దేశాల అత్యున్నత పురస్కారాలు

5లో

ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్ డౌన్: బైడెన్




## భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టు టాప్ కమాండర్ హిడ్మా హతం

**భోపాల్, డిసెంబరు 15:** కరుడుగట్టిన మావోయిస్టు నాయకుడు టాప్ కమాండర్ మడ్కమ్ హిడ్మా అలియాస్ చైతును మధ్యప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుపెట్టారు. బాలాఘాట్ జిల్లాలో హిడ్మా ఉన్నట్లు సమాచారం అందడంతో అటుగా వెళ్లారు. 30 ఏళ్ల హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌జిల్లా మీర్టూర్ ప్రాంతానికి చెందినవాడు. ఆతనిపై 14 లక్షల రివార్డుకూడా ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ పోలీసుల హిట్‌లిస్ట్‌లో ఉన్నాడు. రాష్ట్ర పోలీస్ హాక్‌ఫోర్స్ హిడ్మాను గాంధీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాంకోదాదర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు ప్రకటించారు. సెక్యూరిటీ దళాలపై అటవీప్రాంతాల్లో అనేకసార్లు ఈ మావోయిస్టు నాయకుడు దాడులకు పాల్పడ్డాడు. మరికొన్నిసార్లు పేల్చివేతలకు పథకరచన చేసినట్లు పోలీస్‌రికార్డుల్లో ఉన్నాయి. మూడు రాష్ట్రాల్లో సంయుక్తంగా 14 లక్షల ≫2

# పెన్షన్ ఇక 3వేలు

### ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు
### కేబినెట్ భేటీలో 45 అంశాలకు ఆమోదం
### 11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ
### ఖాళీ వైద్యపోస్టుల భర్తీకి ఆమోదం
### 7 మెడికల్ కాలేజీల్లో కేన్సర్ విభాగాలు
### ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సంతాపం తెలిపిన సీఎం, మంత్రులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు బాగుండాలనే లక్ష్యంతోనే పాదయాత్ర,ఎన్నికల ప్రణాళికలో పలు వాగ్దానాలను చేసామని సీఎం జగన్ వెల్లడించారు. చేసిన ప్రతి వాగ్దానాన్ని నాలుగున్నర ఏళ్ళ తమ పాలనలో అమలు చేసామన్నారు.వైఎస్సార్ ఫించను కానుక పరిధిలో అన్ని వృద్దాప్య,తదితర పెన్షన్లును గరిష్టంగా పెంచామన్నారు.ఇప్పుడు రూ.2750 ఉన్న పెన్షన్ ఇకపై నెలకు రూ. 3000లభిస్తోందన్నారు. ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కార్యనిర్వాహక సమావేశ ప్రాంగణంలో జరిగింది. సీఎం జగన్ ప్రతిపాదన మేరకు రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3వేలకు పెంపు ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మొత్తం 45అంశాల అజెండా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పంట నష్టం గురించి చర్చించింది. భారీ వర్షాలతో దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు,వారికి అవసరమైన అన్ని సహాయకచర్యలపై మంత్రివర్గం చర్చించింది.ఈ సందర్భంలో సీఎం మాట్లాడుతూ మన రాష్ట్ర కీలక ఆదాయ వనరు వ్యవసాయం అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారన్నారు.వారిని ప్రభుత్వం సకాలంలో పంటనష్ట పరిహారాన్ని అందిస్తుందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ ఈ నెల18 వరకు జరుగుతుందన్నారు.ఈ నెల19నుంచి 22 వరకు సామాజిక తనిఖీ కోసం రైతుభరోసా కేంద్రాల్లో జాబితాలు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు రైతులు జాబితాలను పరిశీలించి సవరణలను,అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ నెల 26వ తేదీన అవి పరిశీలించి జిల్లా కలెక్టర్లు తుది జాబితా ప్రకటిస్తారని సీఎం తెలిపారు. మిచౌంగ్ తుఫాను బాధితులకు నష్టపరిహారం చెల్లింపు అంశంపై చేసిన ప్రతిపాదనలన్నింటిని మంత్రి మండలి ఆమోదించింది.ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవల పరిమితిని రూ.25లక్షల వరకు పెంచుతూ సీఎం స్వయంగా ప్రతి పాదించిన తీర్మానాన్ని మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో వైద్యంఅందక ఒక పేదవాడు మరణించాడనే వ్యాఖ్యను ఎవ్వరు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమ పరిధిలో నూతన ఆరోగ్యశ్రీ ≫2

# ముందే ఎన్నికలు!



### నిర్దేశిత షెడ్యూల్ కంటే కొంత ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న సీఎం జగన్
### మళ్లీ అధిక సీట్లతో గెలుస్తాం
### మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబర్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిర్దేశిత షెడ్యూల్ కన్నా కొద్ది రోజులు ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభిప్రాయపడ్డారు.దేశ వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలతో పాటుగా,మన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయన్నారు.ఈ ఎన్నికలు దశలు వారీగా జరిగే క్రమంలో మన ఎన్నికలు ఒక 20రోజులు ముందుగా జరిగే అవకాశం ఉండవచ్చునన్నారు. తెలంగాణ వచ్చినట్లు ఏపీలో ముందుగా నోటిఫికేషన్‌కు అవకాశాలున్నాయన్నారు. శుక్రవారం సచివాలయంలో మంత్రిమండలి భేటీ అనంతరం ఆయన అందుబాటులో ఉన్న మంత్రులు, శాసన సభ్యులతో మాట్లాడారు.మనం ఎన్నికలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. అయినప్పటికి క్షేత్ర స్థాయిలో మరింత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.గతంలో కంటే ముందుగా ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావొచ్చు అన్నారు. మార్చిలో,ఏప్రిల్ నెలల్లో కరెంట్ కోతలు ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఫిబ్రవరిలో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. మనం గతంలో కన్నా ఎక్కువ సీట్లు ఈ పర్యాయం ఎన్నికల్లో గెలుస్తామన్నారు.ఆయా నియోజక వర్గాల పరిస్దితులను అంచనా వేసి, అభ్యర్ధులను మారుస్తున్నామన్నారు. ఇది లక్ష్యసాధనలో భాగంగా జరుగుతుందన్నారు.అభ్యర్ధిని మార్చామంటే ఉన్నవారు అసమర్ధులు కాదన్నారు.వారి సేవలను మనం అన్ని విధాలుగా ఉపయో గించుకుంటామన్నారు.వారికి మంచి స్దాయిలో పదవులుంటాయన్నారు.ఈ అంశంలో ఎవ్వరు మరో ఆలోచన చేయవద్దన్నారు.ఏపీలో మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,దీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్పీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు.ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.56 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహారించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో ≫2

## యలమంచిలిలో 'యువగళం'

**యలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన 22వ రోజు పాదయాత్రకు దారి పొడవున మహిళలు, యువ కులు హర్షధ్వానాలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యలమంచిలి నియోజక వర్గం మూడవరోజు పాదయాత్ర రాంబిల్లి మండలం పంచదారులలో రాత్రి బస అనం తరం శుక్రవారం ఉదయం 9.45ని.కు పాద యాత్రలో స్దానిక గ్రామాల ప్రజలు పరిష్కరిం చాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పత్రాలను లోకేష్‌కు టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. నారా లోకేష్‌తో పాటు యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు జనసేన యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్‌లు లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.

## జగన్ పాలనలో 1.47 కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ ప్రభుత్వ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు నేరుగా సంక్షేమం అందుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 31లక్షల మందికి ఇంటిస్థలాలు ఇచ్చామన్నారు. నాడు,నేడు కింద స్కూళ్ళ రూపు రేఖలు మార్చామన్నారు, సంక్షేమ పథకాలను ప్రజలు తమ హక్కుగా వినియోగించుకుంటున్నారన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలు తమ హక్కుగా పొందుతున్నారన్నారు.2014-19 మధ్య సీఎం జగన్ ఉన్న చంద్రబాబు ఉద్దానానికి ఏం చేసాడు. ఉద్దానం కోసం పవన్ కల్యాణ్ ఏం చేసాడు. చంద్రబాబు ఎవరికి కథలు చెబుతాడన్నారు, తుఫాన్లు సంభవించినప్పుడు ఫలానా తక్షణ సాయం చేసానని చంద్రబాబు లెక్కలు చెప్పగలరా? అని ప్రశ్నించారు.తుఫాన్ విషయంలో రూ.22లక్షల 10వేల కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రానికి ≫2

# టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

### మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిని పార్టీలోకి స్వాగతించిన చంద్రబాబు, ఇవి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకొనే ఎన్నికలు: టిడిపి అధినేత

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇపుడు డిసెంబర్..జనవరిలో సైకిల్ స్పీడు పెరుగుతుందని, ఫిబ్రవరి నాటికి సైకిల్‌స్పీడ్‌కు ఫ్యాన్ ముక్కలు ముక్కలవుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. కుల, మత,ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా తమ భవిష్యత్, తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరెడ్డి, తాడికొండ వైకాపా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో సహా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, మంత్రాలయం, కోవూరు, ఉదయగిరి, తాడికొండ నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో వైకాపా, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈసందర్భంగా చంద్రబాబు అందరికీ పేరుపేరునా స్వాగతం పలుకుతూ మనస్ఫూర్తిగా తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. వైకాపాలో ఇప్పటికే ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. వైకాపా నావకు చిల్లుపడిందని, ఒకసారి చిల్లుపడితే ఎవరూ బయటపడే పరిస్థితి ఉండదన్నారు. దూకేసిన వారుప్రాణాలు కాపాడుకుంటారని చెప్పారు. దానిలోనే ఉన్నవారు మునిగిపోతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.





శుక్రవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాస్వామ్యంలో నాయకులు, ఎవరైనా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల సొమ్ముకు ట్రస్టీలుగా ఉండాలన్నారు. హుందాతనంతో కూడిన రాజకీయాలు చేయాలన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల 9 నెలలు అయ్యిందని, 3 నెలల తర్వాత జగన్ ఎక్కడికి పోతారో కూడ తెలియదన్నారు. ఇన్నేళ్లలో జగన్ ఎపుడైనా ప్రజల్ని కలిశారా? అని అన్నారు. వారి దగ్గరగా చేరి వారి కష్టసుఖాలు తెలసుకున్నారా ? అని ప్రశ్నించారు. ఆయన అపరిచితుడు అని, సొంతపార్టీ ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడని అన్నారు. అమ్మకు, చెల్లికి కూడ అపాయింట్‌మెంట్ ఇవ్వడన్నారు. బాబాయ్‌ను ఏంచేశాడో అందరికీ తెలుసన్నారు. ఆత్మగౌరవం ఉన్నవారు ఎవరూ జగన్ వద్దకు వెళ్లరన్నారు. ఈ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంపైకి ఒక అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారని, వైకాపా ఎమ్మెల్యేలు కూడా సిఎం బాటలోనే నియంతలుగా మారారన్నారు. సొంతపార్టీ ఎంపి రఘురామరాజుని పోలీసు కస్టడీలో వేధించారని, ఎవరైనా ఇలా చేస్తారా అని అన్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలను ఇష్టమొచ్చినట్టు మార్చేస్తున్నారని, ఎమ్మెల్యేని ప్రజలు ఎన్నుకుంటారని, అలాంటి వారి గౌరవాన్ని కపాడటం అంటే ప్రజల గౌరవాన్నికాపాడటమే అన్నారు. గెలిచినప్పటి నుంచి తన పార్టీ ≫2

# సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

### వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితిపై సమీక్ష

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితులపై కేంద్ర పరిశీలనా బృందంతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్, రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు.రాష్ట్రంలో తుఫాను, కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు అధికారుల బృందాలు సీఎం జగన్‌తో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు.క్షేత్ర స్థాయిలో తాము గుర్తించిన అంశాలను చర్చించిన కేంద్ర బృందం. తుఫాను బాధిత ప్రాంతాల్లో విస్తారంగా పర్యటిందామంటూ తాము చూసిన పరిస్థితులను కేంద్ర బృందం వివరించింది.ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం కావడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగారని కేంద్రబృందం సీఎం జగన్‌తో వ్యాఖ్యానించారు.సచివాలయాల ద్వారా గ్రామ స్థాయిలో బలమైన వ్యవస్థ ఉందన్న కేంద్ర బృందం. విపత్తు వచ్చిన సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో అనుసరిస్తున్న మార్గాలు చూపుతాయన్నారు.కేంద్రం బృందం ఇ-క్రాపింగ్ లాంటి విధానం దేశంలో ఎక్కడా లేదని తెలిపిన కేంద్ర బృందం. ఇవి ఇతర రాష్ట్రాలూ అనుసరించదగ్గవని, ఆయా ప్రభుత్వాలకు తెలియజేస్తామని కేంద్రబృందం తెలిపింది.తుఫాను కారణంగా జరిగిన పంటనష్టం, మౌలిక సదుపాయాలకు ఏర్పడ్డ నష్టాలపై సమగ్ర నివేధిక కేంద్రానికి సమర్పిస్తామని వెల్లడి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించిన కేంద్రకమిటీ. తాము పరిశీలించిన అంశాలను వివరించిన కేంద్ర బృందం అధికారులు, అనంతరపురం జిల్లా నుంచి పర్యటన ప్రారంభమై మొత్తంగా ఏడు జిల్లాలో తిరిగామని వెల్లడిచేసారు. మూడు బృందాలుగా జిల్లాల్లో పర్యటించి వర్షాభావ పరిస్థితులపై పరిశీలన చేశామన్న కేంద్రబృందం. అనంతపురం, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటిందామని సభ్యులు తెలిపారు. వర్షాభావం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిందామనీ, స్థానిక రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నామన్న కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం వ్యవసాయం, ఉద్యావవన పంటలు, పశువులు,తాగునీరు తదితర అంశాలపై చర్చ, జలవనరులు పరిస్థితి, రిజర్వాయర్లలో నీటిమట్టాల పరిస్థితిని ≫2

# ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

### వైఎస్సార్సీ 'సీట్ల మార్పు' వ్యూహం ఫలించేనా?, దిద్దుబాటులో నిమగ్నమైన అధికారపార్టీ



మంత్రులు ఆదిమూలపు సురేష్



విడదల రజని



మేరుగ నాగార్జున

**ఎం.అల్లూరి రెడ్డి/ ఒంగోలు**

రానున్న సార్వత్రిక ఎన్నికలు అధికార పార్టీకి అగ్నిపరీక్షగా మారనున్నాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు అధికార వైకాపా శ్రీకారం చుట్టింది.ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలతో పాటు జనరల్ నియోజకవర్గాల్లో కూడా పెద్దఎత్తున మార్పులతో దిద్దుబాటులో అధికార పార్టీ నిమగ్నమైంది. తొలి విడతలో ప్రకటించిన 11 నియోజకవర్గాలకు సంబంధించి నియోజకవర్గాల మార్పుల్లో ఆ ముగ్గురు అమాత్యులకు రానున్న ఎన్నికలు సవాళ్లుగా మారనున్నాయి. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం, ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తి తోడవడంతో అధికారపార్టీ అభ్యర్థుల విజయాలు కష్టసాధ్యంగా మారనున్నాయి. తొలివిడత దిద్దుబాటులోని ఆ ముగ్గురు అమాత్యులకు గడ్డు పరిస్థితులు ఎదురు కానున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట, వేమూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, యర్రగొండపాలెం, అద్దంకి నియోజకవర్గాలకు కొత్త అభ్యర్థులను ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర మంత్రులుగా ప్రాతినిద్యం వహిస్తున్న విడదల రజని చిలకలూరిపేట నుండి గుంటూరు పట్టణానికి, వేమూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడుకు, యర్రగొండ పాలెం నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపికి, అద్దంకి జనరల్ నియోజకవర్గానికి హనిమిరెడ్డిని వైకాపా అధిష్టానం నియమించడం జరిగింది. మంత్రుల నియోజకవర్గాల్లో ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురుకానున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ విడదల రజని చిలకలూరిపేట నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంలో విఫలం కావడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గానికి చుట్టపు చూపుగా రావడం మినహా ప్రజా సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంచేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాల నేప ≫2

# ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



ఎమ్మెల్సీ షేక్ సాబ్జి(ఫైల్)

### స్కూలు టీచర్‌గా ప్రారంభించి ఉద్యమనేతగా ప్రస్థానం
### నివాళులర్పించిన నేతలు, అధికారులు
### గాయపడిన గన్‌మన్‌కు చికిత్స



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఎమ్మెల్సీ కారు

**ఉండి,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఉభమ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్.ఎల్.సి షేక్ సాబ్జి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన అక్కడకక్కడే చనిపోగా గన్‌మెన్ తీవ్ర గాయాలకు గురికావడంతో ఆయనను భీమవరం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరారు.ఆయన పిఎను, గన్‌మెన్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి ≫2




శుక్రవారం జైపూర్‌లో రాజస్థాన్ కొత్త సిఎం భజన్‌లాల్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ

# ముందే ఎన్నికలు!

లిఖించేలా పాలన అందించామన్నారు. పేద రికంలో ఉన్నవారు ఉన్నత స్థానానికి వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు.పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం మనదన్నారు. కేబినెట్‌లోను సామాజిక న్యాయం పాటించామన్నారు. అవినీతికి తావులేకుండా పాలన అందించామన్నారు. ఫిబ్ర వరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు. బహుశా మార్చి,ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు అతని దత్తపుత్రుడు ఎన్నో కట్టుకథలు అల్లుతారు. వాటిని వాళ్ళ అనుకూల మీడియాలు నిజం అని నమ్మించాలని చూస్తారు.అయితే ప్రజల్లో మనం ఏమిటనే అంశంపై స్పష్టత ఉంది. మనం అందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. అందువలన ప్రజలు మనం మాట ఇస్తే చేస్తామనే నమ్మకంతో ఉంటారన్నారు.వారి పట్ల మనం విశ్వసనీయతతో ఉన్నంత కాలం మనతోనే వారుం టున్నారు.చంద్రబాబు మన వాళ్ళని ఆకట్టుకొ వడానికి ఈ నాలుగున్నర ఏళ్లుగా ఎన్నో ఆటలు ఆడుతున్నారు.ప్రజలు ఛీత్కరించిన వారు ఒకరో, ఇద్దరిని ఆకట్టుకున్నారు.ఆ దిశలో ఎన్నికలు గుసాపోం దెబుతారు. బాబు, అతని దత్తపుత్రుడు ఎన్ని కుట్రలు చేసినా, విష ప్రచారం చేసినా మన ఘన విజయాన్ని ఆపలేరన్నారు.

## పెన్షన్ ఇక 3వేలు

కార్మలను ఈ నెల18వ తేదీ నుంచి లబ్ధిదారులకు అందిస్తా న్నారు.జనవరి1 నుంచి జగనన్న సురక్ష-2 కార్యక్రమం మొదలవుతుందన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల గురించి కీలకంగా ఆలోచన చేయాలన్నారు.ఆయన ప్రతిపాదనను అనుసరించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలో పెన్షనర్లకు, కోర్టు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డీఏ,డీఆర్ చెల్లింపులపై మంత్రివర్గంలో చర్చించి,ఆయనకు అనుకూలరీతిలో తీర్మానం చేసారు. 50 ఎకరాలలోపు ఉన్న 110 భూకే టాయింపులను ఏపీఐఐసీకి కేటాయింపుపై చర్చ జరిగింది.ఏపీ స్టేట్ సీసీ టీవీ సర్వైలెన్స్ ప్రాజెక్టుకి రూ.552కోట్లు బ్యాంకు నుంచి రుణంగా తీసుకునే అంశంపై మంత్రివర్గంలో చర్చించారు.వివిధ జిల్లాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ల ఏర్పాటుకు ఈ రుణమొత్తాన్ని వినియోగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలో అదనపు జిల్లా సెషన్స్‌కోర్టు ఏర్పాటు ప్రతిపాదనకు మంత్రివర్గంలో ఆమోదం లభించింది. సాధారణ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా 982 పోస్టుల అదనంగా క్రియేట్ చేయడంపై మంత్రివర్గంలో చర్చించారు.సీఆర్డీ ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి విజయవాడలోని రాయనపాడులో 20 సెంట్లు కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైఎస్సార్ జగనన్నశాశ్వత భూహక్కు, భూరక్షపథకం కోసం కేబినెట్ ఉపసంఘం,స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ అనుమతి నిచ్చింది. యాంటి నక్సల్ ఆపరేషన్‌లో పనిచేసే వారికి 15శాతం అలవెన్స్ పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.విశాఖలోని నాలుగు కారిడార్లలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఉద్దేశించిన డీపీఆర్‌ను మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మధురవాడలో ఓ ప్రైవేటు విద్యాసంస్థకు 11 ఎకరాలు కేటాయింపుకు,11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలజీ,న్యూరాలజీ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం, కాకినాడ,విజయవాడ,ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురంలో వైద్యకళాశాలల్లో అంకాలజీ(క్యాన్సర్) విభాగం ఏర్పాటుకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు మంజూరులో సంస్కరణలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ చేయూత పథకాల అమలుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే బైజూస్ ట్యాబ్‌లు అందజేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామస్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే దశలో జరిగే ఈ కార్యక్రమంలో దేశంలోనే అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ అని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.దీనిపై మంత్రి మండలి కీలకంగా చర్చించింది.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే దిశలో ఆమోదం తెలిపింది.ఈ మా సొంతం నుంచి జనవరి నెలలోను నిర్వహించే పలు సంక్షేమ కార్యక్రమాలకు మంత్రిమండలి తీర్మానం చేసింది. పీఏసీ ఎంఎల్‌సీ షేక్‌సాబీ మృతికి మంత్రిమండలి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. పీఎడీఎ ఎంఎల్‌సీ షేక్‌సాబ్జీ ది విలువలు,నిబద్ధతతో కూడిన వ్యక్తిత్వమని సీఎం వ్యాఖ్యానించారు.ఆయన మృతిపట్ల తీ వ్రవిచారాన్ని వ్యక్తం చేసారు.ఆయన ఒక దుర్ఘటనలో మరణించడం అత్యంత బాదాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టం చేసారు.




శుక్రవారం న్యూఢిల్లీలో 'మంథన్ శిబిర్'ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అర్జున్ ముందా

# ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

ధ్యంలో విడదల రజనిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో నాలుగు గ్రూపులు, ఆరు వర్గాలుగా విడిపోయి ఉన్న నాయకులు, కార్యకర్తలను చక్కదిద్దడం, అంత తేలికయ్యే పని కాదనేది పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, ఏసుపాదం, మున్సిపల్ మేయర్ కావేటి మనోహర్‌నాయుడు, టీడీపీ నుండి వైసీపీలోకి వచ్చిన ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరి ఇలా ఎవరికి వారు వర్గాలుగా విడిపోవడంతో ఆ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నియోజకవర్గ పరిస్థితులపై అధ్యయనం చేసిన విడదల రజిని మరో నియోజకవర్గానికి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా వేమూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సుధాకర్‌బాబు పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు మేరుగ నాగార్జునను తీసుకురావడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో గ్రూపులతో సతమతమవుతున్న పార్టీని చక్కదిద్దే పనికి ఏనాడు ఎమ్మెల్యే పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలోని పరిస్థితులను చక్కదిద్దేందుకు మూడు జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి విఫలయత్నం చేశారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ఎస్సీ నియోజకవర్గం అయిన యర్రగొండపాలెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గంలో అధికార పార్టీలో నెలకొన్న గ్రూపుల తగాదాలు సురేష్‌ను అయోమయ్యానికి గురి చేసే పరిస్థితి ఏర్పడింది. గ్రూపులను చక్కదిద్ది బాలినేని ప్రత్యేక చొరువ తీసుకుంటే తప్ప మంత్రి సురేష్ ఈ నియోజకవర్గంలో విజయం సాధించడం అంత తేలికయ్యే పని కాదని పలువురు భావిస్తున్నారు. స్థానభ్రంశ వ్యూహం 90 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఎంత మేరకు సత్ఫలితాలు ఇస్తుందో వేచిచూడాల్సిందే. కొండపి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు వరుసగా విజయం సాధించిన బాలవీరాంజనేయస్వామి పట్ల ఎదురవుతున్న వ్యతిరేకతను సొంతం చేసుకుని విజయం సాధించాలన్న ధీమాతో మంత్రి సురేష్ పావులు కదుపుతున్నారు. అద్దంకి నియోజకవర్గం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న గొట్టిపాటి రవికుమార్‌ను ఢీకొట్టడం ఏ నేతకు అంత సులువైన పని కాదు. ఆ నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్యను పక్కన పెట్టి హనిమిరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. మాజీ పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి సొంత నియోజకవర్గం అయిన అద్దంకి నుంచి వైకాపా జెండా ఎగురవేయాలన్న ఏకైక లక్ష్యంతో హనిమిరెడ్డిని రంగంలోకి దించనున్న వైకాపా అధిష్టానం ఏ మేరకు సత్ఫలితాలు సాధిస్తుందో చూడాల్సిందే. అయితే అసంతృప్తి వ్యక్తం చేసిన ఆ నియోజకవర్గ సమన్వయకర్త కృష్ణచైతన్యను బుజ్జగించడంతో పాటు నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చే చర్యలు చేపడితే సమర్థవంతంగా రవికుమార్‌ను ఢీకొట్టవచ్చన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వేమూరు నియోజకవర్గానికి వైకాపా అభ్యర్థిగా ఖరారు చేసిన వరికూటి అశోక్‌బాబు గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంది. వేమూరు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని నియోజకవర్గంలో అదికార పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉందని, రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచి విజయం సాధించడం కష్టసాధ్యమేనని అధికార పార్టీ నాయకులే బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడం జరిగింది. ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా గుంటూరు పశ్చిమ, కొండపి, సంతనూతలపాడు, వేమూరు నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ అభ్యర్థులు పెద్ద సవాల్‌ను ఎదుర్కోనున్నారు. నాలుగున్నారేళ్ల పాటు నియోజకవర్గ పరిస్థితులను పరిణామాలపై ప్రత్యేక దృష్టి సారించని వైకాపా అధిష్టానం మూడు నెలల కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయవం సాధించేందుకు చేపట్టిన స్థానభ్రంశ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

ఎమ్మెల్యేలతో తప్పుడు పనులు చేయించి, ఇపుడు వాళ్లను సీఎం మారుస్తున్నారన్నారు.. జగన్ నియోజకవర్గాలు మార్చిన వారిలో అయిదుగురు దళితులే ఉన్నారని తెలిపారు. టిని ఎమ్మెల్యేలను కూడ బలిచేస్తున్నారన్నారు.. పులివెందుల స్థానం బిసిలకు ఇచ్చి అక్కడ బిసి అభ్యర్థిని గెలిపించాలి, జగన్ ఆదర్శాలు పల్లెవేయాలన్నారు. ఏవో నాలుగు చిల్లర పదవులు దళితులు, బిసిలకు ఇచ్చి, ఉన్నత పదవులు తనవద్దగానికి ఇచ్చి, వారిని ఆక్కున చేర్చుకున్నారన్నారు. ఇదేనా జగన్ సామాజిక న్యాయం? ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన వర్గాలు, దళితుల్ని బలపరిచినపుడే నిజమైన సామాజిక న్యాయం అమలవుతుందన్నారు.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు జగన్‌ముందు మాట్లాడలేరని, మంత్రులు నోరెత్తలేరన్నారు. ఎపిలు గుమాస్తాల కంటే హీనంగా తయారయ్యారని అన్నారు. ఇవన్నీ చూశాక జగన్‌రెడ్డి 151 మందిని మార్చినా తన ప్రభుత్వం రాదన్నారు..గెలిచే ప్రసక్తే లేదన్నారు. రానున్న ఎన్నికలు నేను ముఖ్యమంత్రిని కావటానికి కాదని, టిడిపి-జనసేన పార్టీలు గెలవటానికి కాదని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునే ఎన్నికలు అని అన్నారు.. మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్ కాపాడుకునే ఎన్నికలు చెప్పారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు.

## సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

చూశామని వెల్లడి. అలాగే ఉపాధిహామీ పథకంపైనా పరిశీలన చేశామన్న కేంద్ర బృందం. ఆర్బీకేలు, ఉచిత పంటల బీమా, డీబీటీ పథకాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, కంటిజెన్సీ కింద విత్తనాలు పంపిణీ, అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా మిల్క్ కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు, గ్రామ సచివాలయాల వ్యవస్థనన్నీ కూడా తాము స్వయంగా చూశామని వివరించారు. ఈ కార్యక్రమాలు చాలా బాగున్నాయని వెల్లడించారు.కౌలు రైతులకు కూడా ఎక్కడా లేని విధంగా రైతు భరోసా అందించడం అభినందనీయంగా పేర్కొన్న కేంద్ర బృందం. వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని కేంద్ర బృందం సూచన చేసింది. ఇదే అంశంపై రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అధికారులు వివరించారు.ఉపాధిహామీ పథకం కింద విస్తారంగా కల్పిస్తున్న పనిదినాలపైనా కేంద్ర బృందానికి వివరాలు తెలిపిన రాష్ట్రాధికారులు. పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ పథకం పనుల బిల్లులను రాష్ట్రానికి వెంటనే వచ్చేలా చూడాలని రాష్ట్రప్రభుత్వ అధికారులు కోరారు.

## 2003లో అలిపిరి దాడిఘటనలో మరో ముగ్గురు నిర్దోషులు

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో తిరుమలకు ప్రధాన ముఖద్వారమైన అలిపిరివద్ద 2003వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై క్లైమోర్‌మైన్స్ పేల్చి దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురిని నిర్ధోషులుగా తిరుపతి కోర్టు ప్రకటించింది. శుక్రవారం తిరుపతి కోర్టులో ఈ కేసు విచారణ జరగడంతో న్యాయమూర్తి ఘటనలో నిందితులుగా శిక్షపడిన రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి,చంద్రలను నిర్ధోషులుగా న్యాయస్థానం ప్రకటించింది. అప్పట్లో 33మందిపై ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇంకా కొందరిపై ట్రయల్ కొనసాగుతోంది. ఇప్పటికే ఈ ఘటనలో నిర్ధోషులుగా కొల్లం గంగిరెడ్డి, మావోయిస్టునేత సాగర్‌తో సహా పలువురు విడుదలయ్యారు.

## ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపిలోకి

ట్టుకున్నానని ఉదయగిరి టికెట్టు తనకు ఇవ్వాల్సిందిగా జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థిస్తే నీకు టికెట్టు లేదు వేరే వాళ్లకి ఇచ్చాను అని మోహమాటం లేకండా చెప్పడం చాలా భాధకలిగించిదని ఉదయగిరి నియోజకవర్గంలో వైయస్సార్ సీపీకి నన్ను మించిన క్యాండెట్ లేదని అది ప్రతి ఒక్కరికీ తెలుసని కానీ నాపట్ల జగన్మోహన్‌రెడ్డి మోసం చేసి నన్ను నమ్మించి నట్టేట ముంచాడని తెలిపారు.ఎన్‌టిఆర్ అంటే తనకు యనలేని అభిమానం,గౌరవమని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను చంద్రబాబునాయుడు తూచా తప్ప కుండా పటిష్టంగా నిర్వహిస్తున్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారా లోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తిన ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ లాంటి తెలివిగల యువకుడిని నేను ఇంతవరకు చూడలేదని,ఇప్పుటు పరిపాలిస్తు ముఖ్యమంత్రి, మంత్రుల కంటే నారా లోకేష్ చాలా తెలివైన వాడని,సమర్ధుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో తండ్రి కొడుకులు ఈ రాష్ట్రాన్ని,పేదలకు రక్షించేది వారేనని వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనకు అంతం వస్తుందని లేకపోతే అందరం అన్యాయమైపోతామని ఆయన తెలిపారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ కండుగా కప్పిసాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## జగన్ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల

చంద్రబాబు లేఖ రాయడానికి బుద్ధి ఉందా? అని ప్రశ్నించారు,.అసలు చంద్రబాబుకి ఈ రాష్ట్రంతో సంబంధం ఏంటన్నారు.హైదారాబాద్‌లో కూర్చుని రాష్ట్రానికి గెస్ట్‌లా వస్తాడన్నారు. 2019లోనే చంద్రబాబును జనం తిరస్కరించారన్నారు. వాలంటీర్లుకు ఎన్నికలకు సంబంధం లేదన్నారు.చీఫ్ సెక్రటరీ చేసిన ఎల్వీ సుబ్రహ్మణ్యానికి తెలియదా?, నిమ్మగడ్డ రమేష్ తెలియదా? సిటిజన్ ఫోరమ్ చం ద్రబాబు చేత చంద్ర బాబు కోసం ఏర్పాటు చేసిందన్నారు.

# టాప్ కమాండర్ హిడ్మా హతం

రివార్డు ఆతనిపై కొనసాగుతోంది. స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ దామాకు అత్యంత సన్నిహితునిగా మెలిగాడు. మావోయిస్టులు పిలుచుకుని రాజ్‌నందఖ్‌గాంవ్, బాలాఘాట్, గోండియా (జిఆర్‌బి) డివిజన్‌లో కీలక నేతగా ఎదిగాడు. హిడ్మాసోదరుడు సీతు మడ్కమ్ కూడా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. మావోయిస్టు ప్లాటూన్‌కు డిప్యూటి కమాండర్‌గాపనిచేస్తున్నాడు. 2023లో ఇప్పటివరకరూ మావోయిస్టులపై మూడు కఠిన చర్యలు తీసుకున్నారు. వీటిలో నలుగురు కరుడుగట్టిన మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎంపి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన హిడ్మా కరుడుగు గట్టిన మావోయిస్టు అని తన టార్గెట్‌కోసం పోలీసులను కూడా ప్రలోభాలకు గురిచేస్తాడని అధికారులు వెల్లడించారు. 22 మంది సైనికులు మృతిచెంది, అనేకమంది తీవ్ర గాయాలపాలయిన బీజాపూర్ సుక్మా జిల్లా సరిహద్దుల్లో జరిగిన మందుపాతర పేల్చివేతలో కీలక వ్యక్తి. తప్పుడు సమాచారం ఇచ్చి హిడ్మా పోలీసులను ట్రాప్‌చేస్తుంటాడని కూడా గుర్తించారు. హిడ్మా ప్లాన్లు ముందే పసిగడుతూ వచ్చిన సైనికులు 15రోజులపాటు ఆప్రాంతానికి వెళ్లేవారుకాదని బస్తర్‌నుంచి 300 మంది సాయుధ దళసభునయలను తనవద్దకు పిలిపించుకునేవాడని తేలింది. కాగా హాక్ ఫోర్స్ ఎంపి పోలీసులు ఖాంకోదాదర్ అటవీప్రాంతంలో ఉన్నట్లు సమాచారం రావడంతో ముందు లొంగిపోవాలని హెచ్చరికలుచేసారు. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో తమ బృందాలు కూడా ప్రతిగా కాల్పులుజరిపాయని ఆజిల్లా ఎస్‌పి సమీర్ సౌరభ్ వెల్లడించారు. కాల్పులు ముగిసిన తర్వాత హిడ్మా అలియాస్ చైతు మరణించినట్లు గుర్తించామని ఎస్‌పి తెలిపారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

తరలించారు. 216 జాతీయ రహదారిపై వస్తుండగా చెరుకువాడ వద్ద ఈ ప్రమాదం జరిగింది. భీమవరం నుండి ఆకివీడు వెళ్తున్న కారు పంక్చర్ కావడంతో సాబ్జి కారును ఆ కారు ఢీ కొట్టింది. సాబ్జి వయస్సు 56 సంవత్సరాలు ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. టీచర్స్ ఉద్యమాల్లో పోరాటయోధునిగా ఆయనకు మంచి పేరుంది. టీచర్స్ ఎమ్.ఎల్.సి.గా ఎంపికైన తరువాత అనేక ఉద్యమాల్లో సంఘీభావం వ్యక్తపరుస్తు వారికి అండగా నిలిచారు. సాబ్జి ప్రమాదంలో మరణించినా చివరిగా కూడా ఆయన ఉద్యమంకోసం ప్రాణాలు అర్పించినట్లు అయ్యింది. భీమవరంలో జరుగుచున్న అంగన్‌వాడీ టీచర్ల ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు ఆయన కారులో బయలుదేరారు. ఈలోగా ప్రమాదానికి బలయ్యారు.స్కూల్ టీచర్‌గా ప్రస్థానం ప్రారంభించిన సాబ్జి ఉపాధ్యాయ సంఘాల్లో ఉద్యమ సూరీడుగా ఎదిగారు.ఆయన మరణవార్త వినగానే జిల్లా కలెక్టర్ పి. ప్రశాంత్, జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ. ఉప్పాడ రవిప్రకాశ్ , సిపియం నాయకులు, టీచర్స్ సంఘ నాయ కులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 16-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి రా.8.00, ఉత్తరాషాఢ ఉ.11.05,
వ.ఉ.10.06-11.35,
దు.ఉ.6.29-7.13
శుభసమయం ఉ.7.50-8.30,మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు.

**వృషభం:** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. దైవదర్శనం.

**మిథునం:** ఆర్థికపురోగతిని సాధించడానికి చేసే శ్రమఫలిస్తుంది. పలుకుబడి హోదా పెంపొందుతాయి.

**కర్కాటకం:** నిష్కారణమైన విమర్శలు,అపవాదులు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**సింహం:** నేడు వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**కన్య:** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల:** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. అలవాట్లలో మార్పులు చేస్తారు.

**వృశ్చికం:** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. ధనలాభం.

**ధనుస్సు:** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**మకరం:** ప్రతిఅధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించు కొని లబ్ది పొందుతారు. వాహన యోగ సూచన.

**కుంభం:** వ్యాపారాలు మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

**మీనం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు నేడు అనుకూలంగా ఉంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 562399
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
04982 20724 21588 30623 43726
49844 50972 53085 54561 81332
4th Prize Rs.200/-
0618 1905 2109 2528 3211 3592 4820
5016 5497 6363
5th Prize Rs.100/-
0405 0510 2363 4755 5069 6083 6120
7437 9758 9848
6th Prize Rs.50/-
0062 1408 2624 4307 5469 7406 8986
0198 1415 2802 4443 5584 7543 9146
0214 1521 2900 4450 5737 7553 9193
0257 1550 2906 4520 5849 7577 9205
0364 1577 2980 4618 5887 7626 9370
0428 1915 3179 4671 6085 7675 9403
0561 1942 3390 4699 6253 7759 9770
0562 2175 3403 4720 6281 7943 9778
0747 2176 3449 4750 6450 7976 9959
0846 2333 3548 4841 6591 8095 9961
0865 2344 3966 5010 6779 8373
1004 2361 3983 5274 6811 8411
1108 2451 4179 5327 6927 8748
1125 2507 4195 5343 7280 8808
1385 2601 4282 5447 7351 8948

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 228701
2nd Prize Rs.7000/- 33854
3rd Prize Rs.3500/-
07956 25547 27550 31449 39397
39444 70500 75035 80043 92610
4th Prize Rs.200/-
0468 0849 3114 4075 4290 4670 6999
7753 8946 9580
5th Prize Rs.100/-
0511 2663 3880 4300 6168 7617 7875
7910 7939 9359
6th Prize Rs.50/-
0100 1112 2976 4538 5740 7516 8715
0104 1146 3047 4565 5854 7563 8762
0227 1334 3203 4735 5978 7590 8960
0249 1372 3373 4738 6132 7624 9172
0309 1650 3468 4814 6210 7673 9204
0329 1794 3547 4815 6282 7768 9267
0374 1881 3596 4944 6369 7847 9443
0479 1961 3615 5044 6404 7850 9831
0571 2627 3689 5088 6421 7918 9917
0590 2654 3802 5143 6583 8215 9986
0683 2669 3935 5147 6676 8243
0750 2690 4214 5189 6721 8310
0830 2691 4286 5277 6744 8355
0888 2809 4396 5301 7126 8389
1041 2829 4410 5696 7469 8573

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 354821
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
04632 13808 38778 39813 41787
78549 81907 84682 84744 95228
4th Prize Rs.200/-
0199 0780 1430 5899 6067 8552 8572
8799 9845 9910
5th Prize Rs.100/-
0653 4451 5559 7674 7851 7957 8464
8576 9299 9701
6th Prize Rs.50/-
0289 1456 2893 4156 5635 6666 8934
0314 1552 2895 4282 5680 6856 8935
0371 1813 2983 4424 5706 6998 9173
0401 2021 3253 4472 5781 7056 9212
0469 2069 3287 4531 5833 7468 9326
0551 2120 3306 4562 5928 7641 9423
0586 2190 3525 4686 5964 7818 9555
0644 2238 3559 4805 5977 8015 9627
0704 2320 3683 4909 6018 8162 9629
1141 2473 3710 4936 6532 8227 9633
1260 2607 3766 5029 6544 8330
1302 2667 3823 5147 6560 8757
1316 2691 3830 5224 6580 8884
1367 2827 3927 5302 6617 8915
1426 2841 4067 5399 6634 8919

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 144626
2nd Prize Rs.7000/- 74593
3rd Prize Rs.3500/-
01499 28357 29644 43186 48373
63810 67964 68386 75568 80631
4th Prize Rs.200/-
0988 1199 1208 1586 2181 2445 4872
5865 8061 9601
5th Prize Rs.100/-
1109 1852 2538 4156 4447 4625 5210
5470 5696 6963
6th Prize Rs.50/-
0012 1220 3035 4591 6352 8039 9198
0204 1223 3064 4612 6454 8100 9225
0289 1738 3447 4629 6672 8114 9334
0296 1744 3533 4853 6855 8123 9386
0308 1892 3680 5136 6930 8187 9467
0324 1984 4070 5200 6953 8305 9562
0328 1996 4185 5355 6984 8361 9704
0428 2169 4255 5448 7515 8374 9760
0524 2192 4314 5740 7570 8385 9826
0547 2258 4340 5818 7669 8434 9978
1002 2294 4353 5829 7688 8476
1008 2802 4354 5853 7704 8549
1133 2816 4361 6023 7816 8573
1162 2835 4417 6129 7819 8616
1216 2992 4580 6277 8006 8728

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 464278
2nd Prize Rs.7000/- 28952
3rd Prize Rs.3500/-
06967 20649 21455 39573 43190
51663 55370 63809 81064 86112
4th Prize Rs.200/-
0238 0505 2245 2966 3331 3774 4076
5276 6143 9645
5th Prize Rs.100/-
0516 0881 2388 6465 6781 6963 7795
8220 8571 9627
6th Prize Rs.50/-
0049 2084 3831 4615 5529 6535 8996
0106 2097 3879 4721 5576 6855 9020
0122 2141 3919 4746 5709 7016 9038
0212 2165 4159 4760 5729 7071 9226
0326 2178 4178 4913 5825 7174 9301
0344 2473 4330 4947 5839 7583 9309
0517 2484 4352 4988 5843 7697 9332
0656 2628 4354 5080 5893 7718 9423
0708 2674 4392 5166 5936 7787 9634
0877 2783 4400 5311 6137 7817 9696
0949 2864 4467 5379 6199 8009
1747 2937 4495 5401 6273 8811
1785 3603 4525 5407 6305 8845
1813 3718 4549 5493 6375 8876
1854 3808 4553 5513 6491 8914

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 965843
2nd Prize Rs.7000/- 89418
3rd Prize Rs.3500/-
08092 12181 13803 21371 22172
22434 25537 47956 57382 92770
4th Prize Rs.200/-
0750 1110 2191 5530 5666 6286 7683
8051 8182 8243
5th Prize Rs.100/-
0181 0856 3456 5475 5489 5875 6420
8462 9265 9333
6th Prize Rs.50/-
0050 2119 3770 4938 6110 8335 9174
0109 2216 3938 4947 6274 8444 9185
0211 2239 4029 5066 6444 8452 9246
0305 2663 4121 5068 6448 8490 9314
0400 2792 4174 5079 6466 8549 9332
0414 2823 4293 5088 6528 8611 9613
1176 2838 4309 5317 6794 8647 9675
1242 2954 4345 5337 6805 8666 9728
1385 2990 4382 5338 6820 8677 9846
1490 2994 4520 5385 7208 8808 9889
1589 3197 4676 5527 7337 8833
1662 3293 4679 5728 7378 9016
1755 3494 4700 5812 7732 9062
1857 3531 4746 5896 8088 9076
2028 3629 4760 6090 8107 9158

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 618249
2nd Prize Rs.7000/- 17118
3rd Prize Rs.3500/-
03002 22330 28670 33665 46295
55854 56133 57901 66641 87622
4th Prize Rs.200/-
0218 0509 1904 3587 6516 8197 8230
8254 9131 9707
5th Prize Rs.100/-
0364 0622 1120 3822 5824 7337 7617
8483 8500 9640
6th Prize Rs.50/-
0089 1307 2938 4328 5701 7511 8954
0147 1311 3039 4438 5711 7615 9218
0274 1327 3130 4600 5748 7713 9281
0278 1338 3322 4630 5764 8210 9362
0360 1456 3474 4666 5778 8300 9395
0516 1517 3524 4865 6293 8336 9411
0531 1639 3563 4877 6401 8459 9440
0705 1679 3592 4923 6614 8471 9511
0711 1946 3730 5199 6824 8502 9563
0849 1970 3836 5207 6870 8513 9564
0888 1982 3850 5406 7256 8538
0998 2073 3956 5492 7323 8589
1079 2415 4164 5498 7363 8704
1129 2503 4166 5615 7391 8849
1198 2920 4225 5696 7504 8891

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824330
2nd Prize Rs.7000/- 67648
3rd Prize Rs.3500/-
07405 23612 27432 49787 52380
61665 81115 96985 97462 99281
4th Prize Rs.200/-
2708 2988 4535 5367 5415 5663 6675
7000 7367 8685
5th Prize Rs.100/-
0623 0867 2986 4099 5036 5481 6728
6782 8057 9634
6th Prize Rs.50/-
0032 1134 2885 3826 5636 7129 8723
0163 1367 2941 3921 5820 7183 8799
0292 1405 2944 3991 5939 7550 8813
0327 1515 3009 4113 6249 7727 9339
0540 1642 3157 4114 6277 7826 9402
0592 1804 3238 4332 6445 7860 9464
0729 2032 3326 4364 6482 8059 9577
0762 2279 3339 4396 6568 8100 9708
0767 2347 3352 4484 6596 8151 9739
0777 2474 3379 4858 6792 8335 9810
0857 2478 3524 4989 6800 8368
0925 2684 3538 5050 6923 8397
1086 2740 3644 5075 6960 8402
1087 2793 3666 5151 7065 8540
1092 2859 3698 5278 7126 8574

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 443639
2nd Prize Rs.7000/- 33935
3rd Prize Rs.3500/-
29495 44266 44566 54156 65926
68468 69384 73328 79351 90285
4th Prize Rs.200/-
1732 1800 1891 2522 3736 5706 5910
6210 6767 9148
5th Prize Rs.100/-
0004 3887 4090 5018 6255 6984 7338
9626 9742 9813
6th Prize Rs.50/-
0059 1437 3755 5301 6377 7455 8896
0100 1456 3777 5418 6602 7747 8999
0147 1733 3799 5547 6619 7947 9187
0320 1993 3864 5630 6761 8153 9211
0578 2230 4417 5719 6911 8301 9461
0630 2265 4446 5731 7004 8310 9574
0678 2297 4464 5763 7105 8410 9662
0710 2332 4472 5825 7112 8485 9757
0988 2650 4687 5865 7148 8488 9858
1028 2688 4854 6034 7167 8532 9886
1196 2891 4997 6064 7173 8534
1329 3391 5035 6166 7175 8851
1335 3393 5096 6199 7291 8854
1377 3668 5211 6303 7310 8869
1394 3739 5227 6313 7380 8892

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 582516
2nd Prize Rs.7000/- 64409
3rd Prize Rs.3500/-
22912 30459 37579 47967 50108
56894 57115 64512 95117 95780
4th Prize Rs.200/-
0135 0778 1872 2038 2907 3104 5185
5523 8962 9605
5th Prize Rs.100/-
1963 3507 5826 6051 6210 7643 8122
8415 9030 9833
6th Prize Rs.50/-
0280 1511 2967 4254 5448 6790 8381
0283 1557 2994 4312 5493 6860 8736
0576 1881 3105 4414 5548 6929 8800
0594 1950 3110 4439 5926 7044 8913
0621 2044 3132 4494 5934 7137 9274
0645 2060 3368 4637 5989 7551 9688
0651 2091 3379 4694 6223 7767 9728
0750 2402 3418 4717 6256 7892 9752
0947 2450 3777 4809 6293 7923 9775
1225 2545 3801 4892 6334 7989 9803
1326 2665 3841 5045 6337 8092
1355 2717 3847 5072 6373 8115
1358 2750 3902 5321 6555 8126
1400 2880 3966 5337 6613 8211
1401 2918 3980 5435 6730 8343

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 192313
2nd Prize Rs.7000/- 81249
3rd Prize Rs.3500/-
13279 13902 24716 35633 46859
68117 68832 79490 81635 92626
4th Prize Rs.200/-
0549 1901 5185 5186 5197 5441 5761
5903 6521 9864
5th Prize Rs.100/-
0430 1144 1149 1772 2343 3196 4209
5684 7294 9581
6th Prize Rs.50/-
0006 1690 2615 3988 5347 7271 9043
0251 1888 2699 4221 5474 7341 9100
0463 2041 2753 4317 5712 7425 9349
0592 2070 2891 4408 5718 7641 9374
0723 2116 3124 4413 5847 7668 9422
0975 2147 3255 4460 5856 7947 9590
1140 2283 3437 4479 5980 8075 9592
1194 2316 3463 4748 6140 8408 9767
1214 2396 3633 4865 6442 8421 9892
1288 2427 3703 4922 6446 8587 9976
1531 2432 3759 4941 6642 8715
1581 2481 3767 4955 6670 8753
1623 2509 3842 5116 6854 8837
1651 2540 3894 5174 6948 8850
1674 2551 3938 5319 6973 8933

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 256979
2nd Prize Rs.7000/- 91463
3rd Prize Rs.3500/-
12470 23710 34795 45527 56110
67102 67952 78379 89756 91963
4th Prize Rs.200/-
0171 0758 1904 2287 3552 4954 5374
5591 7338 8343
5th Prize Rs.100/-
1508 1882 2825 4701 5486 6462 7500
8016 9206 9609
6th Prize Rs.50/-
0172 2142 3449 4297 6492 7734 8959
0256 2199 3556 4548 6722 7758 8999
0547 2206 3577 4730 6784 7771 9041
0554 2328 3639 4943 6809 7828 9116
0751 2364 3688 4986 6984 7878 9371
0914 2468 3692 5110 7019 7907 9459
1162 2589 3697 5119 7020 8067 9556
1369 2644 3738 5253 7047 8245 9625
1415 2672 3877 5283 7109 8319 9749
1537 2875 3895 5347 7247 8340 9795
1736 2938 3939 5405 7270 8506
1826 2949 4096 5429 7324 8582
1834 2983 4101 5539 7633 8610
2002 3275 4188 6361 7635 8682
2139 3415 4265 6416 7693 8885

# పాండ్రంగి వంతెన కల సాకారం చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస్



**విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త** భీమిలి నియోజకవర్గంలో పద మ్రనాభం మండలం 16కోట్ల 50లక్షల రూపాయలతో పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించడానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా భీమిలి నియోజకవర్గం మూడు మండలాలు , జివిఎంసీ భీమిలి జోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహారాజుపేట జంక్షన్ వద్ద నుంచి పాండ్రంగి వరకు 400బైకుల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకుస్థాపన చేసిన పెద్దలు పాండ్రంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 2009 శాసనసభ్యులు ప్రజారాజ్యం పార్టీ తరుపున శాసనసభ్యులుగా ఎన్నికల్లో గెలిచి ఆ రోజు ప్రాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్దానం చేయ్యడం జరిగింది. అనివార్య కారణంగా అనకాపల్లి ఎంపీ గా పోటీ చేయ్యడం అనంతరం భీమిలి నియోజకవర్గంలో 2019 శాసనసభ్యలుగా ఎని న్నికైన వెంటనే ముఖ్యమంత్రి పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందికాని కరోనా కారణంగా ఎస్టిమేట్ ఖర్చులు అధికంగా పెరగడం మంజూరు అయిన నిధులు వంతెన నిర్మాణానికి సరిపోక టెండర్లు రాకపోవడంతో మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు వెళ్లి మరలా అదనపు నిధులు మంజూరు చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసి శుక్రవారం వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పనులు శంకుస్థాపన చేసుకున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిధులుగా వచేసిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం మీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసి ముఖ్యమంత్రి తో నిధులు మంజూరు చేయించుకున్నారని పాండ్రంగి తో పాటు భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అవంతి శ్రీనివాస్ పనిచేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్దానం చేసి తప్పించుకొని తిరిగారు కానీ ఒకే ఒక్కడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృషితో మా గ్రామం కల సాకారం చేసిన ముఖ్యమంత్రి అని గ్రామస్థులందరూ ఋణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజవర్గం వైయస్సార్ కా ంగ్రెస్ పార్ట్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి పసిడి పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కార్తీక మాసం చివరి రోజు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వ రాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో



నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన టిడిపి పలమనేరు నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో టీడీపీ నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్ వైఎస్సా ర్సీపీలో చేరారు. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన ఆర్వీ సుభాష్ చంద్రబోస్ శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఆయనను వైకాంగ్రెస్ కండువాను కప్పి పార్ట్ లో సీఎం జగన్ సాదరంగా ఆహ్వానించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి ఆర్వీ సుభాష్ చంద్రబోస్ టీడీపీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌కె భరత్, పలమనేరు ఎమ్మెల్యే వెంకట్‌గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్వీసుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తాను రాజకీయ ప్రయో జనాలు ఆశించి అధికార పార్టీలో చేరలే దన్నారు. సీఎం జగన్ గత నాలుగున్నర ఏళ్ళలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడైన పార్టీ లో చేరినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు మళ్ళీ సీఎంగా జగన్‌నే చూడాలనుకుంటున్నారని తెలిపారు. జగన్ నాయకత్వంలో తాను పనిచేస్తానన్నారు. పార్టీలో అందరితో కలిసి పనిచేస్తానని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్ళాలని సీఎం జగన్ సుభాష్ చంద్రబోస్‌కు సూచించారు.

# రైతుభేరిని అడ్డుకున్న పోలీసులు

## - అనుమతి లేదంటూ రామచంద్రయాదవ్‌ను ఇల్లు కదలనీయని వైనం
## - ఓటమి భయంతోనే ఆపారని యాదవ్ ఆగ్రహం

**పుంగనూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** సదుంలో రైతుభేరీ నిర్వహించడానికి బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. గతంలో కూడా సదుం రైతుగర్జన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు ఆయను వీధినుంచి కదలనీయకుండా చేశారు. శుక్రవారం ఈసీను రిపీట్ అయింది. వివరాలిలా ఉన్నాయి. శు క్రవారం సదుంలో రైతుభేరీ ఖచ్చితంగా నిర్వహిస్తానని ప్రకటించిన ఆయనకు మరోసారి విఘాతం ఎదురైంది. రైతుభేరీ కార్యక్రమానికి ఉదయం ఇంటి వద్దనుంచి యాదవ్ బయలుదేరాలి ఉండగా, పోలీసులు ఆయనను గృహనిర్బంధం చేశారు. అయితే, ఈకార్యక్రమం నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం నుంచి అనుమతి లభించకపోవడంతో, రాష్ట్ర హైకోర్టునుంచి తనకు అనుమతి లభించిందని, అమేరకే రైతుభేరీ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేసుకున్నట్లు రామచంద్రయాదవ్ వెల్లడించారు. సభ నిర్వహణకు పుంగనూరు నుంచి సదుం వరకు జెండాలు, ఫ్లెక్సీల ఏర్పాట్లు కూడా పెద్దఎత్తున నిర్వహించేశారు. అయితే, శుక్రవారం ఉదయం ఇంటి వద్దనుంచి సభకు వెళ్లనీయకుండా పోలీసు అధికారులు రామచంద్రయాదవ్ ఇంటిని చుట్టుముట్టారు. ఎటువంటి పరిస్థితుల్లో ఇంటినుంచి బయటకు వెళ్లేందకు కూడా అనుమతి లేదంటూ పోలీసులు ఆయనను అడ్డగించారు.

ఈనేపథ్యంలో ఆయన తన ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించి, మంత్రి పెదిరెడ్డిపై విమర్శలు చేశారు.

ఓటమి భయంతోనే సదుంలోనికి రానివ్వడం లేదనన్నారు. జిల్లా ఎస్పీరిషా ంత్ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత పనులకు అంకితమయ్యారని ఆరోపించారు.

# 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేస్తా!

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో 33 రోడ్ల నిర్మాణానికి టిడిపి హయాంలో పరిటాల కుటుంబ సన్నిహితులు టెండర్లలో పాల్గొని పనులను ప్రారంభించి అర్థాంతరంగా ఆపేశారన్నారు. ఆ పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆ పనులు రద్దు చేసే అవకాశం కూడా లేకపోవడంతో వారితోనే చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వాటిని మెరుగు పర్చుతూ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రోడ్లు కూడా వేయించలేక పోతున్నారని అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయా రోడ్ల విషయంలో వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆయా గ్రామాల పరిధిలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణకు నిధులు విడుదల కావాల్సి ఉందని ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైతే నిర్వాసితులకు తమ సొంత నిధులను అందించి అయినా ఎన్నికల్లోపు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణపు పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పేరూరు డ్యాంకు తమ హయాంలోనే నీళ్లు తీసుకొచ్చామని, లోకేష్ పాదయాత్ర వల్ల ఈ ఏడాది పేరూరు డ్యాంకు నీళ్లు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను ఈ ప్రాంతంలోనే జన్మించానని, తాను మరణిస్తే రాప్తాడు నియోజకవర్గంలోనే కణణం చేస్తారని ఆ ప్రాంత ప్రజల కోసం తాను సంపాదించిన ప్రతి రూపాయిని ఖర్చు పెడతానని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తాను రాప్తాడు నుంచి పోటీ చేస్తానని, రాప్తాడు నుంచి గెలుపొంది మరోమారు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



# ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం - రాయలసీమ రంగస్థలి నివాళి

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న తెలుగువారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని భావించి, 57రోజులపాటు ఆమరణదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని రాయలసీమరంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రం కోసం తన ప్రాణాలను విడిచిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఆయన మరణానంతరం కేంద్రం దిగివచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా పొట్టి శ్రీరాములు నిలిచిపోయారని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాధరెడ్డి, కెఎన్ రాజ, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, శాంబోలు హరినాధ్, జేజిరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల పోరాటయోధుడు

## - ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి లోకేష్ సంతాపం

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సంతాపం తెలియజేశారు.. ఈమేరకు ఆయన ప్రకటన చేశారు. ఎమ్మెల్యే సాబ్జీ మృతిచెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు.. శాసన మండలిలో విన్పించే ప్రజల గొంతు మూగ బోయిం దని వ్యాఖ్యానించారు.. ఉపాధ్యాయుల హక్కుల పోరాట యోధుడు షేక్ సాబ్జీ మృతికి నివాళులర్పి స్తున్నానని, ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని లోకేష్ అన్నారు.



# జనసేన ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్‌ను పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణన నియమించారు.. జాతీయ కేంద్ర కార్యాలయంలో ఈమేరకు నియామక ఉత్తర్వులను ఆయన అందించారు.. ప్రచారం విభాగం పార్టీకి కీలకమైందని, సమన్వయంతో ప్రచార విభాగాన్ని ముందుకు నడిపించాలని పవన్ సూచించారు. పార్టీ ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటంతోపాటు రానున్నఎన్నికల్లో పార్టీ గెలుపునకు వినూత్న కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. పార్టీ ఉన్నతికి మరింతగా కష్టపడాలని ఈసందర్భంగా బన్నీవాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనంతపురంపై సిపిఐ కన్ను



## - టిడిపి, జనసేన పొత్తుతో బరిలో దిగనున్న కె.రామకృష్ణ
## - అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాలపై ప్రయత్నాలు


**అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయిలో టిడిపి, జనసేన పార్టీలతో సిపిఐ పొత్తు పెట్టుకుని అనంతపురం జిల్లా నుంచి సిపిఐ తరపున బరిలో దిగాలని సిపిఐ నేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు కమ్యునిస్టులకు అడ్డాగా గుర్తింపు ఉన్న అనంతపురం జిల్లా నుంచే ప్రస్తుతం కూడా ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగాలని యోచిస్తున్నారు. టిడిపి, జనసేన పొత్తుకుదిరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. టిడిపి నేతలతో సిపిఐ నేతలకు మంచి సంబంధాలు, అవగాహన ఉంది. వైసీపీ ప్రభుత్వ విధానాలను సిపిఐ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ, ఉద్యమాలు కూడా చేస్తూ వస్తోంది. అదే సమయంలో టిడిపితో మద్దతుగా పలు కార్యక్రమాలను సిపిఐ నేతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తుపెట్టుకుని ఎన్నికల బరిలోకి వెళ్లినట్లే రాబోయే ఎన్నికల్లో ఏపిలో కూడా టిడిపితో పొత్తు పెట్టుకుని సిపిఐ ఎన్నికల బరిలోదిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో అనంతపురం లేదా కళ్యాణదుర్గం శాసనసభస్థానం, గుంతకల్లు శాసనసభ స్థానాలను టిడిపి జనసేన పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సిపిఐ అడిగే అవకాశం ఉంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజయవాడ కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో అనంతపురంపై ఫోకస్ పెట్టారు. ఇటీవల మాజీ ఎఎస్ఎఫ్ లీడర్లను మాజీ సిపిఐ లీడర్లను కమ్యునిస్టు సానుభూతి పరులతో కూడా సిపిఐ నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, పార్టీ బలోపేతం చర్యలు విస్తృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇటీవల అనంతపురంలోజరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం అసెంబ్లీ స్థానం నుంచి గతంలో కె.రామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ సత్సంభంగాలతో అనంతపురం నగరంలో వివిధ వర్గాలతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ వస్తోంది. 1985లో టిడిపితో పొత్తులో భాగంగా సిపిఐ తరుపున కె.రామకృష్ణ పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడ్డిపై గెలుపొందారు. ఆ ఎన్నికల్లో రామకృష్ణకు 68,294 ఓట్లు రాగా, బి.నారాయణరెడ్డికి 45,930 ఓట్లు వచ్చాచయి. 1996, 98లో టిడిపి పొత్తులో భాగంగా సిపిఐ అనంతపురం లోక్ సభ నుంచి పోటీ చేసింది. 1996లో అనంతపురంపార్లమెంట్‌కు సిపిఐ అభ్యర్థిగా అడ్వకేట్ రంగప్ప పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అనంత వెంకటరామిరెడ్డి 78,859 ఓట్లతో గెలుపొందారు. 1998 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ స్థానం నుంచి సిపిఐ అభ్యర్థిగాపోటీ చేసి కె.రామకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి 82,398 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విధంగా అనంతపురం అసెంబ్లీలోనూ, అనంతపురం లోక్ సభ స్థానానికి కె.రామకృష్ణ పోటీ చేశారు. కళ్యాణదుర్గం, గుంతకల్లు కొన్ని సందర్భాల్లో సిపిఐ పోటీ చేసి మంచి ఓట్లు తెచ్చుకున్న సందర్భాలు ఉ న్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిడిపి, జనసేన కూటమితో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుకుదిరితే అనంతపురం లేదా కళ్యాణదుర్గం స్థానం నుంచి సిపిఐ రాష్ట్ర కార్దయర్శి రామకృష్ణ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. గుంతకల్లు శాసనసభ స్థానం నుంచి సిపిఐ తరపున పోటీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ ఆశలు పెట్టుకున్నాడు. గుంతకల్లు ప్రాంతానికి చెందిన జగదీష్ గుంతకల్లు ప్రాంతంలో పార్టీ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గుంతకల్లుప్రాంత నాయకులతో వ్యాపార వర్గాలు, కార్మిక వర్గాలతో సంబంధాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కూటమితో సిపిఐ పొత్తుకుదిరితే అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాన్ని గట్టిగా అడిగే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపిలో రెండు వర్గాలు నువ్వానేనా అని పోటీపడుతున్నాయి. ఒకరికిస్తే ఒకరికి కోపం అన్నరీతలో ఎవరికీ లేకుండా సిపిఐకి కేటాయించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. అనంతపురం అర్బన్ స్థానంలో సిపిఐతోపాటు జనసేన పార్టీ కూడా పొత్తులో భాగంగా అడిగే అవకాశం ఉంది. జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిసి.వరుణ్ తదితరులు ఆశిస్తున్నారు. జనసేన తరుపున టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి కూడా బరిలో దిగాలని ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

### గుంతల్లో రోడ్డు వెతుక్కోవటమే వైఎస్సార్సీ పాలనలో స్పెషల్: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సాధారణంగా దేశంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు సహజమని, అయితే జలగన్న జమానాలో గుంతల్లో అక్కడక్కడ మాత్రమే రోడ్డు కన్పించటం వెరైటీ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఇది యలమంచిలి నియోజకవర్గం తిమ్మరాజుపేట ప్రధాన రహదారి పొడవునా భారీగోతులో నిండిపోయి రోడ్డు ఎక్కడుందా? అని వెతుక్కునే పరిస్థితి నెలకొంద న్నారు.. ఇటీవల పొరుగు రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్' డబుల్‌రోడ్డు అయితే తెలంగాణ, సింగిల్ రోడ్ అయితే ఎపి' అని ఎగతాళి చేసినా సైకో సిఎం జగన్‌కు పట్టదన్నారు.. అస్తవ్యస్తమైన పాలనతో 12 లక్షల కోట్ల అప్పుతో ఖజానా ఖాళీచేసి రోజువారీ ఖర్చులకు కూడ వెతుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. ఈ దివాళాకోరు సిఎం ముఖం చూసి కాంట్రాక్టర్లు పరారవుతున్నారని పేర్కొన్నారు.

# 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లుకు శిక్షణ

## : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీశాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి



**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త** రాష్ట్రంలో అల్లూరి, మన్యం జిల్లాలో గల 43 మండలాల్లో 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు 500 శిక్షణ పొందిన వారితో సచివాలయ సేవలు మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలకు సేవలను అందించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అద్యక్షతన జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈసందర్భంగా ఆయన పాత్రికేయులుతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి ప్రత్యేక సూచనలతో మొట్టమొదటిగా అల్లూరి, మన్యం జిల్లాలో శిక్షణ ఇవ్వడం మొట్టమొదటిగా జరుగుతుందన్నారు. సమయపాలన, విధులు, సెలవులకు నిబందనలు, ఒత్తిడిని అధిగమించి విధుల నిర్వహణ పట్ల యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 5కోట్లలో 2 కోట్ల మందికి కులద్రువపత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఒక బృందంగా ఎలా పనిచేయాలనే అంశాలపై ప్రధానంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్ జె.మురళి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, శిక్షకులు జె.సుబ్రమణ్యం, యు.దేవప్రియుడు, కె.సుధారాణి, ఎస్,వి.వి.ఎస్.నాగేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, చెక్కా రమేష్, అన్వర్, 114 మంది సచివాలయ సిబ్బంది, 254 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వ్యవస్థఅభివృద్ధి ఘనత చంద్రబాబుదే

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో, విభజనాంతరం కూడా అంగన్‌వాడీల వ్యవస్థను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు వహించి ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది వద్దకు వెళ్ళిన రాజగోపాల్ వారికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.


**AMARAVATI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED**
**Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)**

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

**NIT No. ASSCCL/CITIIS/Phase-I, Dated: 15-12-2023**

**Name of Work:** Establishment of Anganwadi Center at Uddandarayapalem in Tadikonda Constituency under CITIIS Project (5th Call) - **Estimate Cost Rs.1.44 Crores.**
The bids can be downloaded on AP e-procurement portal from **16.12.2023 to 23.12.2023 up to 15:00 Hrs.** Due date for submission of Bid **23.12.2023 up to 15.30 Hrs,** Technical bid opening **23.12.2023 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.asscl.ap.gov.in** or **www.crda.ap.gov.in**

**Sd/- MD & CEO ASSCCL**

వార్త

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే కాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.

-జోసెఫ్ కన్రాడ్

# వరదనీటికి దారేది?

దేశంలో నగరాలు,పట్టణాలు సుందరీకరణకోసం యేటా వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా శక్తివంచన లేకుండా పాలకులు కృషి చేస్తున్నా ప్రకృతి చేస్తున్న బీభత్సంతో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నది.ప్రకృతిసహాయ నిరాకరణ,కొందరు అధికారులు,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో నగరాలు, పట్టణాలు చివరకు కొన్ని గ్రామాలకు కూడా ముంపు నుండి కోలుకోలేకపోతున్నాయి.వాతావరణంలో ఇటీవల చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఒకేసారి కుండపోతవర్షాలు ఒకే ప్రాంతంలో కురియడంతో పరిస్థితి విషమిస్తున్నది. దేశంలోకానీ ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ముంపునకు గురై నిరాశ్రయులవుతున్నారు. ప్రపంచంలో రకరకాల కారణాలతో సొంత ఊరు, ఇళ్లు వాకిళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయేవారి సంఖ్యరెండుకోట్ల పదిహేను లక్షలకు చేరుకున్నదని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంఘం ఇటీవల అంచనా వేసింది. మరొకపక్క మరో ఆరేళ్లలో నిర్వాసితులసంఖ్య ఇరవైఆరు కోట్లకు చేరుకుంటుందని ప్రపంచబ్యాంకు హెచ్చరిస్తున్నది. ఇక భారత్‌లోఎన్నో నగరాలు ముంపును తప్పించుకోలేకపోతున్నాయి. మొన్న చెన్నై నగరం కూడా మిచౌంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుండి నేటికీ కోలుకోలేకపోతున్నది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ్యాయి. రహదారులు కాల్వలను తలపించాయి.పలు చోట్ల ఇళ్లల్లోకి వరదనీరు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతోపాటు పొరుగునున్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువళూర్ సహాఅనేక ప్రాంతాలు వరద తీవ్రతను ఎదుర్కొన్నాయి.ఆంధ్రప్రదేశ్ కూడా ఈ తుఫాన్‌తో అతలాకుతలం అయింది. వరదలు, తుఫాన్‌లు లాంటివి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి జరుగుతున్న అపారనష్టాన్ని అటుంచి నగరాలు కూడాముంపునకు గురై వణికిపోతున్నాయి. విశ్వనగరంగా తీర్చిదిద్దాలని చేస్తున్న ప్రకటనలకు ఈబీభత్సాలు సవాలుగా మారుతున్నాయి. నగరీకరణ పెరుగుతుండడం, పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు పెద్దఎత్తున జీవనోపాధి కోసం వలసలు పెరగడంతో ఒకపక్క ప్రణాళిక అంటూ ఏదీ లేకుండా విస్తరించిపోతున్నాయి. 1991లో భారత్‌లో దాదాపు మూడువేల ఏడువందల అరవై పట్టణాలకుపైగా ఉండగా, 2011 నాటికి అవి ఎనిమిదివేలకు చేరుకున్నది. ఇప్పుడది పదివేలకు చేరువలో ఉన్నట్టు చెబుతున్నారు. మరో మూడు దశాబ్దాల్లో దేశజనాభాలో సగానికిపైగా ప్రజలు నగరాలకు, పట్టణాలకు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. ప్రణాళిక అంటూ ఏదీలేకుండా విస్తరించిపోతున్నాయి. అయితే వలసవస్తున్న జనాభాకు అనుగుణంగా అవసరాలకు తగ్గట్టుగా పాలకులు పట్టణాలను విస్తరించలేకపోతున్నారు. మురికివాడల నిర్మూలన కార్యక్రమం పెద్దఎత్తున జరగుతున్నా అంతకు రెట్టింపుస్థాయిలో మురికివాడలు పుట్టుకొస్తున్నాయి.మొత్తం మీదయేటా సంభవించే రకరకాల విపత్తుల్లో దేశం దాదాపు ఎనభైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టాన్ని భరించాల్సి వస్తున్నది. అందులో వరదల వల్ల జరుగుతున్న నష్టమే అరవైవేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా పడుతున్న వర్షాలు,వరదలు పరిశీలిస్తేఢిల్లీ, చెన్నై, బెంగళూరు,ముంబయి, హైదరాబాద్‌తోసహా ఎన్నో వందలాది నగరాలు, పట్టణాలు ముంపునకు గురయ్యాయి. జనజీవనం స్తంభించిపోతున్నది. రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో ఉన్న చిన్ననీటి వనరులన్నీ ఆక్రమణలకు గురై అక్కడ కాలనీలు వెలియడంతో ఇళ్లల్లో వరద నీరు చేరి ప్రజలు తలదాచుకోవడానికి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇలావేలసంఖ్యలో చిన్ననీటి వనరులు కనుమరుగైపోతున్నాయి. చెరువులు, కుంటలే కాదు అనుబంధంగా ఉన్న నాలాలు దురాక్రమణకు గురికావడం సమస్యను మరింత పెంచుతున్నది. పరిరక్షణకు కమిటీలను నియమించుకున్నా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలో నాలుగువందలకుపైగా ఆక్రమణలకు గురయ్యాయని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ముఖ్యంగానాలాలను ఆక్రమించుకొని ఏకంగా భవనాలు నిర్మించుకోవడంతో ఆ కాల్వల ద్వారా వెళ్లాల్సి ననీటికి దారిలేక ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆక్రమణలను తొలగించేందుకు తరచుగా ప్రయత్నాలు చేస్తున్నా రాజకీయ ఒత్తిడిలతో అర్థాంతరంగా ఆగిపోతున్నాయి. ఈ నీటిముంపును పరిష్కరించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ఏనాడో ప్రారంభించిన నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. పట్టణాలు, నగరాలకు పెనుసవాలుగా మారుతున్న ఈ వరద నష్టాలను అరికట్టేందుకు ప్రభుత్వం వద్ద కూడా సమగ్రమైన, స్పష్టమైన ప్రణాళిక లేదని చెప్పొచ్చు. వరదలు వచ్చినప్పుడు ఏదో తాత్కాలిక సహాయ కార్యక్రమాలతో చేతులు దులుపుకుంటున్నారు. అందుకే యేడాదియేడాదికి వరదకష్టాలు పెరిగిపోతున్నాయి. రోడ్లమీదనే కాదు రైళ్లు, రైలుపట్టాలు, విమానాశ్రయాల్లోనూ నీరు నిలిచి రవాణా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నాయి. విద్యుత్ టెలికామ్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. నగరాలను ముంపు నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన జాతీయ ప్రకృతి విపత్తుల శీఘ్ర స్పందన సంస్థ (ఎమ్‌డీఆర్ఎఫ్) వరద ప్రాంతాల్లో ప్రజలను కాపాడేందుకు కృషి చేస్తున్నది. ప్రాణనష్టాన్ని తగ్గించగలిగినా ఆస్తి నష్టం అపారంగా పెరిగిపోతున్నది. చట్టాలు, నిబంధనలతో సరిపెట్టకుండా ప్రజలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అందరు కలిసి పరిష్కారంవైపు అడుగులువేస్తే వరదనీరు, మురికినీటికి దారి దొరుకుతుంది.

ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు. పనిచేసేవాళ్లు, గొప్పలు చెప్పుకునే వాళ్లు. మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడ పోటీ తక్కువ.



మోతీలాల్ నెహ్రూ

నీ మనస్సును గొప్ప ఆలోచనలతో నింపు. వీరోచితంగా ఆలోచిస్తే వీరుడవవుతావు.



బెంజమిన్ డిజ్రాయలి

# ప్రజావాక్కు



### విద్యాశాఖ తప్పటడుగులు

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిఅమలు, పర్యవేక్షణలో పాఠశాలస్థాయిలో ప్రధానోపాధ్యాయులు,మండలస్థాయిలో ఎంఈవో, ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ముఖ్యపాత్ర వహిస్తారు. వీరిపైన డిప్యూటీ డీఈవో,డీఈవో,ఆర్‌జెడి ఇలా అధికార క్రమం ఉంటుంది. ఇలా పర్యవేక్షక అధికారులను కాదని వేరే పాఠశాలల ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయులను పర్యవేక్షించడం వ్యతిరేకం కూడా. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో వేసిన పర్యవేక్షక కమిటీలను రద్దు చేసి గెజిటెడ్ హెడ్‌మాస్టర్, ఎంఈవో, డిప్యూటీ డీఈవో లాంటి పోస్టులను భర్తీ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తేనే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుంది. నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంది.

-విజయ భాస్కర్, కాజీపేట, హన్మకొండ జిల్లా

### ప్రజల సంక్షేమమే ముఖ్యం

ఏ పార్టీ వచ్చినా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివేశక్తి ఉన్నా డబ్బు లేక కొందరు చదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేక చికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం,పేదరికం,వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాల వారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. కొత్త పాలకులు అయినా పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### జయ జయహే తెలంగాణ

తెలంగాణ ఉద్యమ సమయంలో ముక్కోటి గొంతుకలు ఒక్కటై పాడిన గీతం జయజయహే తెలంగాణ. అందెశ్రీ గారురాసిన ఈ గీతం రాష్ట్ర గీతం కావాలని తెలంగాణ ప్రజలందరి కోరిక. రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

### ఉచితాలతో సోమరిపోతులు

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు.అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వారికి ఐదు లక్షల వరకూ వడ్డీలేని రుసుం ఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి.ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### పాలకులు గుర్తించాలి

పాలన నచ్చకపోతే పాతవారిని మార్చేయడం,కొత్తవారిని ఎన్నుకోవటం సర్వసాధారణం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే న్యాయనిర్ణేతలు. ఓటుహక్కే వారి చేతిలోని శక్తివంతమైన ఆయుధం. ఈ విషయం పాలకులు గుర్తించాలి.ప్రజలకు మేలు చేసేవిధంగా పాలన చేయాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

### చారిత్రక సంబంధాల బలోపేతం

జి20లోకి ఆఫ్రికన్ యూనియన్‌ని ఆహ్వానించి మూడో ప్రపంచ దేశాలపెద్దన్నగా భారత్ అవతరించింది.యాభై ఐదు దేశాల ఈ ఆఫ్రికన్ యూనియన్ చరిత్రలో గొప్ప ముందడుగు పడింది. ఆకలి చావులు కటిక పేదరికం అస్థిర ప్రభుత్వాలు ఉండి నిరంతరం ఏదో ఒక సమస్యతో బాధపడే ఆఫ్రికా జట్టుకు ఇది కొత్త ఊపిరి ఊదింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటు భారత్ యూరప్ ఆఫ్రికా దేశాలను కలుపుతూ నిర్మించనున్న కారిడార్ ద్వారా ఆఫ్రికాను కూడా అభివృద్ధిలో భాగం చేయొచ్చు.అంతేకాదు అవసరం అయితే నైరోబి చైనా ఉచ్చులో చిక్కుకోకుండా ఇండియా, ఆఫ్రికాకు కూడా ఏకానోమిక్ కారిడార్‌ని నిర్మించి భారత్ ఆఫ్రికా దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ మహాత్మగాంధీ నెల్సన్ మండేలామధ్య ఉన్న అనుబంధం గమనించదగ్గ విషయమే.

-భారత అవినాష్, జనగామ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నిద్రావస్థలో భద్రతా వ్యవస్థలు

**నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనే అనుమానాలు రాకమానవు.**

దామెర్ల సాయిబాబ

శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత శాంతిభద్రతలను కాపాడేందుకు అటు కేంద్రంకానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు, ఇస్తున్నారు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసమే కాదు భయభక్తులు ఉండాలి. ఆ భయభక్తులే శాంతిభద్రతలను కాపాడడంలో కీలకపాత్ర వహిస్తాయి.అవి సన్నగిల్లితే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, ఒకటేమిటి అన్నిరకాల నేరాలు పెరిగి అరాచకం ప్రబలిపోతుంది. ఇప్పుడు తాజాగా బుధవారం దేశ అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన వేదిక పార్లమెంటులో జరిగిన సంఘటన భద్రత డొల్లతనాన్ని బయటపెట్టింది. అత్యంత పటిష్టమైన భద్రతలో ఉన్న పార్లమెంటులోకి ప్రవేశించడమే కాదు ఏకంగా ఇద్దరు ఆగంతకులు సందర్శకుల గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకారు. వెంట తెచ్చుకున్న గ్యాస్ క్యాన్‌ల ద్వారా దట్టమైన పొగను సభలోకి వదలడంతో ఊహించని పరిణామంతో భయాందోళనకు గురైన పార్లమెంటు సభ్యులు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పలువురు పార్లమెంటు సభ్యులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.కొంతసేపు ఏం జరుగుతున్నదో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లోక్‌సభ జరుగుతుండగా ఒక ఆగంతకుడు సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకి ఎంపిలు కూర్చున్న బల్లలమీదుగా పరుగెడుతూ స్పీకర్ స్థానంవైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. మరొకపక్క ఇంకో ఆగంతకుడు గ్యాలరీ నుంచి సభలోకి దూకడంతో వారిని పట్టుకోవాలంటూ భద్రతా సిబ్బంది గట్టిగా కేకలు పెట్టారు. కొందరు ఎంపిలు, మరికొందరు భద్రతా సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఓ ఆగంతకుడు తన బూట్లలో ఉంచిన పొగ బాంబులను వదిలాడు. దట్టమైన రంగులపొగ పార్లమెంట్ హాల్‌ను అలుముకున్నది.ఏదిఏమైనా వారు విషవాయువులు తెచ్చివదిలి ఉంటే పరిస్థితి ఎలాఉండేదో, ఎంతటి దారుణం జరిగేదో ఊహించలేం. భారత పార్లమెంటు భవనం శత్రు దుర్భేధ్యంగా పటిష్టమైన అంచెలవారీ భద్రత కలిగి ఉంటుంది. ఈ భవనం ప్రజాస్వామ్య చిహ్నంగానేకాక ఎవరు ఏ పరిస్థితుల్లోనూ చొరబడలేని దుర్భేధ్యమైన కోటగా చెప్పుకుంటారు. రక్షణ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసులు పార్లమెంటు డ్యూటీలో సంబంధిత భద్రతా సంస్థల సమన్వయంతో ఎంతో పటిష్టమైన భద్రతా వలయంలోఉంటుంది. అత్యాధునిక సాంకేతిక సంప్రదాయబద్ధమైన చర్యలు బహుముఖ రక్షణ ఉండేలా భద్రతా వ్యవస్థను రూపొందించారు. అసలు ఆ భవనంవైపు ఇతరులు రాకుండా వ్యూహాత్మక ప్రాంతాల్లో టైర్ కిల్లర్ బలగాలు, రోడ్ బాక్సర్స్ మోహరించి ఉంటారు. చొరబాటుదారులకు అవకాశం లేకుండా విద్యుత్ కంచెలు ఉంటాయి. అడుగడుగునా తనిఖీలు ఉంటాయి.పార్లమెంటు భవనం వెలుపల మరో ఇద్దరు పొగగొట్టాలతో కలకలం రేపారు. మెటల్‌డిటెక్టర్లు, మూడంచెల తనిఖీలను దాటుకొని దుండగులు పార్లమెంటు భవనం లోపలికి రంగుల పొగ గొట్టాలను ఎలాతీసుకువచ్చారనేది చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించాలంటే ఒకరోజు ముందు అప్లికేషన్ చేసుకోవాల్సిఉంటుంది. ఒక్కో ఎంపికి రోజుకు ఇద్దరికి ఇస్తారు.అదేరోజు చేసుకుంటే ఒక్కరికి మాత్రమే అనుమతి ఇస్తారు.ఈ సందర్శకులు రిసెప్షన్ ద్వారా ప్రవేశించేటప్పుడు మెటల్‌డిటెక్టర్లతో క్షుణ్ణంగా పరిశీలించి

ఒక్క మాట

సెల్‌ఫోన్‌లు,తాళాలు,పర్సులు చివరకు దువ్వెనలు, చేతి రుమాళ్లు లాంటివి కూడా బయటపెట్టి లోపలికి పోవాల్సి ఉంటుంది.గ్యాలరీలోకి ప్రవేశించేటప్పుడు మళ్లీ తనిఖీలు ఉంటాయి.గ్యాలరీలో ప్రతివరుసకు చివరన భద్రతా సిబ్బంది కూర్చొని నిశ్చితంగా పరిశీలిస్తుంటారు. మొదటివరుసలో భద్రతా సిబ్బంది మాత్రమే కూర్చుంటారు.ఇంత పటిష్టమైన భద్రతా వ్యవస్థ అమలులోఉన్నా ఆగంతకులు అన్ని సెక్యూరిటీ పాయింట్లను దాటుకొని స్మోక్ కేన్‌లతో ఎంపిలు సమావేశమయ్యే హాలులోకి ఎలా ప్రవేశించగలిగారు?ఏ కోణంలో చూసినా ఇది భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఆగంతకులు చెప్తున్న మాటలు ఎంతవరకు వాస్తవాలో పోలీసులు ఇంకా తెలుసుకోవడం లేదు. పక్కా ప్రణాళికలతోనే ముందుగా రెక్కి జరిపి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నిందితులకు నాలుగేళ్లుగా ఒకరికొకరు పరిచయం ఉన్నట్లుగా చెబుతున్నారు. కొన్ని రోజుల ముందే పక్కా ప్రణాళిక రచించి ఇది ఒక వ్యూహం ప్రకారమే ఈ సంఘటనకు పాల్పడ్డారు. పార్లమెం టుపై దాడి జరగడం ఇది మొదటిసారి కాదు. 2001లో డిసెంబరు 13తేదీన పార్లమెంటుపైదాడి జరిగింది. అంతే కాదు 13వ తేదీలోగా పార్లమెంటు పునాదులు కదిలిస్తామని ఖలిస్థాన్ ఉగ్రవాది గురుపట్వన్‌సింగ్ పన్నూ ఈనెల ఐదున వీడియోరిలీజ్ చేశాడు. 2001లో పార్లమెంటుపై దాడిచేసిన అఫ్జల్‌గురు ఫొటోకూడా ఆ వీడియోలో కన్పిస్తుంది. ముందస్తుగా దాడిచేస్తామని ప్రకటించిన తర్వాత ఈ సంఘటన జరగడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. అంతేకాదు పార్లమెంటుపై 2001లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించిన కొద్దిసేపటికే ఈ సంఘటన చోటు చేసుకున్నది. ఇప్పుడే కాదు భద్రత విషయంలో డొల్లతనం బయటపడుతూనే ఉన్నది. గత యేడాది జనవరి మొదటి వారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడింది. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని బఠింతా విమానాశ్రయంలో దిగి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలాకు వెళ్లి ర్యాలీలో పాల్గొని ప్రసంగించాల్సింది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ఇరవైనిమిషాలు విమానాశ్రయంలోనే ప్రధాని వేచిచూశారు. వాతావరణం మెరుగుపడకపోవడంతో రోడ్డు మార్గంలోనే ర్యాలీ జరిగే ప్రాంతానికి వెళ్లాలని భావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు.ఆరాష్ట్ర డిజిపినుంచి రోడ్డు మార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానానికి మరో అరగంటలో చేరుకుంటారనగా ప్రధాని వాహనశ్రేణి ఒక వంతెనపై చేరుకున్న సమయంలో ఆకస్మాత్తుగా వందమంది రైతులు వచ్చి ఆ మార్గాన్ని దిగ్బంధించారు.ఎంతకీ పరిస్థితి మెరుగుపడక వారిని అడ్డుతొలగించే ప్రయత్నం సఫలంకాక ప్రధాని వెనుకకు తిరిగి విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి వచ్చేశారు. ఏదిఏమైనా సంఘటనాస్థలం నుంచి బఠింత విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని పంజాబ్ రాష్ట్ర అధికారులతో మాట్లాడు తూ విమానాశ్రయం వరకు ప్రాణాలతో తిరిగి రాగలిగాను. అందుకు ముఖ్యమంత్రికి తన తరఫున ధన్యవాదాలు తెల పాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏదిఏమైనా భద్రత విషయంలో అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా 22 యేళ్ల నాటి సంఘటన దృష్టిలో ఉంచుకొని లోపాలను సరి దిద్దుకుంటూ భద్రతావ్యవస్థను మరింత పటిష్టం చేసినట్టు చెప్పుకున్నారు. అంతేకాదు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శత్రుదుర్భేధ్యంగా నిర్మించిన భవనంలో కూడా ఇలాంటి తప్పులు పునరావృతం కావడం దురదృష్టకరం.డిసెంబరు 13వ తేదీన దాడులు చేస్తామని ఎంతో ముందుగా హెచ్చరించినా అప్రమత్తం కాకపోవడం, కనీస భద్రతాచర్యలు తీసుకోకపోవడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగాచెప్పొచ్చు. సంఘవ్యతిరేకశక్తులకదలికలను పసిగట్టాల్సిన నిఘా వ్యవస్థలు ఎంతటి నిద్రావస్థలో ఉన్నాయో ఈ సంఘటన తేటతెల్లం చేస్తున్నది. నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసు కుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యంచేసినా ప్రజాస్వా మ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనేఅనుమానాలు రాక మానవు. •

# సుప్రీం తీర్పుతో జమ్ముకశ్మీర్ ప్రజలకు ఊరట

బుగ్గన మధుసూదనరెడ్డి

ఇటీవల ఆర్టికల్ 370పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో కాశ్మీర్ ప్రజలకు ఎనలేని స్వేచ్ఛ వాయువులు లభించినట్లయింది. అంతేకాదు నరేంద్రమోడీ ప్రభుత్వం 2019లో తీసుకున్న ఈ అత్యంత సాహసోపేత నిర్ణయానికి డి.వై. చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముక్తకంఠంతో సమర్థించడంతో న్యాయస్థానం విలువ ఈ ప్రజాస్వామ్యంలో మరింతగా ఇనుమడించినట్లయింది. అంతేకాదు ఇదివరకే 1980ల నుంచి కూడా అక్కడ ప్రభుత్వపరంగా, ఇతరాత్ర జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జస్టిస్ కౌల్ కేంద్రానికి సిఫార్సు చేయడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అదేవిధంగా ఇప్పటికే అనేక విధాలుగా జమ్మూ కశ్మీర్ ప్రజలు ఎదుర్కొన్న దారుణ పరిస్థితులకు సుప్రీంకోర్టు వారు చలించిపోవడమే కాదు. వేర్పాటువాదం. మతిలేని మతోన్మాదం వల్ల కశ్మీర్ ప్రజల హృదయాలు ఎంతగా గాయపడ్డాయో సుప్రీంకోర్టు వారు అర్థం చేసుకొని మరీ ఎంతో మానవతా దృక్పథంతో ఇచ్చిన ఈ అత్యంత వివేకవంతమైన తీర్పు ఆ రాష్ట్ర ప్రజల పాలిట ఒక వరంగా చెప్పవచ్చు. అదే విధంగా ఈపాటికే కశ్మీర్‌లో జరగరాని నష్టం జరిగిపోయిందని, దేశ సమగ్రత, సార్వభౌమత్వమే ప్రమాదంలో పడి సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితులు తలెత్తాయని, విదేశీ చొరబాట్లను అరికట్టి దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు సైన్యం చేపట్టిన చర్యలతో పరిస్థితులు మరో మలుపు తీసుకున్నాయని, తర్వాత పరిణామాల్లో ఏకంగా ఆడ,మగ, చిన్న, పెద్ద అందరూ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, మూడు దశాబ్దాలు దాటినా నాటి అన్యాయాలను సరిదిద్దలేని దయనీయస్థితి కశ్మీర్ ప్రజలది అని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆవేదన వెల్లిబుచ్చిన తీరు ఎంతో ఆలోచించాల్సిన




విషయం. అంతేకాదు అక్కడి ప్రతికూల పరిస్థితులను చక్కదిద్దడంతోపాటు, కశ్మీర్ తాలూకు సామాజిక నిర్మాణానికి పునరుద్ధరించాల్సి ఉందని, తద్వారా కశ్మీరీలు సహనశీలత, పరస్పర గౌరవం, సహజీవనం సాగించేలా చూడాల్సిన బాధ్యత మన కేంద్ర ప్రభుత్వం వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉందని డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తమ అత్యంత అమూల్యమైన, వెలకట్టలేని సలహాను ఇవ్వడం అనేది ఎంతైనా అభినందనీయమైన విషయం.ఏదిఏమైన జమ్మూకాశ్మీర్ రాష్ట్ర విషయంలో కేంద్రం తీసుకున్న ఆ అమూల్యమైన నిర్ణయాన్ని సవాలు చేసేహక్కు అధికారం ఎవ్వరికిలేదని, స్వాతంత్ర్యానంతరం అది భారతదేశంలో సంపూర్ణంగా విలీనమై అంతర్భాగంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేయడంతోపాటు ఆర్టికల్ '1' ప్రకారమే గాక, ఆర్టికల్ 370ని చూసిన జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే అని దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం ఉండబోదని కుండబద్దలు కొట్టి చెప్పడం అనేది కశ్మీర్ ప్రజలకు ఒక గొప్ప ఊరటను కలిగించే శుభపరిణామం. ఏమైనా ఎంతో ముందుచూపుతో ప్రధాని నరేంద్రమోడీ ఐదేళ్ల క్రితం తీసుకున్న ఓ మహోన్నత నిర్ణయంతో జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొనడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి.దాంతో ఒకప్పుడు హింసను అనుభవించిన ప్రజలు ఇప్పుడు శాంతియుతంగా జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు దానికితోడు ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు వంటి పెద్దన్న రూపంలో ఒక చట్టబద్ధత ఏర్పడటంతో జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇప్పుడు తమ భూభాగంపై వారికి పూర్తి న్యాయబద్ధమైన హక్కు లభించినట్లయింది అనడటంలో ఎలాంటి సందేహం లేదు.ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రతి ఒక్కరు మానవతావాదులు సైతం జమ్మూకాశ్మీర్ ప్రజల జీవితాలు సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవాలి. భారతదేశ పౌరులందరి కర్తవ్యం, గురుతర బాధ్యత కూడా. •

# ఎన్నెన్నో హామీలు! ఏవీ ఆర్థిక వనరులు?

గుర్రం రాంమోహన్‌రెడ్డి

రోకాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు వాగ్దానాలకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పాత పథకాలు అమలు తలనొప్పిగా మారిన క్రమంలో కొత్తగా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా పలు అమలు చేయాలంటే అదనంగా నిధులు సమకూర్చుకోవల్సిన అవసరం ఉంటుంది. ఇప్పటికే 5.80 లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ 'ఆరు గ్యారంటీలతో పాటు పలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టింది.ఆరు గ్యారంటీలో 'మహాలక్ష్మి' రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసింది. మరో నాలుగు గ్యారంటీలతోపాటు,ఇచ్చిన హామీల అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి 50నుంచి 60 వేల కోట్లు అవసరం అవుతోందని అంచనా. ఇన్నివేల కోట్ల నిధుల సమీకరణ ఎలా సాధ్యం అవుతుంది. ప్రత్యామ్నాయ ఆర్థికవనరుల సమీకరణ ఎలా అన్నప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు శాఖలు ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, రవాణాశాఖ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలనుంచి ఆదాయం వస్తుంది.మిగత శాఖల నుంచి ఆదాయం వచ్చే అవకాశాలు చాలాతక్కువ.హామీలు అమలు చేయాలంటే అప్పులు తప్పవా? అన్న చర్చ సాగుతోంది. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి)కి ప్రతిరోజూ రూ.14 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం అమలు చేసి ఆర్.టి.సి బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో రోజుకు ఆర్‌టిసికి ఏడు కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. నెలకు 210 కోట్లు అంటే యేటా 2,500 నుంచి 3000 కోట్లు నష్టపోవలసి వస్తుంది. ఈ లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుందా లేదాఅన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మంచిదే. అయినప్పటికీ ఐదు లక్షల నుంచి 20లక్షలకు పెంచారు. గృహలక్ష్మి పథకం కింద 2500,పెన్షన్ నాలుగు వేలు,దివ్యాంగులకు ఆరువేలు వంటి గ్యారంటీల అమలుకు అదనపు ఆర్థికభారం పడుతుంది. లక్షలోపు రుణమాఫీ పథకం గతంలో 7800 కోట్లు ఖర్చు కాగా కాంగ్రెస్‌పార్టీ



రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రక టించడంతో 16 వేలకోట్లు అవసరం అవుతోంది.రైతుబంధు పథకం అమలు చేసి ఎకరానికి 15వేలు ఇస్తే దాదాపు 22వేల కోట్లు నిధులు ఖర్చుచేయాల్సి ఉంటుంది. 48లక్షల పెన్షన్లు చెల్లించాలంటే 22వేల కోట్లు ఖర్చు అవుతోంది. 97 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కు రూ.500 సిలెండర్ ఇవ్వాలంటే ఆరువేల కోట్లు, ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వా లంటే మూడువేల కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. 18 సంవత్సరాలు పై ఉన్న అమ్మాయిలకు ల్యాప్‌టాప్‌లు రెండువేల కోట్లు ప్రతి మహిళలకు రూ.2500 ఇవ్వాలంటే కనీసంగా 20వేల కోట్ల ఖర్చుఅయ్యే అవకాశం ఉంది. ఇంటి స్థలంఉంటే ఐదు లక్షలు, ప్రతిఒక్కరికి రూ.10లక్షల ఇన్సూ రెన్స్ అమ్మాయి పెళ్లికితులం బంగారం,వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్, రైతులకు మూడు లక్షలు వడ్డీలేని రుణాలు, వ్యవసాయ కూలీలకు, ఆటో డ్రైవర్లకు యేడాదికి రూ.12వేలు, అంగన్‌వాడీలకు నెలకువేతనం రూ.16వేలకు పెంపు, రేషన్ డీలర్లకు రూ.5వేలు గౌరవ వేతనంతోపాటు చిన్నచితక పథకాలను అమలు చేయాలంటే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ గుదిబండగా మారనున్నది. సాగునీటి ప్రాజెక్టులు, నిర్మాణం ప్రభుత్వానికి సవాల్‌గా మారనున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రెండువేల నుంచి రూ.3వేల కోట్లు ఉన్నాయి.రైతుభీమా,గొర్రెల పంపిణీ,రేషన్ బియ్యం పంపిణీవంటి పలు ఉచిత పథకాలు అమలు కావాలంటే భారీగా నిధులుఅన్వేషణ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ప్రతినెల రాష్ట్రప్రభుత్వం నిర్వహించడానికి ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్‌దారులకు పెన్షన్ చెల్లించాలంటే కనీసంగా రూ.25వేల కోట్లు అవసరంఅవుతుంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడం,ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు చేపట్టాలంటే ఆర్థికంగా ప్రభుత్వానికి భారమే. ఇప్పటివరకు ఉన్న ఐదులక్షల 80వేల కోట్లఅప్పుకు 12వేల కోట్లువడ్డీ చెల్లించాల్సిఉంటుంది.ప్రభుత్వం వేసే ప్రతిఅడుగు ఆర్థిక వనరులతో కూడుకున్నది.వేలకోట్ల రూపాయలు సమీకరించుకొని సర్కారును నడపాలంటే పెద్ద సవాల్.పాత, కొత్త పథకాలు అమలుచేయాలంటే అప్పులు చేయక తప్పే మార్గం ప్రభుత్వానికి కనిపించే పరిస్థితి లేదు. •

# గాంధీ విగ్రహం వద్ద 'ఇండియా' కూటమినేతల నిరసన



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పార్లమెంటులో విపక్ష కూటమి ఇండియా భాగస్వామ్య పార్టీలనాయకులు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందురోజు 14 మంది ఎంపిలను సస్పెండ్‌చేయడంపై అధికారపక్షం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజ్యసభనుంచి సస్పెండ్ అయిన టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రయిన్ మౌనదీక్ష నిర్వహించారు. లోక్‌సభలో 13 మంది ఎంపిలలో కాంగ్రెస్, డిఎంకె కణిమోజిలు కూడా వారిలో ఉన్నారు. ఒబ్రెయిన్ ఈ నిరసనప్రదర్శనలో తాను మౌనదీక్షలో ఉన్నానన్న ప్రకటన ఉన్న టీషర్టును ధరించి విపక్ష ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీసైతం దీక్షకు మద్దతుపలికారు. సస్పెండ్ అయిన ఎంపిలు ప్లకార్డులుధరించి లోక్‌సభలో స్వేచ్ఛగా మాట్లాడుతున్నందుకే తమను సస్పెండ్‌చేసారని, నిందితుడయిన బిజెపి ఎంపి మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఎంపి ప్రతాప్ సింహాపై కఠిన చర్యలు తీసుకోవాలని, చొరబాటుదారులకు ఆయనే విజిటర్‌పాస్‌లు ఇచ్చారని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న ఎంపిలు వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. సస్పెన్షన్, బహిష్కరించడం ఈ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని, గతవారంలో మహువా మొయిత్రాను బహిష్కరించారని, ఈ వారంలో బిజెపి ఎంపి జారీచేసిన పాస్‌లతో చొరబాటుదారులు లోక్‌సభలోకి ప్రవేశిస్తే ఆయన్ను స్వేచ్ఛగా వదిలారని, తనతోపాటు తన సహచరులను మాత్రం సస్పెండ్ చేసారని దేశ ప్రజల వాణి వినిపించినందుకే తమను సస్పెండ్ చేసారన్నారు. కేవలం హోం మంత్రి, ప్రధానమంత్రి మాత్రమే లోక్‌సభలో మాట్లాడుతున్నారని ఎంపిల్లో ఒకరయిన హిబి ఏడెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపిలు టిఎన్ ప్రతాపన్, హిబి ఈడెన్, జ్యోతిమణి రమ్యహరిదాస్, డీన్ కురియకోస్, వికె శ్రీకందన్, బెన్ని బెహనన్, మహనమద్ జావైద్, మాణిక్క ఠాగోర్, సిపిఎం ఎంపి పిఆర్‌నటరాజన్, ఎస్ వెంకటేశన్, డిఎంకె కణిమోజి, సిపిఐ కె సుబ్బరాయన్‌లు లోక్‌సభనుంచి సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ సస్పెండ్ కాగా ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ప్రతిపాదించారు.

# పారాబోలిక్ డ్రగ్స్‌పై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ ఎన్సీఆర్, పంజాబ్‌లలోని కనీసం 12కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఛండీఘర్ కేంద్రంగా ఉన్న ఒక ఫార్మా కంపెనీ, ప్రమోటర్లు బ్యాంకును మోసం చేసారన్న అభియోగాలపై ఈ దాడులు సోదాలు నిర్వహించారు. మొదటిసారిగా ఈ మందుల కంపెనీ పారాబోలిక్‌డ్రగ్స్ పై గత అక్టోబరులో కూడా సోదాలునిర్వహించారు. కేంద్ర ఏజెన్సీ అధికారులు ఈ కంపెనీ ప్రమోటర్లు వినీత్‌గుప్తా, ప్రణవ్ గుప్తాలతోపాటు సహ వ్యవస్థాపకులు సోనేపట్‌కు చెందిన అశోకా యూనివరిసటీ, సిఎ సుర్జీత్‌కుమార్ బన్సాల్‌లను కూడా అవినీతినిరోధక చట్టం పరిధిలో అరెస్టులు చేసారు. గుప్తాలు 2022లోనే అశోక యూనివర్సిటీనుంచి వైదొలిగారు. సిబిఐ అధికారులు గుప్తాలపై కేసునమోదుచేయడంతో వీరు అశోక బోర్డునుంచి వైదొలిగారు. 2021 సంవత్సరంలో ఒక బ్యాంకురుణం ఎగ్గొట్టారన్న అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 1626 కోట్లకు సంబంధించి ఈకేసు ఇప్పటికీ నడుస్తోంది. అంతేకాకుండా ఈడీ అధికారులు మనీలాండరింగ్‌కేసును గత ఏడాది జనవరిలోనే నమోదు చేసారు. తీసుకున్న రుణాలను స్థిరాస్తులుగా మార్చారని, అంతేకాకుండా ఇతరప్రయోజనాలకు బదలీచేసారని, గ్రూప్‌కంపెనీలు వేదికగా పలు చోట్లకు బదలాయింపు చేసినట్లు ఈడీ ఆరోపించింది. డొల్లకంపెనీలు సాయంతఎఓ ప్రాథమిక సెక్యూరిటీలను అక్రమపద్ధతుల్లో పెంచి చూపించారని, దీనివల్ల బ్యాంకులను కూడా మోసం చేసారన్నారు. పారాబోలిక్‌డ్రగ్స్ బోగస్, అక్రమ గూడ్స్ ఇన్వాయిస్‌లను రూపొందించి డొల్లకంపెనీలనుంచి ఎంట్రీలు చూపించినట్లు ఏజెన్సీ వివరించింది. వారి అక్రమకార్యకలాపాలు, బోగస్ పద్ధతుల్లో నిధుల బదలాయింపువల్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బానయంకర్ల కూటమికి 1626.7 కోట్ల నష్టం వచ్చిందని సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసునమోదు చేసింది. ఈ అంశాలను కోర్టుకు తన అభియోగ పత్రంలో కూడా చూపించింది.



# ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్‌డౌన్

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్, డిసెంబరు 15:** గాజాలో గత రెండు నెలలుగా ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతోమంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం తాము నివసిస్తున్న నివాసాలను వదిలేసి ప్రాణభయంతో వలస వెళ్లారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహును అగ్రరాజ్యాధినేత జోబైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్యసహా అంతర్జాతీయ మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా గాజాలో విచక్షణారహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు.



అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన విమర్శించారు. గత అక్టోబరు 7వ తేదీ నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియన్లను రక్షించే ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కకూడా అతను అంగీకరించారు.

'నెతన్యాహు నాకు మంచి మిత్రుడు..కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది..ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుతం అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని అంశాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకోడాదని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన కేబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్‌గ్విర్ ఎంతవరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను..ఆయనతో ఇప్పటికే పలుసార్లు మాట్లాడాను ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది.. కానీ, గాజాలో విచక్షణారహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోడం మొదలైంది' అని వ్యాఖ్యానించారు.


అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జోబైడెన్, నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్రసముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమదేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోకపోతే తామే రంగలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 18,400 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ఎక్కువ మంది పౌరులే ఉన్నారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# మోడీకి 14 దేశాల అత్యున్నత జాతీయ పురస్కారాలు



**న్యూఢిల్లీ,డిసెంబరు15:** ప్రధాని మోడీకి 2014 నుంచి ఇప్పటి వరకు 14 దేశాలు అత్యున్నత జాతీయ పురస్కారాలను అందజేశాయని విదేశీ వ్యవహారాల మంత్రి వి. మురళీధరన్ వెల్లడించారు. 2018లో అత్యున్నత పర్యావరణ అవార్డును మోడీకి ఐక్యరాజ్యసమితి ప్రధానం చేసిందని గుర్తు చేశారు. ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి రాజ్యసభకు వీటి వివరాలను తెలిపారు. ప్రపంచ స్థాయి, ద్వైపాక్షిక అంశాల్లో మోడీ చూపిన రాజనీతిజ్ఞత, నాయకత్వ పటిమకు గుర్తింపుకు ఆయా పురస్కారాలు లభించాయన్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికుల స్థానంలో భారతీయ కార్మికులను నియమించే విషయాన్ని ఆ దేశంతో చర్చించలేదని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ దేశంలో చర్చించలేదని విదేశీవ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానమిచ్చారు. హమాస్‌తో ఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని నిర్మాణ రంగం దాదాపు లక్ష మంది కార్మికులను నియమించుకోవాలని భావిస్తోందని, దీనికిగాను భారతీయ కార్మికులవైపు ఆ దేశం చూస్తోందని వార్తలు వచ్చాయి. విమానాల్లో రేడియో అల్టీమీటర్లకు 5జీ నెట్‌వర్క్‌తో అంతరాయాలు ఏర్పడే అవకాశముందని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు వెల్లడించింది.అయితే, ఈప్రభావం అంచనా వేసేందుకు దేశీయంగా తాము ఎలాంటి అధ్యయనం చేయలేదని స్పష్టం చేసింది. ఇతర దేశాల అధ్యయనాలు, తీసుకొన్న చర్యలను విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) అధ్యయనం చేసినట్లు ఈ శాఖ సహాయ మంత్రి వికెసింగ్ తెలిపారు. అమెరికా అధికారులు గత అయిదేళ్లలో భారత్‌నుంచి 2,00,760 మంది అక్రమ వలసదారులను ఎదుర్కొన్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వి. మురళీధరన్ పార్లమెంటుకు తెలిపారు. అమెరికా ఆర్థిక సంవత్సరం 2022-23లో అత్యధికంగా 96,917 కేసులు ఇలాంటివి నమోదైనట్లు వెల్లడించారు. యూఎస్ సరిహద్దు దాటుతూ ప్రాణాలు కోల్పోయిన భారతీయుల వివరాలు అందుబాటులో లేవన్నారు.

# 'ప్లాన్-బి 'రచించి ఆధారాలు తగలబెట్టి!



**న్యూఢిల్లీ,డిసెంబరు15:** పార్లమెంటు అలజడిలో పాల్గొన వారితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్,కైలాశ్ మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్ట్ చేసింది.పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటికే ఐదుగురుకాగా ..కీలక నిందితుడిగా భావిస్తున్న లలిత్ ఝూ రాత్రి పోలీసులకు లొంగిపోయాడు. ఇదే సమయంలో వీరితో సంబంధమున్న కైలాశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసుల విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేశారు.లలిత్ ఝూతోపాటు ఈ ఇద్దరిని వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తాము పన్నిన ప్లాన్ విఫలమైతే..ప్రత్నామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝూ దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఒరిజనల్ ప్లాన్ ప్రకారం నీలం..అమోల్‌లు పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒకవేళ ఇది సాధ్యం కాని పక్షంలో ప్లాన్-బి ప్రకారం మహేశ్.కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగగొట్టాలను తెరచి ఆందోళన చేయాలని భావించారట. అయితే గుర్‌గ్రాంలో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్,కైలశ్‌లు చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్,శిందేలే ఈ ప్లాన్ అమలు చేయాలని చెప్పేశారు. పార్లమెంటులో అలజడి సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టయ్యారు. వీరితో సంబంధమున్న మహేశ్ కైలశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. వీరంతా సోషల్ మీడియాలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ అజాద్ భగత్ సింగ్ గ్రూపుకుచెందినవారు కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు.



# ఎంపి ధీరజ్‌సాహు ఇంటిలో ఆభరణాల స్వాధీనంపై ఐటి నజర్

## అధునాతన జియో సర్విలెన్స్ పరికరాల సాయంతో మాళిగల గుర్తింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఒడిశా డిస్టిలరీ కంపెనీల యజమాని ధీరజ్‌సాహు ఆఫీసు,ఇల్లు, ఇతర కార్యాలయాలనుంచి ఇప్పటివరకూ 353.5కోట్లు స్వాధీనంచేసుకున్న ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఇపుడు బంగారు ఆభరణాలను గుర్తించేందుకు హైటెక్ ఆధునిక పరికరాలను ఉపయోగిస్తున్నారు. బంగారం ఇతర ఆభరణాలను నేలమాళిగలో ఉంచినట్లు ఐటి ఆధికారులు అనుమానిస్తున్నారు. ఐటి బృందాలు జియో నిఘా వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. సాహు ఇంటిపరిసరాల్లో భూమిలో దాచిన వీటిని గుర్తించేందుకు ఇవి సులువుగా ఉపకరిస్తాయని అధికారుల విశ్వాసం. జార్ఖండ్‌లోని రాంచి, లోహార్‌దాగాల్లో ఐటి అధికారులు ప్రస్తుతం దాడులు చేస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ ఐటి అధికారులు సోదాలు ప్రారంభించారు. పన్ను ఎగవేత, రికార్డుల్లోకి లెక్కలు రాకుండా అక్రమపద్ధతులు అవలంభించారని చెపుతున్నారు. బౌద్ డిస్టిలరీలునుంచి భారీ ఎత్తున నగదు నిల్వలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపి కావడంతో బిజెపికి పెద్ద విమర్శనాస్త్రంగా లభించింది. ప్రధానమంత్రి మోడీ స్వయంగా వ్యాఖ్యానిస్తూ ప్రజలను దోపిడీచేసిన ప్రతి పైసా కూడా తిరిగి రాబడతామని లెక్కలు తేలుస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ధీరజ్ సాహు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉంది.



# గాజా ఆపరేషన్ తీవ్రత తగ్గించండి..

## ఇజ్రాయెల్‌ను కోరిన అమెరికా

**జెరూసలెం, డిసెంబరు 15:** గాజా ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలని ఇజ్రాయెల్‌ను ఇటీవల అమెరికా కోరినట్లు తెలిసింది. అదే సమయంలో పౌరుల భద్రత విషయంలో మరింత శ్రద్ధ చూపాలని సూచించినట్లు తెలిసింది. ఇటీవల అమెరికా జాతీయ భనరదతా సలహాదారు జాక్ సలీవాన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన విషయాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పౌరుల ప్రాణాలు కాపాడడంపై దృష్టిపెట్టాలని తాను కోరుకుంటున్నట్లు వారికి చెప్పాను' అని బైడెన్ ఇటీవల వాషింగ్టన్‌లో వెల్లడించారు. మరోవైపు శ్వేతసౌధం కూడా ఈ విషయంపై స్పందించింది. 'సమీప భవిష్యత్తులో ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలన్న అమెరికా విజ్ఞప్తిపై చర్చించేందుకు సలీవాన్ ఇజ్రాయెల్‌కు వెళ్లారు. దీనికి సంబంధించిన గడువు అయితే ఏమీ లేదు. ఈ అభ్యర్థనకు సంబంధించిన వాషింగ్టన్ ఎలాంటి షరతులను విధించలేదు. కానీ ప్రస్తుత ఆపరేషన్‌పై మాత్రం సలీవాన్ ఇజ్రాయెల్‌ను కఠిన ప్రశ్నలు అడిగారు. ఈ యుద్ధం త్వరగా ఆగిపోవాలని మేము అనుకొంటున్నాం. హమాస్ వెనక్కి తగ్గినా, ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగిపోదు. హమాస్‌ను పూర్తిగా నాశనం చేస్తారు' అని శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ పేర్కొన్నారు. యూదు సంస్థలపై దాడులకు కుట్రపన్నారన్న అనుమానంతో ఐరోపా దేశాల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో నలుగురికి హమాస్‌తో సంబంధాలున్నట్లు తేలింది. వీరిలో ముగ్గుర్ని బెర్లిన్‌లో, ఒకరిని నెదర్లాండ్స్‌లో అరెస్టు చేశారు.ఇక జర్మనీలో అరెస్టైన వారు ఉగ్రదాడికి ఇప్పటికే సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరిని లెబనాన్‌లోని హమాస్ నాయకులు పంపించినట్లు సమాచారం.

# రాజస్థాన్ సిఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణం

## పక్కపక్కనే విరోధులు!

**జైపూర్, డిసెంబరు 15:** రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి ఆల్బర్ట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సీనియర్ నేత వసుంధర రాజే తదితరులు హాజరయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో బిజెపి అధికారంలోకి వచ్చింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ సిఎంగా ఎంపికయ్యారు. ఇక దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలు డిప్యూటీ సిఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సిఎం అశోక్ గహ్లోత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.



రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే గహ్లోత్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకా వత్‌లు పక్కపక్కనే కూర్చోవడం విశేషం. సంజీవని కుంభకోణంలో షెకావత్ హస్తం ఉందంటూ గహ్లోత్ అనేక సందర్భాల్లో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గహ్లోత్‌పై ఢిల్లీ కోర్టులో షెకావత్ పరువు నష్టం దావా కూడా వేశారు. ఈ క్రమంలోనే కొత్త సిఎం ప్రమాణ స్వీకార సమయంలో వీరు మాట్లాడుకొంటూ కనిపించారు.

# బీజింగ్ సబర్బన్‌లో రైళ్లు ఢీ 515 మందికి తీవ్రగాయాలు



**బీజింగ్, డిసెంబరు 15:** చైనారాజధాని బీజింగ్ సబర్బన్‌లో రెండు సబ్‌వే రైళ్లు ఢీకొనడంతో 515 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 102 మంది పక్కటెముకలు కూడా విరిగిపోయినట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం బీజింగ్‌లోని పర్వతశ్రేణులప్రాంతంలో పెద్ద ఎత్తునమంచుకురవడంతో అటుగా వస్తున్న సబ్‌వే రైళ్లు వెలుతురులేక ఢీకొన్నట్లు ప్రాతమికంగా తేలింది. సబ్‌వే సిస్టమ్ చాంగ్‌పింగ్‌లైన్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందువెళుతున్న రైలు ట్రాక్‌పైనుంచి స్లిప్ అయి ఆటోమేటిక్ బ్రేకింగ్‌లోకి వెళ్లిపోయింది. అదే దిశగా వెనుక నుంచి వస్తున్న రైలు ఒకటి దిగువప్రాంతానికి వెళ్లేందుకు దూసపుకువచ్చింది. సరైన సమ యంలో బ్రేక్ వేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని సిటీ రవాణా అధికారిక సంస్థ ప్రకటిం చింది. అత్యవసర వైద్యసిబ్బంది, పోలీసులు, రవాణా అధికారులు వెంటనే ఆప్రాంతానికి చేరు కుని రాత్రి 11 గంటలకల్లా అందరు ప్రయా ణీకు లను తరలించారు. 25 మంది ప్రయాణీ కులను ఇన్‌పేషెంట్లుగా ఉంచారు. మరో 27 మందిని కూడా పరిశీలనలో ఉంచినట్లు తెలు స్తోంది. విపరీతంగా మంచుకురుస్తుండటంతో పాఠశాల లకు సైతం శెలవులు ప్రకటించారు. కొన్ని సబ ర్బన్ రైళ్లను కూడా రద్దుచేసారు. ఐసుతో కూడు కున్న రోడ్లపై ఎక్కువ హెచ్చరికలు చేసారు. భారీ ఎత్తున చలి, మంచుకురుస్తుండటంతో మైనస్ 11 డిగ్రీల సెంటిగ్రేడ్‌లోకి వెళ్లిపోయింది.

# కోర్టు ఆవరణలోనే హత్యకేసు నిందితుడి కాల్చివేత




**పాట్నా, డిసెంబరు 15:** పాట్నాలోని కోర్టు కాంప్లెక్స్‌లో కోర్టుకు హాజరయిన ఒక హత్యకేసులో నిందితుడిని ఇద్దరు ఆగంతకులు కాల్చి హత్య చేసారు. అభిషేక్‌కుమార్ అలియాస్ ఛోటే సర్కార్‌పై కొన్ని హత్యకేసులు నమోదయ్యాయి. వీటితోపాటు మరికొన్ని ఇతర కేసులు కూడా ఉన్నాయి. పాట్నాలోని బేయూర్‌జైలులో ప్రస్తుతం విచారణ ఖైదీగా ఉన్నాడు. ఆతడిని కోర్టుకు తీసుకువచ్చేక్రమంలోనే హత్యకు గురయినట్లు పోలీసులు తెలిపారు. దానాపూర్ కోర్టుకు తీసుకు వచ్చిన సమయంలోనే ఇద్దరు వ్యక్తులు ఆతనిపై దాడిచేసారు. అక్కడికక్కడే నిందితుడు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా దాడిచేసిన వారిని కూడా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఎవరు ఈ హత్యకు ప్రేరేపించారు. ఇద్దరు ఆగంతకులను ఎవరు పంపించారన్న సమాచారం వారినుంచి రాబడుతున్నారు. అంతేకాకుండా ఛోటేసర్కార్ హత్యకు అసలు కారణం కూడా వారినుంచి రాబట్టాలని ఆదేశించినట్లు పాట్నా వెస్ట్ సూపరిటెండెంట్ రాజేష్ కుమార్ తెలిపారు.

కాల్పులకు తెగబడిన ఇద్దరి పైనా పోలీసులు చాకచక్యంగా దాడిచేసి పట్టు కున్నారు. తర్వాత వారిని ఇతర పోలీసు బృందం లాఘవంగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆప్రాతంనుంచి నాలుగు బుల్లెట్ డొల్లలను కూడా స్వాధీనంచేసుకున్నారు. దాడి చేసిన వారు ముజఫర్‌పూర్‌కు చెందిన వారని ఎన్ని బుల్లెట్లను వినియోగించింది కూడా ఆరా తీస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# లైవ్‌లో మరో పుతిన్..రష్యా అధినేత షాక్!





**మాస్కో, డిసెంబరు 15:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఓ అనూహ్య అనుభవం ఎదురైంది. మాస్కోలో వార్షిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన్ను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, దాని వల్ల వచ్చే ప్రమాదాల గురించి ప్రశ్నించారు. ఆ ప్రశ్న అడిగింది అచ్చం పుతిన్ వలే ఉన్న మరో వ్యక్తి. లైవ్‌లో తనడబుల్‌ను చూడగానే రష్యా అధ్యక్షుడు అవాక్కయ్యారు. ఇంతకీ అదేలా సాధ్యమనుకుంటున్నారా? అదంతా కృత్రిమ మేధ మాయనండి! ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్‌నసతో అచ్చం పుతిన్ పోలిన ఓ కృత్రిమ వ్యక్తిని సృష్టించారు. ఎఐ పుతిన్ విలేకరుల సమావేశంలో రష్యా అధ్యక్షుడితో మాట్లాడారు. 'నేను సెయింట్ పీటర్స్ బర్గ్ స్టేట్ యూనివర్సిటీ విద్యార్థిని. మి మ్మల్ని ఓ ప్రశ్న అడగాలనుకుంటున్నా. మిమ్మల్ని పోలిన వ్యక్తులు చాలా మంది ఉన్నారన్నది నిజ మేనా? ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మన జీవి తాలకు ఎలాంటి ముప్పు ఉందనుకుంటున్నారు?' అని ఆ పుతిన్ డబుల్ ప్రశ్నించారు. ఆ ఏఐ మాయను చూసి ఒకింత ఆశ్చర్యపోయిన పుతిన్, కాసేపు మౌనంగా ఉన్నారు. ఆ తర్వాత రష్యా అధినేత మాట్లాడుతూ,' నన్ను పోలిన తొలి వ్యక్తివి నువ్వే. నువ్వు నాలాగే ఉండొచ్చు. నాలాగే మాటాడొచ్చు. కానీ అచ్చం నాలాగే ఉండే వ్యక్తి నాలాగే మాట్లాడే వ్యక్తి ఒకే ఒక్కరు ఉన్నారు. అది నేనే అని అన్నారు. అయితే అప్పటికే కొన్ని గంటల పాటు విలేకరుల సమావేశంలో ఉన్న పుతిన్, ఈ ప్రశ్నతో ఒకింత అసహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అచ్చం పుతిన్‌ను పోలిన వ్యక్తులు రష్యాలో చాలా మంది ఉన్నారని గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. రష్యా అధ్యక్షుడి అనారోగ్యాన్ని దాచిపెట్టేందుకు, చాలా బహిరంగ కార్యక్రమాల్లో ఆ నకిలీ పుతిన్‌లే పాల్గొంటారనే వదంతులున్నాయి. అయితే వీటిని క్రెమ్లిన్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత 24 యేళ్లుగా రష్యాను పాలిస్తూ, మరోమారు అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పోలీసులు శారీరక దృఢత్వం కలిగినప్పుడే ప్రజలకు మెరుగని సేవలు అందింపు : ఎస్పీ ప్రశాంతి



ప్రభాతవార్త-ఏలూరు : పోలీస్ సిబ్బంది ఎప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఉద్భోధించారు. శుక్రవారం ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆర్మడ్ రిజర్వ్ (ఏఆర్) సివిల్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు హెూం గార్డ్ లు ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శారీరకంగాను దృఢత్వం కలిగి ఉండడానికి వ్యాయామం, యోగ ప్రతి రోజు నిర్వహించడం వలన పోలీస్ సిబ్బంది ఆరోగ్యపరంగా దృఢంగా ఉండగలుగుతారన్నారు. సిబ్బంది ఆరోగ్య విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యపరమైనటువంటి విషయాలు గుర్తిస్తే వెంటనే జిల్లా పోలీస్ ఆరోగ్య కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మరియు హెూంగార్డులు పాల్గొన్నారు.

**- పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తాం :-**

జిల్లాలో పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకుని వస్తే ఆయా సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని ఎస్పీ మేరీ ప్రశాంతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలపై ప్రతి శుక్రవారం సిబ్బంది సంక్షేమ దివాస్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిబ్బందికి శాఖ పరమైనటువంటి అంశాలలో ఏదైనా సమస్యలు ఉంటే ప్రతి శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగే సంక్షేమ దివాస్ లో సిబ్బంది సమస్యలు తెలియ చేసిన వాటిపై సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రశాంతి సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు.



# ఉత్సాహంగా రామరాజు బర్త్ డే వేడుక

**- రాత్రి వరకు పండుగ వాతావరణం**

**- పోటెత్తిన అభిమానులు**







ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు జన్మదిన వేడుక అదుర్స్ అనిపించింది. శుక్రవారం ఆయన ఇంటి వద్ద జరిగిన జన్మదిన వేడుక ఓ పండుగ వాతావరణం లో జరిగింది. తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పదికి పది సార్లు కేకులు కట్ చేశారు. గజమాలలకు భారీ కేకులకు ఆయన ఇల్లు వేదికగా మారింది. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తో పాటు పలువురు పార్టీ ముఖ్యులు స్థానిక ప్రముఖులు పార్టీ రహితంగా అభిమానులు విచ్చేశారు. మిషన్ హై స్కూల్ రోడ్డు బ్లైండ్ స్కూల్ సెంటర్ ట్రాఫిక్ జామ్ ఏర్పడేలా అభిమానులు ముంచెత్తారు.

# ఎక్కడైనా పోలింగ్ కేంద్రం రెండు కిలోమీటర్ల లోపే



తాడేపల్లిగూడెం/తణుకు/ఆచంట: ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని తాడేపల్లిగూడెం, తణుకు, ఆచంట నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములు, రిసెప్షన్ సెంటర్లకు అనువైన భవనాలను తనిఖీ చేశారు. అలాగే మౌలిక వసతులపై సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారులకు దిశ దశ నిర్దేశించారు. ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవరాదని ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కార్యచరణ ప్రణాళికలు అమలు చేయుచున్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు ఉండే విధంగా ఏర్పాట్లు చేయడానికి అవసరమైన కేంద్రాలు గుర్తించడానికి ఈరోజు క్షేత్రస్థాయిలో జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో చెన్నయ్య, నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, నియోజకవర్గాల ఇఆర్వోలు ఆయా మండలాల తాహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు, చిరస్మరనీయుడు పొట్టి శ్రీరాములు

భీమవరం డిసెంబరు 15 ప్రభాతవార్త :ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, అవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూమన తెలుగు ప్రజల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అన్నారు, నేటి యువత పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న మద్రాసు నందు గురవయ్య మరియు మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారన్నారు.



# పేద కుటుంబ అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ముదినేపల్లి డిసెంబర్ 15( ప్రభాతవార్త). మండలంలోని ముదినేపల్లి కి చెందిన మురారి కొండ(43) అనే ముఠామేస్త్రి అనారోగ్య కారణంతో మంగళవారం రాత్రి మృతిచెందగా స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోజ్ కుమార్ కుమార్తె వివేకానంద ఐకాన్ అవార్డు గ్రహీత వైద్య విద్యార్థిని అమరావతి మాజీ బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పెద్ద కుటుంబానికి చెందిన మురారి కొండ అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి పేద ప్రజల పట్ల కోరుకున్నటువంటి దాతృత్వాన్ని మరోసారి మండల ప్రజలకు తెలియపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్క పేదవాడైన జీవనశైలి చివరి రోజులలో ఇటువంటి ఇబ్బందులు పడినటువంటి వ్యక్తులు తమ దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా చిన్నారి వైష్ణవి చేస్తున్నటువంటి సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన తెలియజేశారు.



# రెండు రోజులపాటు కవి సమ్మేళనం

## - శ్రీ శ్రీ కళావేదిక నిర్వహణ



తాడేపల్లిగూడెం ప్రభాతవార్త : డా. కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం లో ఈ నెల 16,17 రెండు రోజుల పాటూ నిర్వహించిన తలపెట్టిన కవి సమ్మేళనం కి సంబందించిన పోస్టర్ ను సిరిపురం లో సాహితీ వేత్త డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు భాష కోసం శ్రీశ్రీ కళావేదిక చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కవులకు ఆదరణ ఉంటే తెలుగు భాష సజీవంగా ఉంటుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా లోనూ విరివిగా సాహిత్య సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మూలానా ఎందరో కళాకారులను ఆ సంస్థ ప్రోత్సాహిస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమం లో శ్రేశ్రీ కళా వేదిక విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు సత్తివాడ శ్రీకాంత్ ప్రముఖ సంఘ సేవకులు బాబయ్య, ఇమంది నందకిషోర్ పాల్గొన్నారు.

# ఆగిన ఉపాధ్యాయ గుండె గొంతుక

**- కుప్పకూలిన ఉద్యమ సూరీడు**

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సాబ్జి దుర్మరణం**

**- చెరుకు వాడ వద్ద ఢీ కొట్టిన కారు**

**- సాబ్జి... స్పాట్ డెడ్**







ఉండి. డిసెంబర్15. ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సా బ్జి (56) 216 జాతీయ రహదారిపై ఉండి మండలం చెరుకువాడ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడకక్కడే మృతి చెందారు. సా బ్జి కి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భీమవరం నుండి ఆకివీడు వెళుతున్న కారు ఏలూరు నుండి భీమవరం వైపు వస్తున్న సా బ్జి కారును బలంగా ఎదురెదురుగా ఢీకొట్టటంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సా బ్జీ అక్కడే మృతి చెందగా, సా బ్జీ పి.ఏ, గన్మెన్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు, యుటిఎఫ్ సంఘం నాయకులు ,సిపిఎం నాయకులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సా బ్జీ భౌతిక గాయాన్ని భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పీ.ఏ, గన్మెన్ ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సా బ్జి ఏలూరులోని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె నిరసన దీక్షకు సంఘీభావం తెలిపి భీమవరంలోని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె నిరసన దీక్షకు సంఘీభావం తెలిపేందుకు ఏలూరు నుండి భీమవరం వైపు 216 జాతీయ రహదారిపై కారులో వస్తుండగా చెరుకువాడ వచ్చేసరికి భీమవరం నుండి ఆకివీడు వెళుతున్న కారు పంచర్ కావడంతో అదుపుతప్పి రెండు కార్లు ఎదురెదురుగా బలంగా ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో సబ్జి అక్కడికక్కడే మృతి చెందారు. సబ్జి మృతదేహానికి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేస్తున్నారు.

**సా బ్జి భౌతిక గాయానికి ప్రముఖుల నివాళులు...**

టీచర్ ఎమ్మెల్సీ సా బ్జీ మరణ వార్త విన్న పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, అదనపు కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఉప్పాడ రవిప్రకాష్, సిపిఎం జిల్లా కార్యదర్శి బి. బలరాం టీచర్ యూనియన్ సంఘ నాయకులు సబ్జీ భౌతిక గాయానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**అంచులంచులుగా ఎదిగిన షేక్ సబ్జి...**

షేక్ సాబ్జి ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ





# భూహక్కు చట్టం కాదది.... భూబకాసుర చట్టం చట్టం రద్దు కోరుతూ లాయర్లు ర్యాలీ

నరసాపురం, డిశెంబర్..15: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వారం నాడు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం వారు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విధులు బహిష్కరణ మరో వారం రోజులు పొడిగించినట్లు కార్యదర్శి ఆర్ జి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం నాయకులు రంపా పుల్లాజీ,కురెళ్ళ సోమశేఖర్,దొంగ సుభాష్ బాబు మాట్లాడుతూ భూ హక్కుల చట్టాన్ని అమలు చేస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 512ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే భూ హక్కుల నిర్ధారణ కోసం పలు చట్టాలు అమలు లో ఉన్నాయన్నారు..ఈ చట్టం ద్వారా భూ వివాదాల పరిష్కారంలో సివిల్ కోర్టుల పరిధిని తగ్గించడం తగదని వారు అన్నారు. దీనివల్ల భూ హక్కు దారులకు నష్టం జరుగుతుందన్నారు.. అందువల్ల ఈ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు మాట్లాడుతూ టైటిలింగ్ చట్టం అమలు జరిగితే భూ సమస్యలు లక్షలాదిగా పెరుగుపోతాయని ఉన్న భూమికి చేతిలో ఉండే పత్రాలుకు సంబంధం లేకుండా పోతుంది అన్నారు. ఇప్పటికే రెవెన్యూ లీలలతో రైతులు ఎన్నో అగచాట్లు పడుతున్నారని భూ విస్తీర్ణానికి దగ్గరున్న దస్తావేజుకి చేసే మ్యుట్యుయేషన్కు పొంతన ఉండడం లేదన్నారు ప్రతి గ్రామంలోనూ వందలాదిగా ఈ సమస్యలు పెరుగుపోయి ఉన్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు ఇప్పటికే స్పందనలో వచ్చే సమస్యలు 75% రెవెన్యూ శాఖ వేనని ఈ కొత్త చట్టం వల్ల రెవెన్యూ శాఖకు ఊపిరాడని రైతులకు న్యాయం జరగదు అన్నారు సివిల్ చట్టాల పరిధిని మింగేసే శక్తి రాజ్యాంగాన్ని అనుసరించి ఏ ఒక్కరికి లేదన్నారు. భూ హక్కులు వ్యక్తి స్వేచ్ఛ లాంటివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంఘ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, కార్యదర్శి ఆర్.జి.కుమార్, సీనియర్ న్యాయవాదులు న రిపల్లి రామ సత్తెయ్య, పోలిశెట్టి రఘురామారావు, పోలిశెట్టి బాబ్జీ, గన్నాబత్తుల వల్లభరావు,విన్నా సూర్య ప్రకాష్, చేగొండి బాలాజీ, పుప్పాల వెంకట కృష్ణారావు,జె.సైమన్ విజయ కుమార్, కొత్తపల్లి రమేష్,నెక్కంటి క్రాంతి కుమార్, దొంగ నరసింహరాజు,చల్లా జ్యోతి, కె.శిరీష, కంభాల స్వర్ణ, డి.ఛాముండేశ్వరి,కురెళ్ళ అన్నపూర్ణ, పులపర్తి హర్షవర్ధన్, గోడి సత్యనారాయణ, గన్నాబత్తుల శివాజీ చక్రవర్తి బళ్ళ శ్రీహరి కె.అమరేశ్వర రావు, ఎం.ఎస్.వి.రమణ, మిరియాల కొండలరావు, జి.ప్రవీణ్, నక్కా ఆనంద్ బాబు, బోడపాటి నారాయణ స్వామి, మేడపాటి గంగాధర రెడ్డి, చెన్నూరి వెంకటేశ్వరరావు, ఆకుల సుబ్రహ్మణ్యం,కె.ఏసుబాబు,కోటిపల్లి శ్రీనివాస మూర్తి, మేడిది శ్రీమంత్,చెన్నాప్రగడ శ్రీరామ చంద్ర మూర్తి, వినోద్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం కోర్టు వీధి స్టీమర్ రోడ్డు మార్కెట్ ఏరియా రాయపేట సబ్ కలెక్టర్ కార్యాలయం రోడ్డు ప్రాంతాల్లో న్యాయవాదులు మహిళా న్యాయవాదులు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు.





# నాలుగో రోజుకు చేరిన అంగన్వాడీల

ఉండి .డిసెంబర్15. ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఉండి మండల అంగన[illegible] నిరసన దీక్షలు శుక్రవార నీ కి నాలుగో రోజుకు చేర[illegible]ంతెన గామరాజు సంఘీభావం తెలిపి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ[illegible] మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మాట తప్పారని విమర్శించారు. జగన్ మనస్తత్వం ఏరు దాటకముందు ఏరు మల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య అనే చందంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. అంగనవాడి ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అంగన్వాడీలు ఎం. చైతన్య, సిహెచ్. కుసుమ, ఎం. ఝాన్సీ, సుబ్బలక్ష్మి, మేరీ, సత్యవేణి, గోవిందు కుమారి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నిరసన దీక్ష శిబిరం నుండి ర్యాలీగా బయలుదేరి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు రాణి ,మేరీ, మరియమ్మ, ఎలీషా, మరియమ్మ, స్వర్ణకుమారి, బేబీ, హేమ, వాణి, ఎర్ర లక్ష్మి, బుద్ధన నాగమణి, లక్ష్మి, నాగమణి, సూర్య కుమారి, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



వేలేరుపాడు, డిసెంబర్ 14 ప్రభాత వార్త : పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు గారికి భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల సమితి ఆధ్వర్యంలో తుఫాను ప్రభావం వలన నష్టపోయిన ముంపు ప్రాంత రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను వలన మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం విధితమే. అదే తరుణంలో మండలంలోని పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న కోయిదా, కట్కూరు, నార్లవరం, తిరుమలపురం, తాట్కూర్ గొమ్ము, రేపాకగొమ్ము, రుద్రంకోట పంచాయతీలలో వరి మిర్చి మొక్కజొన్న మినుము కంది పత్తి తదితర పంటలు వేసిన రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఆయా ప్రాంతాలు ముంపుగా భావించి వారికి పంట నష్టపరిహారం ఇవ్వకుండా మానవద్దని విజ్ఞప్తి చేసారు.అలాగే ముంపులో లేని రామవరం, మేడేపల్లి పంచాయతీలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుని వ్యవసాయంలో రైతులు మళ్లీ నిలదొక్కుకునేలా ప్రభుత్వం అండగా ఉండాల్సిన అవశ్యకత ఉంది.లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి పంటలకు పెట్టుబడి పెట్టారు. ఊహించని అకాల వర్షం వలన ఆయా రైతుల సర్వం కోల్పోయారు. భూములుకు ప్యాకేజీ ఇచ్చామని, పంటలు వేసిన ప్రభుత్వానికి సంబంధం లేదని సాకుగా చెప్పకుండా నష్టపోయిన ప్రతి రైతుకు అన్ని విధాల సహాయం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాద్ర మధు తదితరులు ఉన్నారు

# ఇరగవరం లో టీడీపీ లో చేరికలు



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం కొత్తపాడు, కావలిపురం గ్రామాల నుంచి మండల పార్టీ అధ్యక్షులు గోపీశెట్టి రామకృష్ణ, కొత్తపాడు నాయకులు బొంతు శ్రీను, కావలిపురం నాయకులు గిరీష్ , మురళి , కావలిపురం గ్రామ సర్పంచ్ అప్పలస్వామి ఆధ్వర్యంలో పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు యువత అంతా చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందుగా వస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత భవిష్యత్తు ను పణంగా పెట్టి రాష్ట్రం ను గంజాయి రాష్ట్రంగా మార్చి జగన్మోహన్ రెడ్డి యువతను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఉద్యోగాలు లేక రాష్ట్రంలో యువత అంతా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న వ్యక్తి ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా యువత భవిష్యత్తును పణంగా పెట్టారన్నారు. చంద్రబాబు నాయుడు వస్తేనే యువత భవిష్యత్తు బాగుంటుందని ప్రతి ఒక్కరి నమ్ముతున్నారని అన్నారు .రాబోయే కాలంలో చంద్రబాబు నాయుడు ని మరల ముఖ్యమంత్రి అయ్యేలా యువత అంతా కూడా కృషి చేయాలని కోరారు. . ఈ కార్యక్రమంలో అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, కావలిపురం గ్రామ నాయకులు మెర్ల గిరీష్, వాసంశెట్టి మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో న్యాయవాదులు ఉరివేసుకొని నిరసన - సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నిడదవోలు డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : ప్రజానీకానికి నష్టం కలిగించి ప్రజలు మేధావులు న్యాయవాదులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న భూహక్కు చట్టం 27/23 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా బార్ అసోసియేషన్ పిలుపుమేరకు నిడదవోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు నిరసన దీక్ష నిర్వహిస్తున్న న్యాయవాదులు ఉరివేసుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మునగాల రవికుమార్ ఏఐఎల్ యు అధ్యక్షులు ఎండి మహబూబ్ చిట్టా రమేష్ దీక్షలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ**

ఈ దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కారింకి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, ఉషారాణి, షేక్ ఖాసిం సరిపల్లి రమణ తదితరులు శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## షైనింగ్ స్టార్స్ ప్లే స్కూల్లో బ్లూ డే సెలబ్రేషన్స్



నిడదవోలు డిసెంబర్ 15 (ప్రభాత వార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు లోని షైనింగ్ స్టార్స్ ప్లే స్కూల్ నందు బ్లూ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ పువ్వల రతీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు బ్లూ డ్రెస్ ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రంగుల యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సాబ్జీ మృతి తీరని లోటు



పెనుమంట్ర–ప్రభాతవార్త : తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, ఉమ్మడి జిల్లామాజి ఏపీటిఫ్ అధ్యక్షులు పాల ప్రసాద రావు విచారం వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కూడా అంగన్వాడి టీచర్ల చేస్తున్న పోరాటానికి మద్దతిచ్చి తిరిగి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అని అన్నారు. సాబ్జీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు

# పొట్టి శ్రీరాములుకు ఆరిమిల్లి నివాళులు



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ):అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తణుకు పట్టణంలో గల ఆయన విగ్రహానికి తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తమ ప్రాణాలను అర్పించిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించాలంటూ పోరాడిన అభ్యుదయవాది, సమస్యల పరిష్కారం కోసం గాంధీ మహాత్ముడు చూపిన అహింస మార్గంలో పయనించడం మహనీయులు పొట్టి శ్రీరాములని అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ , తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ , నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్లా భాస్కర్ రావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.నియోజకవర్గ బీ.సీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ సురా సాహెబ్,పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల హనుమంతు, మేడికొండ నాగయ్య, కాకిలేటి హరినాథ్,మాజీ కౌన్సిలర్ సప్ప వీర రాఘవులు, నియోజవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టవిల్లి నాగరాజు, బోళ్ల శ్రీనివాస్, మల్లిన రాధాకృష్ణ, పాలా నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి గమని రామచంద్రరావు పాల్గొన్నారు.

# అమర జీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ): తెలుగు వారికీ ఒక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ సభ్యుడు కంకటాల సతీష్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాలువ గట్టున ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఆంధ్రులు మరువరాదన్నారు. కార్యక్రమం లో సన్నిధి సూర్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## ఇక పై17వ తేదీ నుండి సచివాలయాలు వద్ద నిత్యావసరాలు పంపిణీ

భీమవరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికి ఇకనుంచి 17వ తేదీన వద్ద నిత్యవసరాలు అందజేస్తారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఎన్.సరోజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా ఉచితంగా బియ్యం,సబ్సిడీ ధరలపై పంచదార, కందిపప్పు గోధుమపిండి ఎం డి యు వాహనముల‌ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేస్తూ న్నారని వివరించారు. అయితే పంపిణీ చేయు సమయంలో ఏదైనా అనివార్య కారణము వలన రేషన్ పొందని కార్డుదారుల సౌకర్యార్థం ప్రతినెలా 17వ తారీఖున మధ్యాహ్నం నుండి వాహనాన్ని సంబంధిత సచివాలయం వద్ద ఉంచి కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారన్నారు.సంబంధిత సచివాలయం వద్ద నిత్యావసర సరుకులు పొందు అవకాశ%శీ%ను వినియోగించు కోవాలని తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్న యెడల 1967 టోల్ ఫ్రీ నంబరుకు తెలియ చేయాలని సరోజ సూచించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి తపన చౌదరి



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : మండలంలోని టి.గంగన్నగూడెం, ములకలపల్లి గ్రామాల్లో తుఫాను వల్ల నష్టపోయిన పొగాకు. వేరుశనగ, వరి పంటలను శుక్రవారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి. (తపన చౌదరి) శుక్రవారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను వివరాల అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పొగాకు రైతులను ఆదుకోవాలని ఎరువులను సబ్సిడీకి అందించాలని ఆయన కోరారు. రైతులకు మరలా వ్యవసాయం చేసుకోవడానికి పెట్టుబడిగా రుణ సహాయం అందించాలని లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తమ పంటలను నష్టపోయారని ఆయన అన్నారు. నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్. బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, బిజెపి నాయకులు పులఖండం మోహన్ రావు (ఎల్ఐసి మోహన్), ఊడ శ్రీనివాసరావు, రేపాక గోపాలం, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎం ఎల్ సి షేక్ షాబ్జీ భౌతిక ఖాయాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ బాబ్జి భౌతిక కాయాన్ని భీమవరం గవర్నమెంట్ హాస్పటల్ పూలమాలవేసి నివాళులర్పించిన కలెక్టర్ పి.ప్రశాంతి ,జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ , జాయింట్ కలెక్టర్ రామసుందరరెడ్డి సందర్శించి నివాళు లార్పించారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం తీరని లోటు...

భీమవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం తీరని లోటని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఎన్నో ఉపాధ్యాయ పోరాటాలలో చురుకుగా పాల్గొని ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన షేక్ సాబ్జి శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న ఆయన నిజాయితీగా, నిరాడంబరంగా జీవిస్తున్నారని, అటువంటి మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోయినా, ఆయన భౌతికంగా దూరమైనా, ఆయన ప్రజలకు అందించిన సేవలు మాత్రం మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## తణుకు లో ఇంధన పొదుపు వారోత్సవాలు



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ): తణుకు విద్యుత్ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సీహెచ్ . వి. రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన , వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇంధన పొదుపులో అన్నివర్గాలవారు భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు , సిబ్బందితో పొదుపు పై ప్రతిజ్ఞ చేయించారు. విద్యుత్ ఏ ఈలు , జే ఈ లు , సిబ్బంది పాల్గొన్నారు. .



ఇది కదా ఆదర్శం. గజమాలలు బొకేలు భారీగా కేకులు రకరకాల బహుమతులు అభిమానులు ఎన్నో తెచ్చారు రామరాజు పట్ల అభిమానంతో ఆయననుపుట్టినరోజు సందర్భంగా ముంచెట్టారు. కానీ ఓ పేద వృద్ధురాలు రామరాజును కలిసి ఆశీర్వదించారు. అప్పుడు ఆయన ఆమెను ఎంతో అభిమానంతో ప్రేమతో ఆదరించిన చిత్రం అందరినీ ఆకట్టుకుంది. ప్రభాతవార్త నరసాపురం

## రైల్వే అడ్వైజరీ బోర్డు మెంబర్ గా మంగతాయారు, ధనలక్ష్మి నియామకం





నిడదవోలు డిసెంబర్ 15 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రైల్వే స్టేషన్ అడ్వైజరీ బోర్డు మెంబర్ గా నిడదవోలు నుండి నీలం మంగతాయారు కారంకి ధనలక్ష్మి నియమితులైనట్లు అధికార పత్రం అందిందని బిజెపి నిడదవోలు పట్టణ అధ్యక్షులు నీలం రామారావు ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నిడదవోలు రైల్వేస్టేషన్ మాస్టారుకు తమ నియామక పత్రాలను అందజేసి నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా స్టేషన్లో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు.ఈ నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పరమేశ్వరి నాయకులు సోము వీర్రాజు బొమ్మల దత్తు శెట్టిపల్లి శివ నాగరాజు సహకరించిన తదితర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



పెనుమంట్ర, డిసెంబర్–15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం మరియు వ్యవసాయ పాలిటెక్నిక్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ.డి.ఆర్. మరియు ప్రిన్సిపాల్ డా. ఎం. భరతలక్ష్మి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రధాన శాస్త్రవేత్త (ప్లాంట్ పాథాలజీ) డా.ఎం. రామభద్ర రాజు, ఆఫీసర్ ఇంచార్జ్ అకాడెమిక్ మేటర్స్ మరియు సీనియర్ శాస్త్రవేత్త (ప్లాంట్ బ్రీడింగ్) డా. పి.వి. రమణా రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇంచార్జ్ శ్రీమతి మంజులా బీబీ హాజరయ్యారు. అనంతరం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర మరియు వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఘట్టాలు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం వంటి అంశాలపై ప్రసంగించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. ఎం. రామభద్ర రాజు మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు ధన్యజీవి అన్నారు. ఇటువంటి నిస్వార్థ సమర యోధులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. డా. ఎం. భరతలక్ష్మి మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాని కంటే ముందు భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య ఘట్టాలైన క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో కూడా పాల్గొన్నారనీ, అటువంటి మహనీయులను స్మరించుకోవటం మనందరి కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలూ, ఇతర సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు విప్లవ పార్టీల జాతీయ ఐక్యత



వేలేరుపాడు,డిసెంబర్ 15ప్రభాత వార్త : సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ,సిపిఐ ఎంఎల్ పిసిసి , సిపిఐ ఎమ్మెల్ రివల్యూషనరి ఇన్సియేటివ్ ,3 విప్లవ పార్టీలు జాతీయ ఐక్యత మహాసభలు 2024 మార్చి 3,4,5 వ తేదీల్లో ఖమ్మం లో జరుగనున్నవి.సభలను జయప్రదం చేయాలని కోరుతూ,సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా బుట్టాయిగూడెం జంగారెడ్డిగూడెం,జాయింట్ మండల కమిటీల సమావేశం , ఈరోజు డిసెం బర్ 15న, కొర్రాజుల గూడెం గ్రామంలో చిచ్చుడి రాజులు, ఎస్ కె హుస్సేన్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ ఎం ఎల్ ప్రజా పంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ కార్యదర్శి ఎస్ కే గౌస్ మాట్లాడుతూ 14 రాష్ట్రాల నుండి 3 విప్లవ పార్టీలు జాతీయ ఐక్యత మహాసభలు 2024 మార్చి ,3,4,5 తేదీలలో 300 మంది ప్రతినిధులతో ఖమ్మం లో జరుగు తాయని,ఈ సందర్భంగా,వేలాది మంది తో భారీ బహిరంగ సభ జరుగుతుందని, 3పార్టీల కేంద్ర కమిటీ నాయకులు సభలలో మాట్లాడు తారని, , జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో అన్ని మండలాల నుండి పార్టీ నాయకులు , కార్యకర్తలు, పార్టీ శ్రేణులు వేలాది మందిగా తరలివచ్చి సభలను జయప్రదం చేయాలని ఎస్ కె గౌస్ కోరారు . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు,బుట్టాయిగూడెం జంగారెడ్డిగూడెం మండలాల కార్యదర్శులు కట్టం వీరాస్వామి,పెరుమాళ్ల శ్రీను , పార్టీ మండల నాయకులు గుమ్మల ప్రకాశరావు , తుర్రం సీతమ్మ ,ఎస్ కె.మున్ని, చిచ్చుడి రాజులు,కంక రాజుల మల్లికార్జునరావు,నల్లగుప్పుల ఆదినారాయణ,మునిగేలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లే అవుట్ లను పరిశీలించిన హౌసింగ్ పిడి

అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ):అత్తిలి మండలం అత్తిలి గ్రామం లో చర్చి వెనుక గల లేఅవుట్ లను,అత్తిలి వాటర్ ట్యాంక్ వద్ద గల లేఅవుట్ లో ఆప్షన్ III గృహాలు , మెగా కంప్లిషన్ డ్రైవ్ హౌసెస్ స్టేజ్ తనిఖీని హౌసింగ్ పి డి ఆనంద్ కుమార్ నిర్వహించారు. ఆనంద్ కుమార్ లబ్దిదారులతో మాట్లాడి ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకొనుటకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఇంటర్నల్ రోడ్లు ను, గృహాలను పరిశీలించారు.ఇంచార్జి ఏ ఈ తమ్మబత్తుల శ్రీనివాస్ , వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల నిధులు విడుదల చేయండి.



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ):రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఖాతాల నుండి 14,15 ఆర్థిక సంఘం నిధులు 8665 కోట్ల రూపాయలు దోచుకోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేక సర్పంచ్లందరూ ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు కడలి గోపాలరావు ఆందోళన వ్యక్తం చేశారు.తణుకులో ఆంధ్ర షుగర్స్ కమ్యూనిటీ భవనంలో ఎంపీటీసీ చాంబర్ జిల్లా మాజీ అధ్యక్షులు దిరిశాల భీమరాజు అధ్యక్షతన సర్పంచులకు, ఎంపీటీసీలకు మాజీ లకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వం దోచుకున్న నిధులన్నీ కూడా వెంటనే పంచాయతీల ఖాతాలకు తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయాలను వాలంటీర్ల వ్యవస్థను పంచాయతీల్లో విలీనం చేయాలని , మైనర్ పంచాయతీలకు విద్యుత్ బిల్లులు రద్దు చేయాలని ,సర్పంచులకు ఎంపీటీసీలకు గౌరవ వేతనం 15000 రూపాయలకు పెంచాలని కోరారు, ఈనెల 27వ తేదీన విజయవాడలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో సర్పంచులకు ఎంపీటీసీలకు మాజీ లకు సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు అందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు, దిరిశాల భీమరాజు మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం స్థానిక సంస్థల ప్రజలకు విధులు నిధులు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీలు కేత సత్యనారాయణ, గోపిశెట్టి రత్నకుమారి ,కట్ట అనంతలక్ష్మి ,మాజి జెడ్పిటిసిలు చొక్కా సాయి బాబా, మేడపాటి కృష్ణకుమారి, సర్పంచులు విశ్వనాథం కృష్ణవేణి కలిగిపూడి మహేష్ పుతినిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల దుస్తులలో అంగన్వాడీలు నిరసన



అత్తిలి – డిసెంబర్ 15( ప్రభాత వార్త ): అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద 4 వ రోజు నిరసన దీక్షలు కొనసాగించారు. అంగన్వాడీ కేంద్రాలను అధికారులు సచివాలయ సిబ్బందితో తెరిపించటం దురదృష్టకరమన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామేతప్ప గొంతెమ్మ కోర్కెలు కోరటంలేదని అన్నారు. అంగన్వాడీల తరపున పోరాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ నియోజక వర్గ శాసన మండలి సభ్యుడు షేక్ షాబ్జి కి అంగన్వాడీలు సంతాపం తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను బలవంతంగా తెరిపించినందుకు తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యక్రమములో సీఐటీయూ నాయకులు కె .ఝాన్సీ , ఏ . అజయ్ కుమారి పాల్గొన్నారు. వీరి సమ్మె కు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘ అధ్యక్ష , కార్యదర్సులు శాంతి స్వరూప్ , సత్య మహేష్ మద్దతు తెలిపారు.

## అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి



పెనుమంట్ర, డిసెంబర్-15, ప్రభాతవార్త: గర్భిణీలకు, పసి పిల్లలకు, బాలికలకు పౌష్టికాహారం అందించే కేంద్రాలపై ప్రభుత్వ దాడులు ఆపాలని కోరుతూ శుక్రవారం పెనుగొండ మండల తహసిల్దార్ ఎన్ గురుమూర్తి రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ దొరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల పెనుమంట్ర ప్రాజెక్టు లీడర్ కే తులసి మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన వేతన పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపు వగైరా సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. డిశంబర్ 12వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నా మన్నారు. బాలింతలు, గర్భిణీలకు అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందే సహాయానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అటువంటి సెంటర్లపై పెనుగొండ మండలంలో అధికారులు సెంటర్ల తాళాలు పగలకొట్టి తెరిపించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మరో వైపున నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయన్నారు. ఈ సమయంలో వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆ సంఘాల నాయకులతో మరోసారి చర్చించి వీలైనంత త్వరలో మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఇప్పటి వరకు ఉన్న సుహృద్భావ వాతావరణాన్ని కొనసాగించే విధంగా చర్యలు ఉండాలని కోరుతున్నా మన్నారు. సమ్మె శిబిరం వద్ద నాలుగో రోజున జనసేన పార్టీ నాయకులు, ఐకెపి వి.వో.ఏ లు, ఎస్. టి .యు ఉపాధ్యాయ సంఘం అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు వి.రాధ, ఎన్ ఉషశ్రీ, కేయూ ఎం భవాని, నాగలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సాబ్జీ మరణం ఉపాధ్యాయ వర్గానికి తీరని లోటు : మానవతా అధ్యక్షులు అజయ్ బాబు

ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయుని జీవితాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులు కొరకు నాయకత్వం వహించి అత్యున్నతమైన రాష్ట్ర స్థాయికి ఎదిగి గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకున్న ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవ్వడం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటుని మానవతా అధ్యక్షులు మేతర అజయ్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడిగా ప్రారంభమైన సాబ్జి అనతికాలంలోనే యుటిఎఫ్ సంఘంలో గొప్ప ఉద్యమ నాయకుడిగా, నిజాయితీ, నిబద్ధతగల నాయకుడిగా ఎదిగి రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం చేపట్టి ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరిగిన పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు. యుటిఎఫ్ బలపరిచిన ఉభయ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి మొదటి ప్రాధాన్యంలో గెలిచి అనేక సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించి సాధించేలా పోరాటం చేసే ఉద్యమ నాయకుడని కొనియాడారు. సామాజిక దృక్పథంతో విద్యార్థుల్లో సృజనాత్మక విజ్ఞానం కొరకు హేలాపురి బాలోత్సవ కొరకు చురుకైన పాత్ర వహించిన ఎమ్మెల్సీ షేక్ షాబ్జి మరణం తీరని లోటని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు మేతర అజయ్ బాబు అన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన ఎమ్మెల్సీ సాబ్జి మృతి తీరనిలోటు : పీసీసీ రాజనాల

ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషిచేసిన ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి ఉపాధ్యాయ వర్గానికి తీరనిలోటని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా చెరుకువాడ గ్రామం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే తుది శ్వాస విడిచిన సాబ్జి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఒకపక్క ఉపాధ్యాయుడుగా వృత్తి కొనసాగిస్తేనే మరోపక్క ఉద్యమకారుడిగా ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వారిని కొనియాడారు. ఎమ్మెల్సీగా పదవి పొందిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు శక్తి వంచన లేకుండా కృషి చేశారని అటువంటి ఉద్యమనేత మరణం ఇటు ఉపాధ్యాయ సంఘాలకు అటు కార్మిక వర్గానికి తీరని లోటని చెప్పారు. సాబ్జి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు రామ్మోహన్ రావు అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం సబబు కాదు



నిడమర్రు, డిసెంబరు 15, ప్రభాతవార్త : సీఎం వలంటీర్లను, సచివాలయ సిబ్బందిని అంగన్‌వాడీ స్కూళ్ళకు పంపించి తాళాలు పగలగొట్టమనడం సబబు కాదని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం నారాయణపురం, మండల కేంద్రమైన నిడమర్రులో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమ్మె శుక్రవారం నాల్గవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఒక శాఖపైకి మరొక శాఖని పురిగొల్పడం సరికాదన్నారు. భవిస్యత్‌లో సచివాలయ సిబ్బంది ధర్నా చేస్తే అంగన్‌వాడీ టీచర్లు వెళ్ళి వారి స్థానాల్లో కూర్చొని సచివాలయ అధికారాన్ని నడపవచ్చా ? అని ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉందన్నారు. కాగా, అంగన్‌వాడీల సమ్మెకు టీడీపీ ఉంగుటూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నేకూరి ఆశీర్వాదం మద్దతు ప్రకటించారు. సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని టీడీపీ ఎస్సీ సెల్ ఉంగుటూరు మండల అధ్యక్షుడు ఆశీర్వాదం హెచ్చరించారు.

## సాబ్జీ మృతి ఉద్యోగులకు తీరని లోటు



నిడమర్రు, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి ఉద్యోగ తీరని లోటని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. సాబ్జీ మృతి వార్త తెలియడంతో సమ్మె విరమించారు. తొలుత షేక్ సాబ్జీ చిత్రపటానికి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు నివాళులర్పించారు. ఆయన అకాల మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గంతో పాటు కార్మికవర్గానికి తీరని లోటని, ఆయన ఉద్యోగ, కార్మిక వర్గ ఉద్యమాలలో పెనవేసుకుపోయిన జీవితం అంకితం చేశారన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ రెండు నిమిషాలు మౌనం పాటించి, సంతాపం తెలిపారు. ఆర్.రామలక్ష్మి, ఎ.నాగమణి, ఎం.నాగేశ్వరి, ధనలక్ష్మికుమారి, స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన కోరికలు తీర్చడంలో ఎందుకు తాత్సారం - తేదేపా నేత మోరంపూడి



చాట్రాయి, డిసెంబర్15, ప్రభాతవార్త అంగనవాడీ కార్యకర్తలు, ఆయాల న్యాయమైన కోర్కెలను వెంటనే నెరవేర్చాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం చాట్రాయి తహశీల్దారు కార్యాల యం ఎదురుగా తమ డిమాండ్ల సాధన కోసం నాలుగు రోజులు గా అంగనవాడీ వర్కర్స్, హెలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగనవాడీ కార్యకర్తలు, ఆయాల డిమాండ్లు న్యాయమైనవని,ప్రభుత్వం తాత్సారం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మోరంపూడి కోరారు .గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు జీతం నెలకు రూ:3,000/- లు చొప్పున పెంచిన ఘనత చంద్రబాబుదేనని చెప్పారు. సున్నితంగా వ్యవహరించాల్సిన విషయాన్ని రాద్ధాంతం చేస్తూ అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మొండితనంతో వాలంటీర్స్ తో సెంటర్ల తాళాలు బద్దలు కొట్టి నడిపించాలని ప్రయత్నించడం దారుణం అనిఆవేదన వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని అంగనవాడీ సిబ్బంది ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి వినతి పత్రం అందజేస్తే వ్యంగంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఉత్తుత్తి బటన్లు నొక్కే జగన్ రెడ్డి ఉద్యోగులంతా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈ వి ఎం లలో సరైన బటన్ నొక్కి బుద్ధి చెప్పడం ఖాయం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉయ్యాల దిలీప్ కుమార్, మోదుగు చిన్న వెంకటేశ్వర రావు లు పాల్గొన్నారు.

## చాట్రాయి మండలానికి 43లక్షలు బోనస్

చాట్రాయి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : కృష్ణా మిల్క్ యూనియన్ లో పాలు పోసిన రైతులకు ధర వ్యత్యాసం కింద చాట్రాయి మండలంలో 22 గ్రామాలకు గాను 42.53 లక్షలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్ బొట్టు రామచంద్రరావు చెప్పారు. చక్రం మండలం చీపురుగూడెం, కోటపాడు మంకొల్లు,పోలవరం గ్రామాలలో శుక్రవారం నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మిల్క్ యూనియన్ లో పాలు పోసిన వారికి ఎన్నో లాభాలు ఉన్నాయని చెప్పారు. పాల ధర పెరిగినందున రెండో విడత ధర వ్యత్యాసం సొమ్మును పాలు పోసిన వారికే చెల్లించే విధానం ఎక్కడ లేదని చెప్పారు. కృష్ణ మిల్క్ యూనియన్ లో సభ్యులందరికీ లాభాలు కూడా ఇదే విధంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఇతర పాల కేంద్రాల వారు లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తారని చెప్పారు. చీపురుగూడెం లో రు. 2,54,570లు,కోటపాడు లో సంఘ అధ్యక్షులు సోమవరపు శ్రీనివాసరావు చేతుల మీదగా రు.3,28,816లు, మంకొల్లు గ్రామంలో సంఘ అధ్యక్షులు కొత్త రామారావు చేతుల మీదగా 69,640, పోలవరంలో సంఘ అధ్యక్షుడు చెలికాని శ్రీరామ్ చేతుల మీదుగా 1,77,080లు లబ్ధిదారులకు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరువూరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ టి సాంబశివమూర్తి, పాలకవర్గ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోపై అవగాహన కార్యక్రమం



పెనుమంట్ర, డిసెంబర్-15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి టిడిపి నాయకులు ఓటర్ల కు వివరించారు. మహాశక్తి కింద 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి తరుపున నెలకు రూ.1500/- తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలందరికీ టిక్కెట్ లేని ఉచితంగా బస్సు ప్రయాణం, అన్నదాత పథకం పేరుతో ఆంధ్రప్రదేశ్ లో ప్రతి రైతుకు ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి మంచినీరు పథకం కింద ఉచితంగా కుళాయి కనెక్షన్, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు, పేదలను సంపన్నులు చేయడం తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఓటర్లకు తెలిపారు. రాష్ట్రంలో పేదవారనే వారు లేకుండా ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా టిడిపి పార్టీ ముందుంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనాల శ్రీనివాసరెడ్డి, మార్టేరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మెకు మద్దతుగా జనసేన



వేలేరుపాడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఎఐటియుసి, సిఐటియుసి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమాన పనికి సమాన జీతం ఇచ్చి, సిఎం జగన్మోహన్రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని గత నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న వేలేరుపాడు అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ కి మద్దతుగా వేలేరుపాడు మండల జన సేన పార్టీ అధ్యక్షులు గణేశు ల.ఆదినారాయణ, అధికార ప్రతినిధి మేచినేని సంజయ్, కార్యదర్శులు కొవ్వాల క్రాంతి కుమార్, దేవిరెడ్డి సుధాకర్, చిచ్చడి ప్రసాద్, నరసింహారావు తదితరుల సంఘీభావం తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్షలో న్యాయం ఉందనీ, వారి డిమాండ్స్ అన్నీ కూడా గతంలో జగన్ మోహన్ రెడ్డి గారు గతంలో ఇచ్చిన హామీలునే అడుగుతున్నారు అని అన్నారు. పక్క రాష్ట్రం లో కంటే 1000రూపాయలు ఎక్కువే ఇస్తానని ఈ రోజు నిరాహార దీక్షలు చేస్తున్న వారిని పట్టించు కోకుండా, నయాన భయాన దీక్షలు భగ్నం చెయ్యాలని చూస్తుంటే ఏరు దాటాక తెప్ప తగలేసి నట్టు ఉందని అన్నారు. ఈ దీక్షలకు వెన్నంటి దన్నుగా నిలబడిన సీఐటీయూసీ, ఏఐటీయూసీ నాయకులైన మడివి దుర్గా రావు, కారం దారయ్య లకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోరాట పటిమ కొనసాగించాలి అని జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## నేడు జంగారెడ్డిగూడెంకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు రాక


జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో ఈ నెల 16వ తేదిన ఉదయం 10.30 గంటల నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకుగ్రీన్ ఫీల్డ్ హైవే పనులను సందర్శించనున్నారు. 11 గంటలకు ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శిస్తారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు బైక్ ర్యాలీగా జంగారెడ్డిగూడెంసమావేశ మందిరానికి తీసుకురానున్నారు. 11.15 గంటలకు దొండమూడి రామలక్ష్మి కళ్యాణ మండపానికి చేరుకుంటారు. 11.45 గంటలకు విలేఖర్ల సమావేశంలో ప్రసంగిస్తారు. తదుపరి బీజేపీ బూత్ స్వశక్తీకరణ జిల్లా సమావేశం, జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి పాల్గోనున్నారు.

## రాజుల కాలనీలో ధనుర్మాస వ్రత పూజ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం రాజుల కాలనీలో నెల రోజుల పాటు ధనుర్మాస వ్రత పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అష్టలక్ష్మీ పీఠాధిపతి గోదా చరణ మంజీర పితాంబరం రఘునాథాచార్య స్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక కోటా రాజు ఇంటి వీధిలో రుద్రరాజు సుధాకర్‌రాజు నివాసంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ నెల 16 నుంచి జనవరి 14వ తేది వరకు ధనుర్మాస పూజా కార్యక్రమాలు నిర్వహించే కరపత్రాలను ఆవిష్కరించారు. మహంకాళి రామ్మోహన్, సరళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ పెద్దింటి అమ్మవారి హుండీ లెక్కింపు



కైకలూరు డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు భక్తులు చెల్లించిన ముడుపులు కానుకలను శనివారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి. గోపాల రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీ లెక్కింపు తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో తెరిచి లెక్కిచబడునని ఆసక్తి కలవారు లెక్కింపులో పాల్గొనవచ్చు అని కోరారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం తీరని లోటు : సంతాపం వ్యక్తం చేసిన బిజెపి జిఎస్ చౌదరి

ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం తీరని లోటని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మరణించడం పైన అయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ఎన్నో ఉపాధ్యాయ పోరాటాలలో చురుకుగా పాల్గొని నిజాయితీగా నిలిచి ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన షేక్ సాబ్జి శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ఎన్నో ప్రజా సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశారని ఆయనతో అనేక సేవా కార్యక్రమాల్లో తాను పాల్గొనడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు చౌదరి తెలిపారు.

## విచక్షణా రహితంగా ఎరువులు, ఇతర రసాయనాల వాడవద్దు



పెనుమంట్ర-ప్రభాతవార్త : విచక్షణా రహితంగా ఎరువులు, ఇతర రసాయనాల వాడవద్దు అని, వీటివల్ల నేల నీరు రెండు కలుషిత అవుతాయని అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. ఎం భరతలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలో మార్టేరు పరిశోధన స్థానంలో డిసెంబర్-01 నుండి 15వ తేదీ వరకు జరిగిన ప్రపంచ మృత్తిక దినోత్సవ ముగింపు వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విచక్షణా రహితంగా ఎరువులు, ఇతర రాసాయనాల వినియోగం వల్ల నెల, నీరు కలుషితం కావడం జరుగుతుందని అన్నారు. వీటిని తగ్గించే దిశగా రైతులను సమాయత్తం చేయవలసిన ఆవశ్యకత శాస్త్రవేత్తలపై ఉన్నదని తెలిపారు. అంతేకాక ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో నిక్షిప్తమై ఉండిపోవడం వలన నీరు వర్షపు నీరు నేలలోకి ఇంకకపోవడం వంటి సమస్యలు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానంలో మృత్తిక శాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త అయిన డా సిహెచ్ శ్రీనివాస్ ఈ పక్షంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు గురించి వివరించారు. ఇందులో భాగంగా మట్టినమూనాలను, సాయిల్ టెస్టింగ్ కిట్టు ద్వారా రైతు స్థాయిలో ఎలా పరీక్షించుకోవాలో మరియు పరీక్ష ఫలితాలు విశిదీకరణ గురించి వివరించారు. అంతేకాక విద్యార్థులకు మరియు ఇన్పుట్ డీలర్స్ కు సమగ్ర నేలల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ అయినా డాక్టర్ రామభద్ర రాజు విద్యార్థులను ఉద్దేశించి నేల యొక్క ఆవశ్యకత దాని పరిరక్షణ గురించి విపులంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానము బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు రైతాంగానికి న్యాయం చేస్తాం...!



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తుపాను వల్ల పంట నష్టపోయిన పొగాకు రైతులకు అదనపు రుణం మంజూరు చేయించడంతో పాటు న్యాయం జరిగేలా కేంద్ర మంత్రి, అధికారులతో మాట్లాడతానని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కొయ్యలగూడెం మండలాల్లో తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సూర్యనారాయణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చక్రదేవరపల్లి సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామంలో జీజీఎంపీ నిధులు రూ.20లక్షలు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ సాయిల సత్యనారాయణ శు తెలిపారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలో సీసీ రోడ్డు, డ్రెయిన్లు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్పీటీసీ సాయిల రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ కొలనువాడ సాయిరాజు,ఉప సర్పంచ్ కరుటూరి దుర్గ, కరుటూరి మృత్యుంజయరాజు, దండు నాగరాజు, వార్డు సభ్యులు మానికల మంగరాజు, రఘోత్తమ నారాయణ, కొంచాడ షణ్ముఖరావు, పంచాయతీ కార్యదర్శి జి.బుజ్జిబాబు, జి.సత్తిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీలత, దండు నరసింహరాజు, గురుమూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సాబ్జి మృతి ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు

ప్రభాతవార్త-ఏలూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణం ఉపాధ్యాయ రంగానికి తీరని లోటని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శుక్రవారం సంతాపం తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయ హక్కుల కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె సందర్భంగా సంఘీభావం తెలిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపి భీమవరం వెళుతుండగా చెరుకువాడ వద్ద కారు ప్రమాదానికి గురై మృతి చెందటం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన కృషి సహకారం మరువలేనిదన్నారు. సాబ్జి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎన్నికల హామీలు అమలు చేసిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ : కో-ఆప్షన్ పెదబాబు



ప్రభాతవార్త-ఏలూరు : 2019ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సంక్షేమ పథకాలకు రెట్టింపు పథకాలు ఇచ్చి మరల ఇంకా మంచి సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోతో ఎన్నికలకు వస్తున్న సీఎం వైయస్.జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు అన్నారు. స్థానిక 9వ డివిజన్ పిలాస్ పేట 58వ సచివాలయం ఆవరణలో రాష్ట్రానికి సీఎంగా మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ కరోనా వంటి సమయంలో కూడా సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా ఆపకుండా అనుకున్న తేదీకి అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు అంటే జగన్మోహన్ రెడ్డికి ఎంతో అభిమానం అన్నారు. అవినీతికి తావు లేకుండా దళారులకు ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని 4 సంవత్సరాల 8 నెలల కాలంలో కోట్లాది రూపాయలతో ఏలూరు నగరాన్ని ఎంతో అభివృద్ధి పరిచారన్నారు. ఒక్క ఏలూరు నగరంలో 32 వేల మంది పేదలకు ఇల్లు కట్టించి ఇస్తున్న ఘనత నానికే దక్కుతుందన్నారు. కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. క్లస్టర్ 1 అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్, జెసిఎస్ అధ్యక్షులు సదానంద కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కార్పొరేటర్ లంకలపల్లి గణేష్, రాష్ట్ర హిస్టరీ అకాడమీ డైరెక్టర్ కైజర్, వైఎస్ఆర్సిపి నాయకులు మంగమ్మ, దేవరకొండ నాగేశ్వరరావు, పట్నాల విజయ్, మున్సిపల్ మేనేజర్ పి.భాస్కర్, సచివాలయ అడ్మిన్, సెక్రటరీలు, పెద్ద సంఖ్యలో మహిళ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడే సాబ్జి మరణం బాధాకరం


ప్రభాతవార్త-ఏలూరు : ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి శుక్రవారం గోదావరి జిల్లా చెరుకువాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాధారణ ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి యుటిఎఫ్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులుగా వ్యవహరించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారని తెలిపారు. అందుకు గుర్తింపుగా ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉభయ గోదావరి జిల్లాలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ ఉద్యమాలకు, రైతు ఉద్యమాలకు, సామాజిక ఉద్యమాలకు ఎంతో అండగా నిలిచారని తెలిపారు. ఏలూరు జూట్ మిల్లు చట్ట విరుద్ధ మూసివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులకు అండగా నిలిచారనీ, కార్మిక సంఘాల నాయకులను కార్మిక మంత్రి వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారనీ, అంతే కాకుండా శాసనమండలిలో ఈ విషయాన్ని ప్రస్తావించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. షేక్ సాబ్జి జీవితం అందరికి ఆదర్శనీయమని కొనియాడారు. వారి మరణం పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## అంగనవాడి సెంటర్లు నడిపేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

చాట్రాయి, డిసెంబర్ 15, ప్రభాతవార్త : అంగనవాడి వర్కర్లు, ఆయాలు సమ్మెలో ఉన్నందున చిన్నారులకు బాలింతలకు పౌష్టికాహారం అందింపజేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేయడంతో సెంటర్లు తాళాలు పగల కొట్టి ఆ బాధ్యతను మరొకరికి అప్పగిస్తున్నట్లు చాట్రాయి మండల తహసీల్దార్ విశ్వనాథరావు చెప్పారు. చాట్రాయి మండలం లో ఉన్న అన్ని అంగనవాడి కేంద్రాలను సందర్శించి తాళాలు పగలకొట్టి బాధ్యతను వేరొకరికి అప్పగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం దీనిపై సీరియస్ గా ఉందని నిరుపేద పిల్లలకు వంట వండిచే కార్యక్రమాన్ని ఆ గ్రామంలో ఉన్న పాఠశాల వంట ఏజెన్సీలకు అప్పచెపుతున్నట్లు ఆయన చెప్పారు. బాలింతలకు కూడా ఎప్పటి లాగానే పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని అంగనవాడి సూపర్వైజర్లు కూడా నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉంటారని అందరికీ సక్రమంగా ఆహారం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అయన వివరించారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బంది ఎదురైతే ముందుగా గ్రామ సర్పంచుల దృష్టికి తీసుకురావాలని సచివాలయ సిబ్బంది కూడా తెలియజేసినా వెంటనే స్పందిస్తారని లేకుంటే నేరుగా తనకు తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలి

మండవల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : సమగ్ర శిక్ష విద్యావిభాగంలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న జీతాలు తక్షణమే విడుదల చేయాలని లేని పక్షాన సమ్మె చేస్తామని మండల ఎంఆర్పి సిబ్బంది మండల విద్యాశాఖ అధికారులకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ని రెగ్యులర్ చేయాలని,కనీసం ఏమ్ టి యస్ అమలు చేయాలని, ప్రభుత్వం ఉన్నతాధికారులు ఈ విషయంలో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునే వరకు విధులు బహిష్కరణ పెన్డౌన్ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు సమ్మెకు సిద్ధం అవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పి సిబ్బంది మండవల్లి జెఎసి అధ్యక్షురాలు ఎం వెంకటరత్నం,ఉపాధ్యక్షురాలు జి స్మారక్ కుమారి,సభ్యులు



సింధు బాబు,అప్పారావు,సుబ్రహ్మణ్యం, దుర్గ భవాని,నాగరాజు, భగవాన్లు పాల్గొన్నారు

## అంగన్వాడి వర్కర్స్ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

కైకలూరు డిసెంబర్ 15 (ప్రభాతవార్త): అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కైకలూరు పట్టణంలో చేస్తున్న నిరవధిక సమ్మెకు 4వరోజు స్థానిక టిడిపి నాయకురాలు ఏలూరు పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి పోలవరపు లక్ష్మి రాణి శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీరాణి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆచవరం సర్పంచ్ కట్టా నాగరాజు గౌడ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## నూకాలమ్మ వారి వెండి వస్త్రానికి విరాళం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీనూకాలమ్మ వారి రజిత వస్త్రానికి పట్టణానికి చెందిన కంచర్ల త్రివిక్రమ దుర్గా బాలకృష్ణ – అనంతలక్ష్మి దంపతులు రూ. 10,116లు, వల్లూరి రాజు, సునీత దంపతులు 10 తులాల వెండి, పాల పీరుబాబు–రామలక్ష్మి దంపతులు ఐదు తులాల వెండిని అందజేశారని ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన పండు శుక్రవారం తెలిపారు. రజిత వస్త్రానికి భక్తులు వెండి, ధన రూపంలోనూ, వస్తు, సేవా రూపంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## టీచర్లకు తన జీవితాన్ని ధార పోసిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి : సిఐటియు

ప్రభాతవార్త–ఏలూరు : ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా చెరుకువాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల సిఐటియు ఏలూరు జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్విడి ప్రసాద్, ఉపాధ్యక్షులు బి.సోమయ్యలు తమ సంతాపం వ్యక్తం చేశారు. సాధారణ ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయులకు వారి సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని ధారపోశారని తెలిపారు. దానిలో భాగంగానే ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉభయ గోదావరి జిల్లాలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన జీవితాంతం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడారని, పాలకవర్గాలతో ఎక్కడ రాజీ పడలేదని కొనియాడారు. మరణానికి పది నిమిషాలు ముందు కూడా కైకలూరులో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న సమ్మెకు మద్దతుగా నిలబడి మాట్లాడారని, అనంతరం భీమవరంలో జరుగుతున్న ఆశ వర్కర్స్ ధర్నాకు మద్దతు తెలిపేందుకు వెళుతున్నారని, మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొని ప్రమాదంలో మరణించినట్లు వారు తెలిపారు.

## షాబ్జి మృతి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలకు లోటు

భీమవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి వామపక్ష ఉద్యమాలకు, ఉద్యోగ, ఉపాద్యాయ, కార్మికలోకానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు సంతాపం తెలిపారు . షేక్ సాబ్జీ మరణ వార్త తెలిసిన వెంటనే కోనాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ ఆయన హఠాన్మరణం జీర్ణించుకోలేనిదని, యుటిఎఫ్ నాయకునిగా పిడిఎఫ్ ఎమ్మెల్సీగా ఆయన ఉపాద్యాయ, ఉద్యోగ, కార్మిక హక్కుల కోసం చివరి నిమిషం వరకు పనిచేశారని గుర్తుచేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు,



ఎం.సీతారాంప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి తదితరులు సాబ్జీ మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## అంగన్వాడీల డిమాండ్ లను పరిష్కారించాలి

పోడూరు, డిసెంబర్ 15, ప్రభాత వార్త : తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజులుగా చేస్తున్న అంగన్వాడీ ల దీక్షలు నాల్గవ రోజు శుక్రవారం నల్ల చీరలు ధరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగాయి. ఈ ధర్నాకు యుటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకేవి రామబద్రం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.వి రాజశేఖర్,మండల అధ్యక్షులు దాసరి క్షేమ మూర్తి,ప్రధాన కార్యదర్శి కేతా నాగరాజు,సిఐటీయు కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్,అంగన్వాడీ



ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి,రాయుడు కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

పెనుమంట్ర–ప్రభాతవార్త : మిచౌంగ్ తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లాలో ప్రారంభమైన పంట నష్టం నమోదు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆచంట, పెనుమంట్ర మండల పలు గ్రామాలలో ఆరబెట్టిన ధ్యానాన్ని, నేలకొరిగిన వరిపంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి వారికి జిల్లా జాయింటు కలెక్టరు వారికి భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు అనుగుణంగా తుఫాను కారణంగా తడిచి పోయిన, మొలకెత్తిన, రంగు మారిన ధాన్యాన్ని తప్పకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి రెండు నుంచి మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరుగు తుందని తెలిపారు.



రబీ సీజన్ సాగుపై మండలం, గ్రామ స్థాయిలో రైతులకు సమావేశాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఇన్ పుట్ సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణలో రైతులు సమస్యలు ఎదుర్కోకుండా అధికారులు రైతులకు అండగా నిలవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, వ్యవ సాయ శాఖ అధికారులు, రైతులు, గ్రామ నాయకులు, రైతు భరోసా కేంద్రం, రెవిన్యూ, వ్యవ సాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించుకొని మంచి సేవాలాందించాలి

భీమవరం డిసెంబరు 15 ప్రభాతవార్త : వివిధ శాఖల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకుని, విధులలో మంచి సేవలు అందించాలని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి ఛాంబర్ నందు ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఉద్యోగుల నుండి అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్యాలయంలో గాని, వ్యక్తిగతంగా ఇంబ్బందులు ఉంటే విధులు సరిగ్గా నిర్వహించలేరని, గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటే వారు స్వేచ్ఛగా పనిచేసి శాఖలకు మంచి పేరు తేగలరని ఆయన అన్నారు. ఉద్యోగులు సర్వీసు మేటర్స్, పెన్షన్ సమస్యలు, ఆర్థికపరమైన అంశాలు, క్రమశిక్షణ కేసులు, మెడికల్ రియంబర్స్మెంటు సమస్యలపై విజ్ఞాపనలను జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే నందు అర్జీలు అందజేసి సమస్యలను పరిష్కరించు కోవాలని జిల్లా వార్డు,గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు అన్నారు. ఈ రోజు నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 3 దరఖాస్తులు అందాయి, అవి ఈ విధంగా వున్నాయి. ఎరుబండి సునీత ఆఫీసుసబార్డి నేటు. నరసాపురం ఆర్డీవో కార్యా లయంలో డిప్టేషన్ పై పని చేస్తున్నాను. నేను పూర్తి బ్లైండు ఉద్యోగిని. మా స్వగ్రామం తాడేపల్లిగూడెం. నా తల్లి ఒంటరిగా అక్కడే ఉంటుంది.



నా తండ్రి మరణించినారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయంకు నన్ను బదిలీ చేయవలసిందిగా కోరియున్నారు. వీనా మాధురి, పూజా గాయత్రి, యం రోజా లు ఆచంట మండలం వివిధ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా పని చేసి ఉన్నాము. బదిలీలపై వేర్వేరు మండలాల్లో ప్రస్తుతం పని చేస్తున్నాము. మాకు యల్ పిసి లు పంపలేదు. దీనివల్ల మాకు జీతాలు వచ్చుట లేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మాకు న్యాయం చేయాలని కోరినారు. పి ఝాన్సీ, కె రత్నం, యం రాజ కుమారీలు పాలకొల్లు మున్సిపాలిటీ హెల్త్ సెక్రటరీలు. మేము సాధారణ సెలవులు దరఖాస్తు పెట్టుకు న్నప్పుడు. జీతం కట్ అవుతుంది దయచేసి పరిష్కరించవలసిందిగా కోరారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పా రావు, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో ఘనంగా క్రిస్మస్



పెనుమంట్ర ప్రభాతవార్త : మండలంలో పొలమూరు ఏపిఫానియ లూథరన్ చర్చి లో శుక్రవారం పెరిష్ పాస్టర్ రెవరెండ్ పత్తుల ఆశిష్ విక్టర్ ఆధ్వర్యంలో పెరిష్ లోని సంఘాల పెద్దలు క్రిస్మస్ జిల్లా సినడ్ అధ్యక్షులు రైట్ రెవరెండ్ బయ్యే ఆనంద కుమార్ అధ్యక్షత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ,కరుణ ,క్షమాగుణం గలిగి తనను తాను ప్రేమించు కున్నట్లే ఇతరులను ప్రేమించటం ద్వారా దేవుని రాజ్యానికి వారసులు కావాలనే క్రీస్తు ప్రభువు సందేశాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకొని జీవించాలని అన్నారు. ముఖ్య ప్రసంగీకులు ఎన్.లాజరస్ మాట్లాడుతూ సకల జనులను రక్షించటానికి దేవుడే క్రీస్తు రూపాన మానవుడుగా అవతరించాడని,మానవాళి రక్షణకై బలియాగమైన క్రీస్తుని ఆరాధించటం ,ఆయన చూపిన శాంతి మార్గములో సకల జనులు జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎల్ సి కౌన్సిల్ మెంబర్ వర్గీస్ డానియల్,పట్టా దేవరాజు,ప్రముఖ ప్రసంగీకులు బందెల విల్సన్,పళ్ళెం ఏసురత్నం, పెరిష్ డెలిగేట్ వి.ప్రదీప్ కుమార్,కాకర సత్యవతి,పి సి సి పెద్దలు తాడిపర్థి సుజాత,రొక్కాల లాజరు,సి హెచ్ రామారావు, నందమూరి విల్సన్, గ్రామ సర్పంచ్ కాకర రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న అంగన్వాడీలు.

### బెదిరింపులకు పాల్పడుతున్న ప్రభుత్వం.



నిడదవోలు డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : తమ డిమాండ్ల సాధనకై గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ల పై ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన బెదిరింపులకు పాల్పడిన భయపడేది లేదని ఐసిడిఎస్ పెరవలి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జువ్వాల రాంబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నిడదవోలులో నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు, చిన్నం మురళీకృష్ణ, టిడిపి నాయకులు కుందుల సత్యనారాయణ, బీఎస్పీ నాయకులు బయ్యే మునీంద్ర, టి రాజన్ బాబు, అంబటి పుల్లారావు, కర్ర ఇష్టు నాయకులు ఈమని గ్రీష్మ కుమార్, తీప్పర్తి వీర్రాజు,శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కె సూర్యకాంత ం యు ధనలక్ష్మి ప్రాజెక్టు కార్యదర్శి మాధవి జి మమతా బి కరుణ కుమారి జే రత్నకుమారి కే బోడెమ్మ పి పార్వతి అమ్మ తదితరులు నాయకత్వం వహించారు.

## సాబ్జీ మృతికి సంతాపం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల యుటీఎఫ్ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవీ.శ్యామ్బాబు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులు సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ రక్షణకు అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సాబ్జీ అని నివాళులర్పించారు.

## బిసి లకు అండగా మాజి మంత్రి పితాని



పోడూరు, డిసెంబర్ 15, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ బిసి కులాల అనుబంధ కమిటీల కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ను టీడీపీ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం నియోజక వర్గ పరిధిలోని బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆయనను కొమ్ము చిక్కాల లోని ఆయన నివాసం లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఆలయ నిర్మాణానికి నా వంతు సహాయం చేస్తా తపన చౌదరి



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్:16 : అమ్మలకన్న అమ్మ ఆదిశక్తి ఆది పరాశక్తి అయినటువంటి గ్రామ దేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఎంతో మహిమగల తల్లి ,నమ్ముకున్న వారికి అండగా నిలిచే అమ్మవారు ,కోరుకున్న భక్తులకు కోర్కెలను తీర్చే చల్లని తల్లి ముత్యాలమ్మ తల్లి అని తపన ఫౌండేషన్ అధినేత తపన చౌదరి అన్నారు. కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామంలో ఉన్న %ఎ జ తీ% స్కూల్లో జరిగినటువంటి కల్చ లర్ సంగీత ఆటల పోటీల్లో పాల్గొ నా తపన చౌదరి సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, అందజేసి తిరిగి ప్రయాణమై వెళుతుండగా బయన్నగూడెం గ్రామ శివారు గ్రామ దేవత, శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ సభ్యులు ఆలయం వద్దకు చేరుకుని ఆలయం కు సంబంధించిన వివరాలను చౌదరికి తెలియజేశారు. ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అన్నివేళలా అందజేస్తానని చెప్పారు . ఈ సమావేశంలో బిజెపి నాయకురాలు నిర్మలా కిషోర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు కోరుకొండ విగ్నేష్, కోరుకొండ వెంకటేష్ ,సింహాద్రి గణేష్ ,ఎర్రావుల బాబురావు ,బాలమ్ నరేష్ ,కటికే రదయ్య యువకులు పాల్గొన్నా రూ.

## నాల్గవ రోజుకి చేరిన అంగన్వాడీల సమ్మె.

వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 15 : సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో కళ్ళకు నల్ల రిబ్బన్స్, నల్ల చీరలు కట్టుకొని అంగన్వాడీలు నిరసన చేపట్టారు. ఈనిరసన కార్యక్రమానికి ఐద్వా జిల్లా నాయకురాలు జయప్రభ మద్దతుని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత క్రూరంగా వ్యవహరిస్తుందని ఇట్లాంటి పరిస్థితులు అంగన్వాడి ఉద్యమానికి కొత్త కాదని అన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ముందుకు సాగలేదని, పతనం తప్పదని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా ప్రీ స్కూలు నిర్వహించడం పిల్లలకు బడికి వెళ్లాలని అలవాటు చేయడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఎవరెవరినో పురమాయించి తాళాలు బద్దలు కొట్టి ప్రభుత్వం సాధించేది ఏమీ ఉండదని అన్నారు. చేతనైతే సమస్యలు పరిష్కరించాలి తప్ప నిర్బంధాన్ని విధించడం సరైంది కాదని



అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా నాయకులు డి కళ్యాణి, ఎండి హసీనా, సిఐటియు జిల్లా నాయకులు ఎం. ఆంజనేయులు, అంగన్వాడి నాయకులు పి నాగరత్నం, నిర్మల, లక్ష్మీ, వెంకటలక్ష్మి, శాంతకుమారి, నాగ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతనం పెంచాలి:కోళ్ల

భీమవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త : సేవా భావంతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతన చట్టం ప్రకారం ప్రభుత్వం జీతాలు పెంచాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద తమ న్యాయమైన కోర్కెల సాధనకై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి నాగేశ్వరరావు సంఘీభావం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ న్యాయమైన కోరికల సాధనకై తలపెట్టిన పోరాటానికి టిడిపి, జనసేన కూటమి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ 4500 ఉన్న జీతం రూ 10,500కు పెరిగిందని, ఈ ప్రభుత్వంలో పెరగక పోగా ప్రతి నెల జీతాలు అందని పరిస్థితితుల్లో ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. న్యాయమైన కోరికలు కనీస వేతనం రూ 25 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్, ప్రస్తుతం వివిధ రకాల యాప్లను రద్దుచేసి ఒకేగా మార్చడం, సర్వీస్ లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరి ఉద్యోగం, అదేవిధంగా బీమా అమలు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల క్రితం, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు, లబ్ధిదారులకు న్యాయమైన ఆహారాన్ని సరఫరా, ప్రీస్కూల్ను పునరుద్ధరణ వంటి కోర్కెలను



ప్రభుత్వ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీర్ని ప్రభుత్వోద్యోగులుగా పరిగణించడంతో అమ్మ ఒడి, చేయూత వంటి కనీస సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మీ న్యాయమైన కోరికలు తీరే వరకు జరిపే పోరాటానికి అండగా ఉంటామని, వీరి సమస్యలను చంద్రబాబు నాయుడు దృష్టిలో తీసుకుని వెళ్తామని అన్నారు. రాబోయేది ప్రజా ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో గంటా త్రిమూర్తులు, మాజీ కౌన్సిలర్లు విజ్జురోతి రాఘవులు, బొక్కా చంద్రమోహన్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ భూపతిరాజు సత్యనారాయణ రాజు, సిపిఎం బలరాం, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## వేలంగిని మరియు తల్లి మందిరం ప్రారంభోత్సవం

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 15: లింగపాలెం మండలం అన్నపనేనివారిగుడెం గ్రామములో వేళంగిని మరియ తల్లి మందిరం ప్రారంభోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏలూరు పిఠాధిపతుకు పొలిమేర. జయరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ పొలిమేర జయరావు మాట్లాడుతూ మరియ తల్లి ఆశీస్సులు ఈ గ్రామం పైన, ఈ ప్రాంతం పైన ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని దీవించారు. అనంతరం పిఠాధిపతులతో పాటు అనేక మంది గురువుతో సమిష్ట దివ్యబలి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం పాశ్చనగారం విచారణ గురువులు యేసురత్నం, సంఘ కాపరి



అందుగుల. రత్నకుమార్ వైభవముగా నిర్వహించారు.

## కళ్ళకు రిబ్బన్లు కట్టుకుని అనగానవాడిల దీక్ష

భీమవరం డిసెంబర్ 15 ప్రభాతవార్త : అంగనవాడి సమస్యలు కోరుతూ కళ్ళకు రిబ్బన్లు కట్టుకొని వినుతంగా నిరసన తెలిపారు భీమవరం శుక్రవారం నాలుగవ రోజు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో నాలుగవ రోజు సమ్మె కళ్ళకు రిబ్బన్లు కట్టుకొని నిరసనలు తెలిపారు ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అంగన్వాడి సెంటర్లను ను దొంగలు వలె తాళాలు పగలగొట్టి తెరిపించడాని అంగన్వాడీలు తీవ్రంగా వ్యతిరేకించారు మా కడుపు ఖాళీ మా సమస్యలు పరిష్కరించాలని మేము సమ్మె చేస్తుంటే మా సమస్యలు పరిష్కరించకుండా మొండిగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు అంగన్వాడీలపై మొండి వైకిరి విడనాడి అంగనవాడి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల అందరికీ బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మేము బటన్ నొక్కవలసి వస్తాదని అన్నారు తెలంగాణ కన్న వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానన్న హామీని అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు పెంచాలని మినీ అంగన్వాడి సెంటర్లను



మెయిన్ సెంటర్లుగా చేయాలని గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు మా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమింప చేసేది లేదని మరింత ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వరరావు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు షేక్ వల్లి చైతన్య ప్రసాద్ ఐద్వా జిల్లా కార్యదర్శి పూర్ణ గారు అంగన్వాడి వర్కర్స్ సల్పర్స్ జిల్లా నాయకురాలు విజయలక్ష్మి సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా ద్వారా బాధితులకు ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్:16: ఇటీవల షార్ట్ సర్క్యూట్ తాట ఇల్లు పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులు అయినటువంటి కొయ్యలగూడెం మండలం అచ్యుతపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీరంగపట్నం గ్రామంలో నివసిస్తున్న మానికుల వెంకటలక్ష్మి నాగేశ్వరరావు బాధితులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా, 3000 రూపాయలు నగదును మరియు 25 కేజీల బియ్యం సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు ద్వారా కొంత నగదును అందజేశారు. అనే గ్రామ సర్పంచ్ నాగమణి చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు బొమ్మ మోహన్, కోసధికారి రామకృష్ణ, ఉప్పునపల్లి వెంకటేశ్వరరావు vsn కాలేజీ అధినేత స్వామి ,చంటి ,కృష్ణా మాస్టర్, మొదలగు



వారు పాల్గొన్నారు

## రైతులు అధైర్యపడవద్దు: వ్యవసాయాధికారి జయవాసుకి

కాళ్ల డిసెంబర్ 15, (ప్రభాతవార్త) : రైతులు అధైర్యపడవద్దని, నీట మునిగి మొలకెత్తిన ధాన్యాన్ని అంచనా వేసి ఇన్పుట్ సబ్సిడీ గురించి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, కేంద్ర బృందం మండలంలోని బొండాడ, బొండాడ పేట, కాళ్ళ గ్రామాల్లో పర్యటించిందని వ్యవసాయాధికారి జయవాసుకి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జయవాసుకి మాట్లాడుతూమండలంలో 3878 ఎకరాల వరి పంట సాగు చేశారని తుఫాను వల్ల సుమారు1600 ఎకరాలపైగా పంట నష్టం జరిగిందని సెంట్రల్ బృందం తుఫాను వల్ల నష్టపోయిన వరి పొలాలు, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారన్నారు. వారితో పాటు వ్యవసాయ శాఖ జేడీఏ డిస్ట్రిక్ట్ జేడీఏ జెడ్ వెంకటేశ్వరరావు భీమవరం ఏ డి ఏ శ్రీనివాస్ , డి ఎం సివిల్ సప్లైస్ టీబి శివరామకృష్ణ బొండాడ, బొండాడ పేట, కాళ్ల తిరిగి అక్కడ రైతులతో చర్చించి, శాంపిల్స్ కూడా ఏవైతే స్ప్రౌట్స్ ఉన్నాయో బాగా తడిసిపోయిన ధాన్యాన్ని శాంపుల్స్ కలెక్ట్ చేసుకోవడం జరిగిందన్నారు. సెంట్రల్ టీము డ్యామేజీ ఎంత ఎన్ని ఎకరాలు డ్యామేజ్ ఉందన్నది నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.



బృందం పరిశీలించిన వివరాలు జిల్లా కలెక్టరుకు అందజేసి ప్రభుత్వం ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు.

# పసికూనల చేతిలో పాక్, భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో ఒకేరోజు రెండు రికార్డులు నమోదయ్యాయి. పసికూనలైన బంగ్లాదేశ్, యుఎఇల చేతుల్లో మాజీ ఛాంపియన్లు భారత్, పాకిస్థాన్‌లు ఓటమి పాలయ్యాయి. సెమీఫైనల్‌మ్యాచ్‌ల్లో తొలుత యుఎఇ పాకిస్థాన్‌ను మట్టికరిపించగా తర్వాత మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టీమిండియాకు షాకిచ్చింది. ఫలితంగా యుఎఇ బంగ్లాదేశ్ జట్లు ఫైనల్‌కు చేరాయి. దుబాయి వేదికగా డిసెంబరు 17న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లపరంగాచూస్తే పాకిస్థాన్‌తోజరిగిన తొలిసెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ 47.5 ఓవర్లలో 193 పరుగులుచేసి ఆలౌట్ అయింది. పాక్ పేసర్ ఉబెయిద్‌షా 43/4 వికెట్లు తీసాడు. యుఎఇ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఆయాన్‌ఖాన్ 55తోరాణించాడు. ఓపెనర్ ఆర్యాన్ష్‌శర్మ46, డిసౌజా 37 పరుగులుచేసారు. తర్వాత బరిలోకి దిగిన పాక్ యుఎఇ బౌలర్లు మూకుమ్మడిగా అటాకింగ్‌చేయడంతో 49.3 ఓవర్లలోనే 182 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ సాద్‌బేగ్ 50, ఆజాద్ అవైస్ 41పరుగులతో రాణించారు. యుఎఇ బౌలర్లలో అయ్యాన్ అహ్మద్,హార్ధిక్‌చెరో రెండు వికెట్లు తీస్తే రెహ్మాన్‌ధృవ్, బదామి తలో వికెట్ తీసారు. ఇక బంగ్లాతోజరిగిన రెండో సెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యువభారత్ 42.4 ఓవర్లలో 188 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో ముషపీర్‌ఖాన్ 50, మురుగన్ అభిషేక్ 62 పరుగులుచేసారు. బంగ్లా బౌలర్ మరూఫ్ నాలుగు వికెట్లుతీసాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 42.5 ఓవర్లలో ఆరువికెట్ల నష్టంతో విజయ తీరాలకు చేరింది.



# ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**ముంబయి:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యను ఆల్‌క్యాష్‌ట్రేడింగ్‌లో దక్కించుకున్న ముంబయి ఇండియన్స్ జట్టు మరోసంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌ను కూడా మార్చింది. హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీనితో పదేళ్లుగా ఉన్న రోహిత్‌శర్మ ఇప్పటినుంచి కేవలం ప్లేయర్‌గా మాత్రమే కనిపిస్తాడు. ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉన్న జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. 2013లో ముంబయి ఇండియన్స్ జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వచ్చాడు. పదేళ్లుగా ముంబయి జట్టుకు అనేక విజయాలు తెచ్చాడు. రికార్డు స్థాయిలో ఐదుసార్లు ఐపిఎల్‌విజేతగా ముంబయి జట్టును నిలిపాడు. కెప్టెన్‌గా జట్టుపైనా, ఫ్యాన్స్‌పైనా తన ముద్రవేసాడు. ఈ క్రమంలో రోహిత్ కెప్టెన్‌గా లేని ముంబయి ఇండియన్స్‌జట్టును ఊహించడం ఫ్యాన్స్‌కు కొంత కష్టమే. పాండ్యా 2022 సీజన్‌ముందు జరిగిన వేలంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు మారిపోయాడు. తొలిసీజన్‌లో ఆజట్టును విజేతగా నిలిపి తన నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చూపించాడు. 2023 సీజన్‌లోకూడా గుజరాత్ టైటాన్స్ జట్టుఫైనల్‌చేరింది. ఫైనల్‌లో చెన్నై జట్టుచేతిలో ఓటమి చవిచూసింది. 2024 వేలానికిముందు పాండ్యా మళ్లీ తన సొంతగూటికి చేరిపోయాడు. ఆల్‌క్యాష్‌ట్రేడ్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌ను హార్ధిక్ సాధించింది. అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూరోహిత్‌ను తప్పించి పాండ్యాకు పగ్గాలిచ్చింది.

# టి20 తరహాలోనే టి10 లీగ్ నిర్వహణకు బిసిసిఐ యోచన!

**న్యూఢిల్లీ:** 16 సీజన్లపాటు ఐపిఎల్‌ను విజయవంతంగా నిర్వహించిన భారత క్రికెట్ నియంత్రణమండలి బిసిసిఐ మరో కొత్త లీగ్ నిర్వహించేందుకు యోచిస్తోంది. ఈ లీగ్‌ను కూడా ఐపిఎల్ తరహాలోనే భారీప్రణాళికలతో రూపొందిస్తోంది. అయితే ఈ లీగ్‌ను టి20 ఫార్మాట్‌లో కాకుండా టి10 ఫార్మాట్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ లీగ్ నిర్వహణకు సెప్టెంబరు అక్టోబరు మాసాలను పరిశీలిస్తున్నారు. భారత్‌తోపాటు విదేశాల్లోనూ ఈ రెండునెలల్లో పెద్ద టోర్నీలేవీ లేకపోవడంతో సెప్టెంబరు అక్టోబరు మాసాలయితే కొత్త లీగ్ నిర్వహణకు అనువుగా ఉంటాయని బిసిసిఐ పెద్దలు చర్చించారు. ఆరంభదశలోనే ఉన్నా స్పాన్సర్‌చేసేందుకు బడా కంపెనీలు ఎగబడుతున్నాయి. కొత్త లీగ్‌ప్రతిపాదనను బిసిసిఐ కార్యదర్శి జైషా లేవనెత్తగా బిసిసిఐ పెద్దలందరూ సానుకూలంగానే స్పందించారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఐపిఎల్ 2008లో ప్రారంభించారు. అప్పటినుంచి క్యాష్‌రిచ్ లీగ్ నిరంతరాయంగడా 16 సీజన్లు కొనసాగింది. తదుపరి సీజన్ సన్నాహకాలు కూడా ప్రారంభం అయ్యాయి. ఈసీజన్‌కు సంబంధించిన వేలం ఈనెల 19న దుబాయిలోజరుగుతుంది.

# పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఝలక్



**ముంబయి:** టీమిండియా యువ బౌలర్ ఢిల్లీ కేపిటల్స్ మాజీ పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఊహించని షాక్ ఇచ్చింది. ఐపిఎల్ 2024 వేలానికి ముందు ఈసౌరాష్ట్ర బౌలర్‌ను అనుమానిత బౌలింగ్ యాక్షన్ కలిగిన బౌలర్ల జాబితాలోచేరినచంది. బిసిసిఐ సకారియాను పూర్తిగా నిషేధించకపోయినా ఆతని బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలున్నాయి. బిసిసిఐ చర్యతో 25 ఏళ్ల చేతన్ సకారియా భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకం అవుతోంది. సకారియాతో పాటు మరో ఆరుగురు బౌలర్లపేర్లను కూడా ఈజాబితాలోప్రకటించింది. కాగా ఐపిఎల్‌కు సంబంధించి ఆటగాళ్ల రిలీజ్‌ప్రక్రియలోభాగంగా ఢిల్లీకేపిటల్స్ ఇటీవలే సకారియాను రిలీజ్‌చేసింది. ఆతడు తిరిగి 2024 ఐపిఎల్ వేలంలో తనపేరును నమోదుచేసుకున్నాడు. ఈ వేలంలో సకారియా 50 లక్షల బేస్‌ప్రైస్ విభాగంలో 27 నంబరుతో రిజిస్టరు అయ్యాడు. సకారియా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 19 మానయచ్‌లు ఆడాడు.చ రెండు టి20లో, ఒక వన్డేలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహిం చాడు. ఇకఇతర బౌలర్లపరంగాచూస్తే ముంబయి నుంచి తనుష్ కోటియన్, కేరళనుంచి రోహన్ కున్నుమనమల్, గుజరాత్‌నుంచి చిరాగ్ గాంధీ, కేరళనుంచి సల్మాన్ నిజార్, విదర్బ నుంచి సౌరభ్ దూబే, హిమాచల్‌నుంచి ఆర్పిత్ గులేరియా, కర్ణాటక నుంచి మనీశ్‌పాండే, కర్ణాటకనుంచే కెఎల్ శ్రీజిత్‌లు ఈ అనుమానిత బౌలర్ల జాబితాలో ఉన్నారు.



# న్యూయార్క్ స్టేడియంలో భారత్ పాక్ టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ప్రపంచంలో భారత్ పాక్ జట్లమధ్య మ్యాచ్ అంటే ఆ క్రేజేవేరు. టోర్నీ ఏదైనా వేదిక ఏదైనా ఈ రెండుజట్లు పోటీపడుతున్నాయంటే మాత్రం స్టేడియం నిండిపోతుంది. తాజాగా వన్డే ప్రపంచకప్ 2023లోకూడా ఇదే కనిపించింది. మోతేరా స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నీలో సుమారు లక్షా 30 వేలమందికిపైగా ఫ్యాన్స్ వీక్షించారు. వచ్చే ఏడాది జూన్ మొదటివారంలో వెస్టిండీస్,అమెరికా వేదికలుగా టి20 ప్రపంచకప్ 2024 ప్రారంభం అవుతుంది. టోర్నీలోభాగంగా లీగ్‌స్టేజ్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు తలపడతాయి. దాయాదులమధ్య జరిగే పోరును అమెరికా వేదికనే నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్లాన్ చేస్తోంది. తమదేశంలోని 3 స్టేడియాల్లో టోర్నమెంట్ నిర్వహిస్తామని అమెరికా తెలిపింది. ఫ్లోరిడాలోని బ్రొవార్డ్‌పార్క్, టెక్సాస్‌లోని గ్రాండ ప్రైరీ స్టేడియం, న్యూయార్క్‌లో మాత్రం తాత్కాలికంగా స్టేడియంలు ఏర్పాటుచేస్తున్నారు. ఈ స్టేడియంలోనే భారత్ పాక్ మ్యాచ్ నిర్వహించాలని నిర్ణయించారు.

భారత్ జట్టుకుఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌వల్ల మ్యాచ్‌లు షెడ్యూలు చేస్తుందనితెలుస్తోంది. భారత్ అమెరికాలమధ్య పదిన్నరగంటల వ్యత్యాసం ఉంటుంది. భారత్‌లోని ప్రేక్షకులు వీక్షించేలా మ్యాచ్‌లు ప్రసారంచేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది జూన్ నాలుగునుంచి 30వరకూ టి20 ప్రపంచకప్ జరుగుతుంది. 20 జట్లు పోటీ పడుతుంటే వీటిని నాలుగు గ్రూపులుచేసారు.

# రూ.లక్ష కోట్లకు పెరిగిన పిఎన్‌బి టర్నోవర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రికార్డు సృష్టించింది. ఈ అత్యుత్తమ పనితీరు శుక్రవారం ట్రేడింగ్‌లో రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటి బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్‌ను పెంచింది. ఈ ముఖ్యమైన ఘనతను సాధించిన మూడవ ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా నిలిచింది. పిఎన్‌బి షేరు 2.33శాతం పెరిగి నాలుగున్నరేళ్ల గరిష్ట స్థాయి రూ.92కి చేరుకుంది. ఈ సంవత్సరం పిఎన్బీ స్టాక్ ఒక్కొక్కటి రూ.56.80 నుంచి ప్రస్తుత ట్రేడింగ్ రూ.90.50కి పెరిగింది. ఇది 59.33శాతం ఆకట్టుకునే లాభాన్ని సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ ఆదాయంలో 20శాతం, 4.4 శాతం క్యూఒక్యూ పెరుగుదల రూ.9,923 కోట్లుగా నివేదించింది. అయితే ఇది నికర వడ్డీ మార్జిన్‌ని 3.11శాతం నుంచి 3.24శాతం వద్ద పోస్ట్ చేసింది. 2023-24లో 3.21శాతం. సెప్టెంబరు 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు ప్రీ-ప్రొవిజన్ ఆపరేటింగ్ లాభం 6,216 కోట్లకు చేరుకుంది. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే త్రైమాసికం 5,567 కోట్ల రూపాయలతో పోలిస్తే 11.67శాతం వృద్ధిని నమోదు చేసింది. కేటాయింపులు సంవత్సరానికి 29.8శాతం తగ్గి రూ.3,444 కోట్లకు పడిపోయాయి. కేటాయింపులలో తగ్గుదల, నిర్వహణ లాభాల వృద్ధిలో మెరుగుదల కారణంగా బ్యాంకు రెండవ త్రైమాసికం 2024లో రూ.1,756 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది 14 త్రైమాసికాల్లో అత్యధికం, 327శాతం వైవైవై మెరుగుదల. గత యేడాది ఇదే కాలంలో బ్యాంకు రూ.411 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అదే సమయంలో మరొక పిఎస్‌యు బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా జూన్ 19న రూ.లక్ష కోట్ల మార్కెట్ కేపిటలైజేషన్ క్లబ్‌లో చేరింది. దాని షేర్ విలువ ఒక్కొక్కటి 193.15 రూపాయలకి చేరుకుంది.




# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ అనుకూల పవనాలతో మార్కెట్లు గ్రీన్ స్థిరపడ్డాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 969 పాయింట్లు పెరిగి 71,483 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 273 పాయింట్లు పెరిగి 21,456 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుఎస్ బాండ్ రాబడి తగ్గుదల, భారత్ అప్‌గ్రేడ్ చేసిన జిడిపి అంచనా, తగ్గుతున్న చమురు ధరలతో సహా అనుకూలమైన దేశీయ కారకాలతో స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 3,70,644 షేర్లు లేదా పేపర్ ఆధారిత ప్యాకేజింగ్ సొల్యూషన్‌లను అందించే కాన్‌పాక్ ట్రెండ్స్‌లో 6.35శాతం వాటాను దాదాపు రూ.50 కోట్లకు కొనుగోలు చేయడానికి లావాదేవీల పత్రాలను ఒకే చేశాయి. డిసెంబరు 15న జెఎం ఫైనాన్షియల్ షేర్లు 11శాతం పెరిగాయి. భారీ బ్లాక్ డీల్ తర్వాత పవర్‌గ్రిడ్ కార్ప్ షేర్లు 1.3 శాతం లాభపడ్డాయి. రెండు బంచ్‌లలో సుమారు 7 మిలియన్ షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది.



## వేల కోట్ల అప్పులు తగ్గింపు బాటలో అదానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అదానీ గ్రూప్ ఎక్కువగా రుణాలను కలిగి ఉందని, వాస్తవ విలువ కంటే అధిక లెవరేజ్ పొందిందంటూ గతంలో అనేక వార్తలు వచ్చాయి. దాంతో పాటు హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో షేర్ విలువ బాగా తగ్గిపోయింది. అయి తే ఆ సమయంలో చాలా రుణాలను కంపెనీ గడువు కంటే ముందే చెల్లించి తన పొటెన్షియల్‌ను నిరూపించుకుంది. వచ్చే యేడాది రూ.15వేల కోట్ల విదేశీ కరెన్సీ బాండ్‌లు మెచ్యూర్ అవుతుండడంతో అదానీ గ్రూప్ నగదు చెల్లింపులు, కొత్త బాండ్ విక్రయాల ద్వారా డెట్ రీఫైనాన్సింగ్ పూర్తి చేయాలని చూస్తోంది. ఇందుకోసం ప్రణాళికలను రూపొందిస్తోంది. 2019లో విక్రయించిన అదానీ గ్రీన్ హోల్డింగ్ కంపెనీ బాండ్లలో రూ.6200 కోట్లు తిరిగి చెల్లించడానికి, వచ్చే యేడాది సెప్టెంబర్‌లో మెచ్యూర్ అయ్యే నగదు, అందుకు సమానమైన లిక్విడిటీ పూల్‌ను రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు గ్రూప్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. జులై నాటికి అదానీ పోర్ట్స్‌కి చెందిన రూ.5,400 కోట్ల రుణాలను నగదు రూపంలో చెల్లించడానికి సైతం అదానీ గ్రూప్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఈ యేడాది రూ.2700 కోట్ల నగదును చెల్లించింది. మే నెలలో మెచ్యూర్ అయ్యే అదానీ గ్రీన్‌కు చెందిన రూ.4,100 కోట్ల బాండ్ రీఫైనాన్స్ కోసం రూ.3,400 కోట్లు సమీకరించడానికి రుణదాతలతో అదానీ గ్రూప్ చర్చలు ప్రారంభించింది. అయితే 20యేళ్ల కాలానికి దీర్ఘకాలిక నిధులను సమీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు గ్రూప్ వర్గాలు తెలిపాయి. మొత్తం అదానీ గ్రూప్ సంస్థలు సుమారు రూ.62 వేల కోట్ల రుణాలను కలిగి ఉన్నాయి. హోల్డింగ్ కంపెనీలతో పోలిస్తే, నగదు ప్రవాహాన్ని సృష్టించే ఆపరేటింగ్ కంపెనీల్లో రీఫైనాన్సింగ్ సులభం అవుతుందని తెలిసింది. దాంతో అదానీ గ్రూప్ రీపేమెంట్ వ్యూహంలో భాగంగా దీన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు తెలిపారు. నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు, నాన్-క్యుములేటివ్ రెడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల ద్వారా అదనంగా రూ.250 కోట్లు సమీకరించే ప్రణాళికలను కంపెనీ ఇటీవల ప్రకటించింది. కంపెనీ గుజరాత్‌లోని ముంద్ర పోర్ట్‌తో సహా భారతదేశం అంతటా 13 పోర్ట్‌లు, టెర్మినల్‌లను నిర్వహిస్తోంది. అలాగే అదానీ పోర్ట్స్ శ్రీలంకలోని ఒక కంటైనర్ టెర్మినల్ కోసం ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 4600 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.

# 20.58 బిలియన్ డాలర్లకు వాణిజ్యలోటు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత వాణిజ్య లోటు నవంబరు నెలలో 20.58 బిలియన్ డాలర్లకు తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దిగుమతులు 4.3శాతం తగ్గి 54.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేనెలలో 56.95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. ఎగుమతులపరంగా కూడా 2.8 శాతం తగ్గి 33.90 బిలియన్ డాలర్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేనెలలో 34.89బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్య లోటు ఎగుమతులు, దిగుమతుల మధ్య ఉన్న తేడానే లోటుగా పరిగణిస్తారు. ఇక ఏప్రిల్-నవంబరు మధ్యకాలంలో ఎగుమతులు 6.51 శాతం తగ్గి 278.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దిగుమతులుపరంగా ఎనిమిదినెలల కాలానికిగాను 8.67శాతం తగ్గి 445.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ భారత్ ఎగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వాణిజ్యలోటు మాత్రం 31.46 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. గత ఏడాది గణాంకాలను ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి అధిగమిస్తామని, ధరల తగ్గుదల కారణంగా కొంత మేర సానుకూల వృద్ధి కనిపిస్తోందని




ప్రస్తుతం స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భౌగోళిక స్థితిగతుల కారణంగా ఎగుమతులు కొంతమేర దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణం పెరగడం, ఆర్థిక మందగమనం వంటివి అగ్రరాజ్యాల్లో కనిపిస్తున్నాయి. దీనికితోడు రష్యా ఉక్రెయిన్‌యుద్ధం, చైనా తైవాన్, చైనా అమెరికా, ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలు కూడా కొంత ఎగుమతులపై ప్రభావం చూపిస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి జులై వరకూ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయన్నారు. తదనంతరం వాణిజ్యశాఖ హేతుబద్ధీకరణ తర్వాతఎగుమతులు 3.88 శాతం వరకూ ఆగస్టునెలలో పెరిగాయి. మళ్లీ సెప్టెంబరు నెలలో 2.6శాతం తగ్గినట్లు వాణిజ్య శాఖ వివరించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ అంచనాలప్రకారం చూస్తే విశ్వవ్యాప్త వాణిజ్యం 0.8శాతం పెరుగుతుందని అంచనా వేసింది.

# త్వరలో తగ్గనున్న పెట్రోడీజిల్ ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు యేడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా, దేశీయంగా మాత్రంపెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తగ్గిన ముడి చమురుధరల కారణంగా పెట్రోల్‌పైలీటరుకు రూ.17, డీజిల్‌పై రూ.3-4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఓఎంసిలతో ముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా ఓఎంసిల మొత్తం నష్టాలు తగ్గాయి. ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ అనే మూడు ఓఎంసిల ఉమ్మడి లాభం గత త్రైమాసికంలో రూ.28వేల కోట్లుగా ఉందని నివేదికపేర్కొంది. ఓఎంసిల అండర్ రికవరీ ముగిసిందున వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గి నట్లయితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది.

# శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లకు కేంద్రం హెచ్చరిక..

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లకు సంబంధించి భద్రతా హెచ్చరికలను జారీ చేసింది. ప్రత్యేకంగా శాంసంగ్ గెలాక్సీ ఫోన్లపై వినియోగదారులను అలర్ట్ చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్‌లలో సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, వెంటనే తమ ఫోన్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్‌నస టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) నుంచి ఈ హెచ్చరికలు వచ్చాయి. శాంసంగ్ పాత, కొత్త మోడల్‌లలో భద్రత లో పాలున్నట్లు స్పష్టం చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్లలో భద్రత లోపాలున్నట్లు పేర్కొంది. సైబర్ నేరస్తులు లక్షల మంది శాంసంగ్ ఫోన్‌లలోని వ్యక్తిగత డేటాను తస్కరించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఉన్న శాంసంగ్ వినియోగదారులు తమ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ లేదా ఫర్మ్‌వేర్‌ను వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని కోరింది. శాంసంగ్ ఫోన్‌లలో లోపాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సైబర్ నేరస్తులు యూజర్ల వ్యక్తిగత డేటాను దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. యూజర్లు శాంసంగ్ సంగ్ ఆండ్రాయిడ్ వెర్షన్ 11, 12, 13, 14లోని ఆపరేటింగ్ సిస్టంను అప్‌డేట్ చేసుకోవాలని వివరించింది. భారత ప్రభుత్వం ఈ వారంలో అదనపు భద్రతా హెచ్చరికలను జారీ చేసింది.



# బిసిసిఐకి భారీ రాబడులు

**ముంబై, డిసెంబర్ 15:** ప్రపంచంలో అత్యంత ధనికమైన క్రికెట్ బోర్డుగా భారత క్రికెట్ నియంత్రణ సంస్థ బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు పేరుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో రూ.27,411 కోట్ల మొత్తం ఆదాయాన్ని ఆర్జించింది. క్రికెట్ రెగ్యులేటరీ బాడీకి మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆదాయం వస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.1,159 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో బిసిసిఐ ఆదాయపు పన్ను రూపంలో రూ.844.92 కోట్లు చెల్లించింది. 2019-20లో చెల్లించిన రూ.881.29 కోట్ల కంటే కొంచెం తక్కువగా ఉంది. 2019లో బోర్డు రూ.815.08 కోట్లను పన్నులుగా చెల్లించింది. 2017లో చెల్లించిన రూ.596.63 కోట్ల కంటే ఎక్కువ. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.7,606 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.